

# విద్యా వికాసం

సూర్యాపేట జిల్లా

విద్యా సమాచారం

అనుదినం జనస్వరం

ఉమ్మడి నల్లగొండ జిల్లా

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

ADVT Feature

పేజీలు : 08 | 22 జూన్ 2024 | ప్రత్యేక అనుబంధం


# వివక్షకు మూలం తరగతి గదే!








- మార్పులు అక్కడే మొదలు కావాలి
- ఉపాధ్యాయుల వైఖరి మారాలి
- అందరూ సమానమనే భావనను ఆచరణలో చూపాలి
- విద్యాహక్కు చట్టాన్ని సమర్థంగా ఉపయోగించాలి
- జాతీయ సలహా మండలి ప్రత్యేక బృందం
- నివేదికలో సిఫార్సులివే

వివక్షకు బీజాలు విద్యాలయాల్లోనే పడుతున్నాయి. కుల వివక్షకు పాఠశాలలే కేంద్రాలవుతున్నాయి. కులం, మతం, వర్గం, లింగం, వైకల్యం, వృత్తులు, ప్రాంతాలు, భాష సహా వివిధ రకాల వివక్ష అక్కడే ప్రారంభమవుతోంది. అందుకే అక్కడి నుంచే సంస్కరణల పర్వం ప్రారంభం కావాలని జాతీయ సలహా మండలిలోని (ఎన్ఏసీ) విద్యా హక్కు చట్టంపై అధ్యయనం చేస్తున్న ప్రత్యేక బృందం అభిప్రాయపడింది. వివక్ష అనే రుగ్మత పిల్లల మదిలోకి రాకుండా చూడాలని స్పష్టం చేసింది.

నవతెలంగాణ-సూర్యాపేట


వివరాలు 3వ పేజీలో..





# ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ విద్య

- పది ఫలితాల్లో మెరుగైన ఫలితాలు
- సూర్యాపేట డీఈఓ అశోక్

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాలో ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నాం. ప్రధానంగా ఈ ఏడాది పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు.10/10 గ్రేడ్లు ఈసారి అధికంగా రావడం జరిగింది. అదేవిధంగా ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల శాతం పెరిగింది. ఎడ్యుకేషన్ స్పెషల్ సందర్భంగా ఆయన 'నవతెలంగాణ'తో మాట్లాడారు.

**విద్యార్థులను ఆకర్షించేలా చర్యలు**

జిల్లాలో 950 ప్రభుత్వ ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 70వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఇప్పటికే ప్రతి మండలంలో మహిళా సంఘాల సభ్యులతో యూనిఫామ్ కుట్టించాం. మొదటి విడతగా ప్రతి విద్యార్థికి ఒక్కో జత చొప్పున యూనిఫామ్ అంద జేయనున్నాం. అలాగే పాఠ్య పుస్తకాలు, నోట్బుక్స్ కూడా మొదటి రోజు నుంచే ఇస్తున్నాం. తొలి రోజు విద్యార్థులను ఆకర్షించేలా పాఠశాలలను అలంక రించాలని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ఆ మేరకు చేయడం జరిగింది. ఇందుకు గాను విద్యార్థుల తల్లిదండ్రులను కూడా పిలిపించి పాఠ శాలలో సమావేశాలు ఏర్పాటు చేశాం.

**అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులు**

జిల్లాలో 536 అమ్మ ఆదర్శ పాఠశాలలను ఎంపిక చేశాం. ఈ స్కూళ్లలో అదనపు తరగతి గదులు, మరుగుదొడ్ల నిర్మాణం, కలర్స్ వేయడం లాంటి పనులు చేస్తున్నాం. మంచినీరు, విద్యుత్, ఇతర వసతులు కల్పిస్తున్నాం. ఇప్పటి వరకు 271 పాఠ శాలల్లో పనులు పూర్తి స్థాయిలో జరిగాయి. ఇంకా కొన్నింటిలో కలర్స్ వేస్తున్నారు. 265 పాఠశాలల్లో పనులు పూర్తి కావాల్సి ఉంది.ప్రస్తుతం ముమ్మరంగా పనులు జరుగుతున్నాయి.

**ఇంగ్లీష్ మీడియం బోధన అమలు చేస్తున్నారా?**

జిల్లాలో అన్ని పాఠశాలలో తెలుగుకు అనుసంధానంగా



ఇంగ్లీష్ మీడియం బోధనను అమలు చేస్తున్నాం. ప్రధానంగా టెక్స్ బుక్స్ రెండు భాషల్లో ముద్రణ అయింది. ఒకే పుస్తకంలో రెండు భాషలు ఉంటాయి. ఒక పేజీలో తెలుగు మరొక పేజీలో ఆంగ్లంలో ముద్రణ ఉంటుంది.

**విద్యార్థులకు పాఠశాలలు అందుబాటులో లేని ప్రాంతాల్లో తీసుకుంటున్న చర్యలేంటి..?.**

జిల్లాలో పాఠశాలలు లేని ప్రాంతాల్లో విద్యార్థులకు రవాణా చార్జీలు అందజేస్తాం. అంగవైకల్యంతో ఉన్న వారికి, సహాయకులుగా వచ్చే వారికి కూడా చార్జీలను ప్రభుత్వం ద్వారా అందజేస్తున్నాం. అదేవిధంగా అంగవైకల్యం ఉన్న విద్యార్థినులకు స్కాలర్ షిప్స్ ఇస్తున్నాం.

**జిల్లాలో ఎంతమంది విద్యార్థులు, జిల్లా కు అవసరమైన పుస్తకాలు ఎన్ని, ఎన్ని పుస్తకాలు వచ్చాయి.**

జిల్లాలో దాదాపుగా 70000 మంది విద్యార్థులు వున్నారు. ఐదు లక్షల పుస్తకాలు కావాలి...ఇందులో దాదాపుగా పుస్తకాలు వచ్చాయి.ఈసారి తెలుగు, ఇంగ్లీషు రెండు కలిపి ప్రచురణ కావడం వల్ల పుస్తకాలు రావడంలో కొంచెం ప్రాసెస్ అవుతుంది.అన్ని పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు పుస్తకాలతో పాటు యూనిఫామ్లను కూడా ఉచితంగా అందజేస్తున్నాం.

**విద్యార్థులకు బోధనలో తీసుకుంటున్న చర్యలేంటి..?**

జిల్లాలో విద్యార్థులకు బోధన విషయంలో సామర్థ్యం పెంపు కోసం ఉపాధ్యాయులకు వత్యంతర శిక్షణ ఇస్తున్నాం.

**కంప్యూటర్ విద్యను అందిస్తున్నారా?**

జిల్లాలో ఉన్న అన్ని పాఠశాలల్లో కంప్యూటర్ విద్యను ప్రోత్సహిస్తున్నాం. దీనిని అమలు చేస్తున్నాం.

**పాఠశాలలో సౌకర్యాల కల్పనకు తీసుకుంటున్న చర్యలేంటి..?**

ప్రతి పాఠశాలలో మూడు అంశాలను అమలు చేస్తున్నాం. వాటిల్లో ఒకటి పాఠశాలో నీటిసదుపాయం ఉండాలి. రెండవది మరుగుదొడ్లు, మూడవది ప్రహరి తప్పనిసరిగా ఉండాలి. ఈ మూడు అంశాలు ప్రతి పాఠశాలలో ఉండాలనేది. ప్రభుత్వఉద్దేశం.దీనిని అమలు చేస్తున్నాం.

ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులు వచ్చేలా ఉపాధ్యాయులు ర్యాలీలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించారు. పాఠ్యపుస్తకాల నుంచి మధ్యాహ్న భోజనం. వరకు అన్నీ ఉచితంగా అందజేస్తాం. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుంది. మొదటి రోజు నుంచే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, నోట్ బుక్స్ అందజేయనున్నాం.

**ఉపాధ్యాయుల కొరత ఉన్నదా?**

జిల్లాలో కొన్ని పాఠశాలలో కొరత ఉన్నది. ప్రభుత్వానికి నివేదిక పంపడం జరిగింది. కొరత లేకుండా చర్యలు తీసుకుంటాం.

**బడిబాటలో చేర్పించిన విద్యార్థులు ఎంత మంది..?**

ఈసారి ప్రజల్లో మార్పు వచ్చింది. ఇందుకు గాను బడి బాటలో దాదాపు గా రెండు వేల మంది కి పైగా విద్యార్థులు చేరారు.

**సిబ్బంది కొరత ఉందా...?**

ఉన్నది...కానీ స్కావెంజర్లను నియమిస్తే బాగుంటుంది.మున్సిపాలిటీలు , గ్రామ పంచాయితీలు సిబ్బంది కొరత వల్ల చెయ్యలేక పోతున్నారు.

**విద్యా వాలెంటీర్ల నియామకానికి నోటిఫికేషన్ ఇచ్చారా..?**

విద్యా వలంటీర్ల నియామకానికి సంబంధించి మాకు ఎలాంటి ఆదేశాలు రాలేదు. సర్దు బాటు విషయంలోనూ సమాచారం రాలేదు. ప్రభుత్వ ఆదేశాలను బట్టి బడుల్లో బోధకుల కొరత తీర్చేందుకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటాం. గతంలో ఉపాధ్యాయులు ఎక్కువ ఉండి విద్యార్థులు తక్కువ ఉన్న పాఠ శాలలకు సర్దుబాటు చేసి విద్యార్థులకు బోధన ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నాం.

**విద్యార్థుల చేరికలు ఎలా ఉన్నాయి..?**

ఈ ఏడాది అధికశాతం విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు. తల్లిదండ్రులలో మార్పు వచ్చింది. అందుకే ఈ ఏడాది విద్యార్థుల సంఖ్య పెరిగింది.



## ఇంటర్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన ప్రతిభ విద్యార్థులు

నవతెలంగాణ-సూర్యాపేట

ఇంటర్ పరీక్షల్లో ప్రతిభ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర ర్యాంకులు సాధించినట్లు ప్రతిభ కళాశాల కరస్పాండెంట్ కె వెంకటరెడ్డి డైరెక్టర్ కే సత్యంబాబులు తెలిపారు. ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో పి వసంత కుమార్ 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించి స్టేట్ ర్యాంకులో నిలిచారని తెలిపారు. వైనవి శ్రీలక్ష్మిమిత, అచ్యుత 466, జగన్ రాజు , తిలక్ రాదోడ్ 464 మార్కులు సాధించగా బైపీసీ విభాగంలో జిల్లా సెకండ్ ర్యాంక్ ను సాత్విక 435 మార్కులు సాధించారని పేర్కొన్నారు. వీరితోపాటు 90 మంది విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించినట్లు తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో కే లక్ష్మీప్రియా 986 మార్కులు బైపిసి విభాగంలో లతా న్సి 983 మార్కులు సాధించగా 900 మార్కులకు పైగా 73 మంది అత్యధిక ఉత్తీర్ణశాతం సాధించినట్లు ఆయన వివరించారు. అత్యధిక మార్కులకు సహకరించిన విద్యార్థులకు అధ్యాపక బృందానికి తల్లిదండ్రులకు ఆయన అభినందనలు తెలిపారు.



## 10వ తరగతి పరీక్షల్లో జయ ప్రభంజనం

నవ తెలంగాణ-సూర్యాపేట

పదో తరగతి పరీక్షల్లో జయ ప్రభంజనం సృష్టించినట్లు జయ పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ ,డైరెక్టర్లు బింగి జ్యోతి, జల్లా పద్మ లు తెలిపారు. 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో 386 మంది విద్యార్థుల్లో 73 మంది విద్యార్థులు 10 సి.జి. పి.ఏ సాధించారు.64 మంది 9.8 సి జి పి ఏ సాధించగా 57 మంది 9.7 సి.జి. పీ. ఏ సాధించగా 46 మంది 9.5 సి.జి. పి . ఏ తో పాటు 333 మంది విద్యార్థులు 9 అంత కంటే ఎక్కువ సి.జి. పి. ఏ సాధించినట్లు వారు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కృషి చేసిన అధ్యాపక బృందాన్ని సహకారం అందించిన తల్లిదండ్రులను పాఠశాల యజమాన్యం అభినందించారు.



## ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో భవిత ప్రభంజనం

నవ తెలంగాణ-సూర్యాపేట

ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో భవిత కాలేజీ ప్రభంజనం సృష్టించినట్లు భవిత కళాశాల కరస్పాండెంట్ మారం వెంకటరెడ్డి తెలిపారు. ఇంటర్ ఫలితాల్లో ప్రథమ సంవత్సరం బైపిసి లో అక్కినపల్లి రమ్యశ్రీ 440 మార్కుల గాను 436 సాధించి రాష్ట్ర రెండో ర్యాంకు సాధించినట్లు తెలిపారు. కొంగల మధుమిత 434, ఎంపీసీ నందు భూక్య గోపీచంద్ 470 మార్కుల గాను 465, ఇరగదిండ్ల మాన్యత 464, తుమ్మేటి సంపత్ రెడ్డి 464, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ లో భయ్యా శివాని 1000 మార్కుల గాను 987 మట్టి పల్లి అశ్విని 978 రాయిరాల లికిత 974 మార్కులు సాధించి నట్లు వివరించారు. ఈ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఆయన అభినందనలు తెలిపారు.



## పదిలో పేట కాకతీయ పాఠశాల విద్యార్థుల విజయ విజయకేతనం

నవతెలంగాణ-సూర్యాపేట

పదవ తరగతి ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని కాకతీయ హై స్కూల్కు చెందిన విద్యార్థులు విజయ కేతనం సృష్టించారు. పాఠశాలకు చెందిన డి. సింధు శ్రీ, బి. అక్షయ, షేక్ సాధికలు 10/10 జిపిఏ సాధించినట్లు పాఠశాల చైర్మన్ గుండా హరి నారాయణ, ప్రిన్సిపల్ గాలి రమేష్, డైరెక్టర్ జీవి లు తెలిపారు. అంతే కాకుండా పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు 9.8 జిపిఏ, ఏడుగురు విద్యార్థులు 9.7 జిపిఏ, 26 మంది విద్యార్థులు 9 జిపిఏ పైన సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సహకరించిన ఉపాధ్యాయులను వారు అభినందించారు.

# వివక్షకు మూలం తరగతి గదే!

- మార్పులు అక్కడే మొదలు కావాలి
- ఉపాధ్యాయుల వైఖరి మారాలి
- అందరూ సమానమనే భావనను ఆచరణలో చూపాలి
- విద్యాహక్కు చట్టాన్ని సమర్థవంతంగా ఉపయోగించాలి
- జాతీయ సలహా మండలి ప్రత్యేక బృందం నివేదికలో సిఫార్సులివే



నవతెలంగాణ-సూర్యాపేట

వివక్షకు బీజాలు విద్యాలయాల్లోనే పడుతున్నాయి. కుల వివక్షకు పాఠశాలలే కేంద్రాలవుతున్నాయి. కులం, మతం, వర్గం, లింగం, వైకల్యం, వృత్తులు, ప్రాంతాలు, భాష సహ వివిధ రకాల వివక్ష అక్కడే ప్రారంభమవుతోంది. అందుకే అక్కడి నుంచే సంస్కరణల పర్వం ప్రారంభం కావాలని జాతీయ సలహా మండలిలోని (ఎన్ఏసీ) విద్యా హక్కు చట్టంపై అధ్యయనం చేస్తున్న ప్రత్యేక బృందం అభిప్రాయపడింది. వివక్ష అనే రుగ్మత పిల్లల మదిలోకి రాకుండా చూడాలని స్పష్టం చేసింది.

**బృందం అభిప్రాయాలివీ...**

పాఠశాలల్లో విద్యార్థులను కూర్చోబెడుతున్న తీరు. తాగునీరు, మధ్యాహ్న భోజనం, సందేహాలను నివృత్తి చేయడం, పిల్లల్ని నిరుత్సాహానికి గురిచేసే విధంగా కొట్టడం, తన్నడం, శిక్షలు, బాలికలను వేధించడం, మానసికంగా వేధించడం లాంటివి చేయడం, వివిధ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం వంటి అనేక రకాలైన వివక్ష పిల్లల ఎదు గుదల పై తీవ్ర ప్రభావం చూపుతోంది. తరగతి గదుల్లో చూపుతున్న వివక్ష, పిల్లల అవసరాల పై దృష్టి సారించకపోవడం వంటి అంశాలు కొందరిని చదువుల్లో రాణించకుండా చేస్తున్నాయి. కొందరిని ముందు వరుసల్లో కూర్చోనీయకుండా వెనుక కూర్చోబెట్టడం, కింద కూర్చోబెట్టడం, వైకల్యం ఉన్నవారికి తగిన విధంగా సీట్లు లేకుండా చేయడం, కులం పేరుతో, వర్గం పేరుతో, తల్లి దండ్రుల వృత్తుల ఆధారంగా పిలవడం, అసభ్యక రమైన పదాలను ఉపయోగించడం, తల్లిదండ్రుల్ని, వారి వృత్తుల్ని నిందించడం, టీజింగ్, ర్యాగింగ్, పిల్లల వైకల్యాన్ని ఎత్తి చూపేలా పిలవడం. పిల్లల్ని మధ్యాహ్న భోజనంలో అందరు పిల్లలతో సమానంగా కూర్చోబెట్టకపోవడం, చివర్లో వడ్డించడం, అడిగినంత పెట్టకపోవడం, నిర్లక్ష్యంగా వడ్డించడం, గ్లాసులు, కంచాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం లాంటివి ఇబ్బందులు కల్గించే విధంగా ఉండనున్నాయి.

**ఏం చేయాలని చెప్పిందంటే...**

తరగతి గదుల్లోని వివక్షను అవగాహన చేసుకుని చర్చించాలి. పిల్లల సామాజిక, ఆర్థిక పరిస్థితులను అర్థం చేసుకోవాలి. అందరికీ నాయకత్వ అవకాశాలు కల్పించాలి.సందేహాలను నివృత్తి చేయకపోవడం, ప్రశ్నలు అడగ కుండా నిరుత్సాహపరచడం, తప్పుడు సమాధానాలు చెప్పడం, సంస్కృతి, ఆచారాలను కించపరచడం, ఆహార, వ్యవహారాలను చేసి చూపించేలా ఒత్తిడి చేయడం, ప్రోత్సహించకపోగా నిరుత్సాహానికి గురిచే యడం, రిజర్వేషన్లను ఎత్తి చూపడం, పాఠశాలల్లో నేర్చుకునే సామగ్రిని ఉపయోగించకుండా చేయడం, పాఠశాలలో వివక్షను అధిగమించేందుకు ఉపాధ్యాయులను సిద్ధం చేయాలి. చర్చలద్వారా సమస్యకు పరిష్కారం కనుగొనాలి. తరగతి గదుల్లో వివక్షకు తావులేని విధంగా వ్యవహ రించేలా చేయడం కోసం ఉపాధ్యాయ శిక్షణ కోర్సు ల్లోనే అదనపు అంశాలను చేర్చడం వంటి దీర్ఘకాలిక విధానాలను అనుసరించాలి. ఇతరులు ఉపయోగించుకున్న తర్వాతే తాగునీటి వనరులను ఉపయోగించుకునేలా చేయడం, ఉపయోగించిన తర్వాత కుళాయిలు, గ్లాసులను శుభ్రపరచడం, మరుగుదొడ్లను ఉపయోగించ కుండా అడ్డుకోవడం, ఆట వస్తువుల్ని ఉపయో గించకుండా ఆధిపత్యం చలాయించడం, కంప్యూ టర్లు లాంటివి వినియోగించకుండా చేయడం.

బాగా చదువుతున్న తరగతిలో లీడర్‌గా ఎంపిక చేయకుండా అడ్డుకోవడం, ఎలాంటి బాధ్యతలు అప్పగించకపోవడం, పాఠశాల కార్యక్రమాల్లో నాయ కత్వం వహించకుండా చేయడం, పాఠశాల ముఖ్య కార్యక్రమాలకు ఆహ్వానించకపోవడం, తరగతి గదులను శుభ్ర పరచాలని చెప్పడం, బాత్రూంలో నీళ్లు ఉంచాలని చెప్పడం లాంటివి ఇబ్బందులు గురి చేసే సంఘటనలు.పాఠశాలల్లో సమానత్వం పెంపొందించేందుకు ప్రత్యేక నిధులను వినియోగించడంతోబాటు విద్యాహక్కు చట్టం కల్పించిన 25% రిజర్వేషన్లు అమలయ్యేలా చూడాలి.

పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు వివక్షకు తావులేని విధంగా వ్యవహరించాలి. తరగతి గదులు కులం, లింగం సహ అన్ని రకాల వివక్షలకు దూరమని ఆచరణలో చాటి చెప్పాలి.

**అందరూ సమానమనే భావన చాటేలా సీట్లను మారుస్తుండాలి...**

తాగునీటికి క్యూ విధానం అమలు చేయాలి.అందరూ పాఠశాలలోనే భోజనం చేసేలా ప్రోత్స హించాలి. అందరికీ తగినంత భోజనం పెట్టాలి.పాఠశాల బాధ్యతలు అందరికీ సమానంగా ఉండాలి. విద్యాబోధన, సందేహాలను నివృత్తి చేయడం వంటి వాటిలో ఉపాధ్యాయులు వివక్ష చూపకూడదు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న విద్యార్థులు, ఆ కుటుంబంలో ఆ విద్యార్థులే తొలితరంగా చదువుకుంటున్న వారైతే ఉపాధ్యాయులు వారిపట్ల శ్రద్ధ చూపాలి. చదువుల్లో పిల్లలే పరస్పరం సహకరించుకునేటట్లు చేయాలి.

---

## ఐఐటీ , జేఈఈ అడ్వాన్స్ 2024లో ...
## జయ జూనియర్ కళాశాల విద్యార్థుల విజయభేరి

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రతిష్టాత్మక ఐఐటి, జెఈఈ అడ్వాన్స్‌డ్ - 2024 పరీక్షల్లో జయ జూనియర్ కళాశాల సూర్యాపేట విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిభ కనపరిచి విజయభేరీ మ్రోగించారు. 293, 1070, 1143, 1864, 2717, 2840, 3067, 3271, 4047,5153, 5421, 5648, 7092, వంటి క్యాటగిరీలో ఆలిండియా ర్యాంకులతో 14 మంది విద్యార్థులు ఐఐటి సీట్లు సాధించగలరని పాఠశాల కరెస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు.ఐఐటి అడ్వాన్స్‌డ్ - 2024 జాతీయ స్థాయి క్యాటగిరీ ర్యాంకులు సాధించిన విద్యార్థులుకె.వెంకటేష్ ఆలిండియా 293 వ ర్యాంకు, బి.హర్షిత ఆలిండియా 1070 వ ర్యాంకు, జి.గోపి ఆలిండియా 1148 వ ర్యాంకు, జి.చందన ఆలిండియా 1864వ ర్యాంకు, జి.సింధు ఆలిండియా 2717 వ ర్యాంకు, యం. అక్షయ ఆలిండియా 2840 వ ర్యాంకు, కె.సిద్ధార్థన్ ఆలిండియా 3067 వ ర్యాంకు, పి.గౌతమ్ ఆలిండియా 3271 వ ర్యాంకు, యం. హర్షిన్ని ఆలిండియా 4047 వ ర్యాంకు, వి.మహేష్ ఆలిండియా 5153 వ ర్యాంకు, జి.అక్షయ ఆలిండియా 5421 వ ర్యాంకు, జి.శశికుమార్ ఆలిండియా 5648 వ ర్యాంకు, పి.కౌశిక్ ఆలిండియా 7092 వ ర్యాంకు లు సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రతిభను కనపరిచిన విద్యార్థులను కృషి చేసిన అధ్యాపక బృందాన్ని కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ ,డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ లు అభినందించారు.




## పదవ తరగతి ఫలితాల్లో నవోదయ హై స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-సూర్యాపేట



పదవ తరగతి ఫలితాలలో నవోదయ హై స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఈ సంద ర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మారం లింగారెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన విద్యార్థులైన డి .సిద్ధార్థ రెడ్డి ,ఎస్కే గుల్జార్ , జైనాబ్ లు 10/10 జీపీఏ సాధించారని తెలిపారు. అదేవిధంగా జి .చరణ్, పి .అఖిల్ కుమార్ లు 9.8/10 జీపీఏ సాధించగా జి .శాన్వి, బి. చందు ,పి .సూర్య ,ఈ. హనీష్ లు 9.7/10 జీపీఏ సాధించారని వివరించారు. అదేవిధంగా డి .జస్వంత్ ,ఆర్ .రోహిత్, జి . ఎనోస్, ఏ .రక్షిత ,జి. జగదీశ్వర్ నాయక్, సిహెచ్. యశ్విత లు 9.5/10 జీపీఏ సాధించారని పేర్కొన్నారు.ఇంకా 36మంది విద్యార్థులు 9.0 పైగా జీపీఏ సాధించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించడం హర్షణీయమని పేర్కొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉపాధ్యాయ బృందానికి ఆయన అభినందనలు తెలియజేశారు.

## పది ఫలితాల్లో సిద్ధార్థ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-సూర్యాపేట

పదవ తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో తమ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు 10కి 10 జీపీఏ సాధించినట్లు జిల్లా కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్ కరస్పాండెంట్ మర్రు హనుమంతరావు తెలిపారు.ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను ఆయన అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆఫియా, శ్రీనిత్య 10కి 10 జీపీఏ సాధించినట్లు తెలిపారు.మొత్తం 33 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా విద్యార్థులందరూ ఉత్తీర్ణులై 100శాతం ఉత్తీర్ణతను సాధించినట్లు చెప్పారు.14 మంది విద్యార్థులు 9కి పైగా జీపీఏ సాధించినట్లు పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధనకు కృషి చేసిన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. తమకు సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.



## పది ఫలితాల్లో విద్యాభారతి విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లా కేంద్రంలోని సాయిబాబా దేవాలయం సమీపంలో ఉన్న విద్యాభారతి పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. ఫలితాల్లో గడ్డమీది వినయ్ 10 కి 10 పాయింట్లు సాధించగా ఉంగరాల వినయ్ 9.8 , గోళ్ళ నవ్య 9.7, కొడకండ్ల హర్షిత 9.7, బొల్లం.ధరణి కుమార్ 9.7, కతయత్ గౌతమ్ 9.5, పెద్దోళ్ళ ప్రణవి 9.5 , బయ్యా శివసాయి 9.5 , పరాల శివ 9.3, మట్టపల్లి మహేష్ 9.2, మంత్రి వేణుగోపాల్ 9.0 గా మొత్తం 25 మంది విద్యార్థులకు గాను 25 మంది పాస్ అయ్యారని పాఠశాల కరస్పాండెంట్ నంద్యాల నరేందర్ రెడ్డి తెలియజేశారు. ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ , ఉపాధ్యాయులు అభినందించారు.

# ఇంటర్ తర్వాత బెస్ట్ కోర్సులు, ఉద్యోగ అవకాశాలు




**నవతెలంగాణ-సూర్యాపేట**

ఇంటర్ తర్వాత ఏ కోర్సు చేస్తే.. బెస్ట్ కెరీర్ ఉంటుంది..? అలాగే ఇంటర్ తర్వాత ఏయే ప్రవేశ పరీక్షలు రాస్తే.. మంచిది.? ఉద్యోగ అవకాశాలు ఎలా ఉంటాయి..? ఇలా మొదలైన మీ ఆలోచనలకు సాక్షి ఎడ్యుకేషన్.కామ్ ప్రముఖ సబ్జెక్ట్ నిపుణులతో అందిస్తున్న ముఖ్యమైన సమాచారం మీకోసం..

ఇంటర్ తర్వాత గ్రూప్ ఏదైనా పక్కాగా ప్లానింగ్ చేసుకోవాలి.. అప్పుడే సరైన గమ్యం దిశగా అడుగులు పడతాయి. ఇంటర్మీడియెట్ పరీక్షలు ముగిసిన నేపథ్యంలో ఆయా గ్రూప్‌ల వారీగా విద్యార్థులకు అందుబాటులో ఉన్న ఉన్నత విద్య, ఉద్యోగావకాశాలపై విలువైన సమాచారం.

**ఇంజనీరింగ్‌తోపాటు ఎన్నెన్నో అవకాశాలు ఇలా..**

ఇంటర్మీడియెట్‌లో అత్యధికులు ఎంచుకునే గ్రూప్ ఎంపీసీ. ఇంటర్ ఎంపీసీ పూర్తయ్యాక ఇంజనీరింగ్‌తో పాటు మరెన్నో కోర్సుల్లో చేరొచ్చు. ఈ గ్రూప్‌తో అందుబాటులో ఉన్న కోర్సులు, ఉద్యోగావకాశాలు చాలా ఎక్కువగానే ఉంటాయి.

**ఇంజనీరింగ్ ..**

ఇంటర్ ఎంపీసీ విద్యార్థుల్లో 90 శాతం మంది లక్ష్యం ఇంజనీరింగ్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రస్తుతం మన దేశంలో ఇంజనీరింగ్ కోర్సులకు సంబంధించి ఐఐటీలు, ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీలు, యూనివర్సిటీల పరిధిలోని ఇంజనీరింగ్ కళాశాలలు ప్రవేశాలు కల్పిస్తున్నాయి. అందుకోసం ప్రతి ఏటా జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఎంట్రన్స్ టెస్టులు నిర్వహిస్తారు.

**ఐఐటీలు, ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీలకు జేఈఈ 2024**

దేశంలోని ప్రతిష్టాత్మక ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీలు, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీల్లో ప్రవేశానికి నిర్వహించే పరీక్ష జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్. ఇది మెయిన్, అడ్వాన్స్‌డ్ అనే రెండు దశలుగా ఉంటుంది. మెయిన్‌లో ఉత్తీర్ణులకు ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీల్లో ప్రవేశ కౌన్సెలింగ్‌కు అర్హత లభిస్తుంది. మెయిన్ మార్కులు, ఇంటర్మీడియెట్ మార్కుల పర్సంటైల్ ప్రాతిపదికన నిర్వహించే అడ్వాన్స్‌డ్‌లో ర్యాంకు ఆధారంగా ఐఐటీల్లో ప్రవేశానికి మార్గం సుగమం చేసుకోవచ్చు. ఇప్పుడు తాజాగా జేఈఈ మెయిన్స్ ఏటా రెండు సార్లు నిర్వహిస్తున్నారు.

**ఈఏపీసెట్**

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని ఇంజనీరింగ్ కళాశాలల్లో ప్రవేశానికి నిర్వహించే పరీక్ష ఈఏపీసెట్. AP EAPCET 2024 కొత్త షెడ్యూల్ ప్రకారం మే 16వ తేదీ నుంచి 22వ తేదీ వరకు పరీక్షలు



నిర్వహించనున్నారు. మే 16, 17 వ తేదీలలో అగ్రికల్చరల్, ఫార్మసీ ప్రవేశ పరీక్షలు నిర్వహించనున్నారు. అలాగే మే 18వ తేదీ నుంచి 22 వరకు ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షలు నిర్వహించనున్నారు. TS EAPCET 2024 ఆగ్రికల్చర్ & ఫార్మా పరీక్షలను మే 7, 8వ తేదీల్లో నిర్వహించనున్నారు. అలాగే ఇంజనీరింగ్ విభాగం పరీక్షలను మే 9, 10, 11వ తేదీలలో నిర్వహించనున్నారు.

ఈ EAPCET 2024 ర్యాంకు ద్వారా రెండు రాష్ట్రాల్లోని 750కు పైగా కళాశాలల్లో అడ్మిషన్ కల్పిస్తారు. మూడు నుంచి నాలుగు లక్షలకు పైగా ఇంజనీరింగ్ సీట్లకు కౌన్సెలింగ్ జరుగుతుంది.

**బిట్‌శాట్**

దీని ద్వారా ప్రముఖ బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌లో ఇంజనీరింగ్ కోర్సుల్లో అడుగుపెట్టొచ్చు. అలాగే వెల్లూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఎస్ఆర్ఎం యూనివర్సిటీ, తదితర ప్రముఖ ఇన్‌స్టిట్యూట్‌లు ప్రవేశ పరీక్షల ద్వారా అడ్మిషన్‌లు కల్పిస్తున్నాయి.

**బీఎస్సీ**

ఎంపీసీ ఉత్తీర్ణులకు సంప్రదాయ డిగ్రీ కోర్సుగా పేరు గడించింది బ్యాచిలర్ ఆఫ్ సైన్స్(బీఎస్సీ). ఇప్పుడు బీఎస్సీ కోర్సులోనూ కొత్త స్పెషలైజేషన్లు అందుబాటులోకి వస్తున్నాయి. ప్రస్తుత మార్కెట్ అవసరాలకు అనుగుణంగా కంప్యూటర్స్, ఎలక్ట్రానిక్స్, స్టాటిస్టిక్స్ వంటి మల్టీ డిసిప్లినరీ స్పెషలైజేషన్స్‌ను యూనివర్సిటీలు ప్రవేశపెడుతున్నాయి. దాంతో బీఎస్సీని చక్కటి ఉన్నత విద్యా మార్గంగా ఎంచుకోవచ్చు.

ఉద్యోగావకాశాలు ఇలా.. :

ఎంపీసీ అర్హతగా ఎన్నో ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా యూపీఎస్సీ నిర్వహించే నేషనల్ డిఫెన్స్ అకాడమీ ఎగ్జామినేషన్, స్పెషల్ క్లాస్ రైల్వే అప్రెంటీస్ ఎగ్జామినేషన్ (ఎస్‌సీఆర్ఏ).

**ఎన్‌డీఏ :**

ఇండియన్ ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, నేవల్ అకాడమీల్లో ప్రవేశానికి నిర్వహించే పరీక్ష నేషనల్ డిఫెన్స అకాడమీ ఎగ్జామినేషన్. ఈ పరీక్షలో ఉత్తీర్ణత ఆధారంగా అభ్యర్థులు ఎంచుకున్న విభాగం ఆధారంగా ఆయా అకాడమీల్లో శిక్షణ ఉంటుంది. ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్ అకాడమీల్లో శిక్షణ పూర్తి చేసుకున్న వారికి బీఎస్సీ/బీఏ డిగ్రీబీ నేవల్ అకాడమీలో శిక్షణ పొందిన వారికి బీటెక్ డిగ్రీతోపాటు పర్మనెంట్ కమిషన్డ్ ర్యాంకు హోదాతో త్రివిధ దళాల్లో కెరీర్ ప్రారంభమవుతుంది.

**ఎస్‌సీఆర్ఏ**

ఇండియన్ రైల్వేస్‌లోని మెకానికల్ ఇంజనీరింగ్ ఉద్యోగాల భర్తీకి నిర్వహించే పరీక్ష స్పెషల్ క్లాస్ రైల్వే అప్రెంటీస్ ఎగ్జామినేషన్. ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధిస్తే ఉచితంగా బీటెక్ డిగ్రీతోపాటు రైల్వేలో కేంద్ర ప్రభుత్వ కొలువు సొంతమవుతుంది.

**టెక్నికల్ ఎంట్రీ స్కీమ్‌తోనూ డిఫెన్స్‌లో ఎంట్రీ**

త్రివిధ దళాల్లో ఉన్నత విద్య, ఉద్యోగాలపరంగా లభించే మరో అవకాశం ఇండియన్ ఆర్మీ నిర్వహించే 10o2 టెక్నికల్ ఎంట్రీ స్కీమ్. అకడమిక్ మెరిట్ ఆధారంగా నిర్వహించే ఎస్ఎస్‌బీ ఇంటర్వ్యూలో ప్రతిభ ఆధారంగా ఎంపిక ఉంటుంది. తర్వాత శిక్షణ లభిస్తుంది. దీన్ని పూర్తి చేసుకుంటే.. బీటెక్ డిగ్రీతోపాటు పర్మనెంట్ కమిషన్డ్ ర్యాంకుతో కెరీర్ ప్రారంభించొచ్చు.

**మరో క్రేజీ గ్రూప్ బైపీసీ.. దీని వల్ల ఉపయోగాలు ఇవే..!**

ఇంటర్మీడియెట్ స్థాయిలో విద్యార్థులకు మరో క్రేజీ గ్రూప్ బైపీసీ. డాక్టర్ కల నెరవేర్చుకునేందుకు ఎంబీబీఎస్‌లో చేరే అవకాశం ఉండటమే అందుకు కారణం. కానీ పరిమిత సీట్ల సంఖ్య కారణంగా ప్రతిభ ఉన్నప్పటికీ ఆ అవకాశాన్ని అందుకోలేని విద్యార్థులు ఎందరో ! అలాంటి వారికి మెడికల్‌కు దీటుగా కెరీర్ అవకాశాలను కల్పించే మరెన్నో ప్రత్యామ్నాయ కోర్సులు అందుబాటులోకి వస్తున్నాయి. వాటిపై అవగాహన పొంది తమకు తగిన కోర్సును ఎంచుకుంటే అద్భుత కెరీర్ సొంతమవుతుంది.

**ఫార్మసీ కోర్సులు**

బైపీసీ ఉత్తీర్ణులకు తమ కోర్ విభాగంలో మంచి భవిష్యత్తును అందించే కోర్సులు.. ఫార్మసీ. ప్రస్తుతం బీఫార్మసీ, డాక్టర్ ఆఫ్ ఫార్మసీ(ఫార్మా-డీ), డిప్లొమా ఇన్ ఫార్మసీ అనే మూడు స్థాయిల కోర్సులకు బైపీసీ విద్యార్థులు అర్హులు. బీఫార్మసీ, ఫార్మా-డీకి ఎంసెట్‌లో ర్యాంకు ఆధారంగా ప్రవేశం లభిస్తుంది. ఇవి పూర్తి చేసుకున్న వారికి కోర్సు స్థాయి ఆధారంగా ఫార్మసీలు, ఫార్మాస్యూటికల్ కంపెనీలు, క్లినికల్ రీసెర్చ్ కంపెనీల్లో ఆకర్షణీయ వేతనాలతో ఉద్యోగాలు లభిస్తాయి.

**మరెన్నో ప్రత్యామ్నాయాలు ఇలా.. :**

బ్యాచిలర్ ఆఫ్ వెటర్నరీ సైన్స అండ్ యానిమల్ హస్బెండ్రీ, డైరీ టెక్నాలజీ, పౌల్ట్రీ సైన్స్, ఫిషరీస్, ఆక్వాకల్చర్ వంటి మరెన్నో కోర్సులు కూడా ఉన్నాయి. వీటితోపాటు బ్యాచిలర్స్ డిగ్రీ స్థాయిలో బీజడ్‌సీతోపాటు బయోకెమిస్ట్రీ, బయో ఫిజిక్స్, బయోఇన్ఫర్మాటిక్స్, మైక్రో బయాలజీ, బయోటెక్నాలజీ, జెనెటిక్స్ తదితర లైఫ్ సైన్సెస్ కోర్సులు కూడా చక్కటి కెరీర్ మార్గాలుగా నిలుస్తున్నాయి. వీటిని పూర్తి చేస్తే ప్రతిభ ఆధారంగా మంచి కెరీర్ అందుకోవచ్చు.

**మెడికల్ రంగంలోనే.. :**

బైపీసీ విద్యార్థుల లక్ష్యం మెడికల్ రంగంలో అడుగు పెట్టడం. అందుకోసం ఎంబీబీఎస్, బీడీఎస్, బ్యాచిలర్ ఆఫ్ హోమియోపతి, బ్యాచిలర్ ఆఫ్ ఆయుర్వేదిక్ సైన్సెస్‌లు మొదటి వరుసలో ఉంటున్నాయి. ఇవి అందుకోలేనివారికి, మెడికల్ రంగంలోనే కెరీర్ కోరుకునే వారికి సైతం ఎన్నో కోర్సులు అందుబాటులో ఉన్నాయి.

**అవి..**

పారా మెడికల్ కోర్సులు: ఫిజియోథెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ, ఆప్టోమెట్రీ, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ వంటివి. వీటిని పూర్తి చేసుకున్నవారికి కార్పొరేట్ హాస్పిటల్స్‌లో ఆకర్షణీయ వేతనాలతో ఉద్యోగావకాశాలు లభిస్తున్నాయి.

**నర్సింగ్:** రోగులతో నేరుగా సంప్రదిస్తూ సేవలందించే విధంగా తోడ్పడే కోర్సు.. నర్సింగ్. ప్రస్తుతం బైపీసీ ఉత్తీర్ణులకు డిప్లొమా, బ్యాచిలర్స్ డిగ్రీ స్థాయిల్లో నర్సింగ్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. బైపీసీలో ఉత్తీర్ణత సాధించిన మహిళా అభ్యర్థులకు ఇండియన్ ఆర్మీ జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ కోర్సులో ప్రవేశం కల్పిస్తుంది. దీని ద్వారా నాలుగేళ్లపాటు శిక్షణనిచ్చి బీఎస్సీ నర్సింగ్ సర్టిఫికెట్‌తోపాటు ఇండియన్ ఆర్మీకి చెందిన హాస్పిటల్స్‌లో పర్మనెంట్ హోదాలో ఉద్యోగం ఖరారు చేస్తుంది.

**జాబ్స్ :** ఇంటర్ అర్హతగా నిర్వహించే పలు ఉద్యోగ పరీక్షలకు దరఖాస్తు చేసుకోవచ్చు.

**కాంపిటీషన్‌లో కలిసొచ్చే హెచ్ఈసీ..**

హెచ్ఈసీ విద్యార్థులు సాధారణంగా డిగ్రీ స్థాయిలో బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్‌ను ఎంచుకుంటారు. హెచ్ఈసీ ఫౌండేషన్‌తో భవిష్యత్తులో పలు కాంపిటీటివ్ పోటీ పరీక్షల్లో ముందుండేందుకు ఎంతో ఆస్కారం లభిస్తుంది. అత్యున్నత సివిల్ సర్వీసెస్ నుంచి వీఆర్వో/వీఆర్ఏ వరకూ అన్ని పోటీ పరీక్షల్లోనూ హిస్టరీ, పాలిటీ, ఎకానమీ, జాగ్రఫీ తదితర సబ్జెక్ట్‌ల ప్రశ్నలు తప్పనిసరిగా ఉండటం.. వాటిని ఇంటర్మీడియెట్, బీఏ స్థాయిలో అధ్యయనం చేసి ఉండటంతో హెచ్ఈసీ విద్యార్థులు పోటీలో ముందంజలో నిలుస్తారు.

**ప్రొఫెషనల్‌గా రూపుదిద్దుకుంటున్న బీఏ**

హెచ్ఈసీ విద్యార్థులు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చే బీఏ కోర్సు.. గ్రూప్ సబ్జెక్ట్ స్పెషలైజేషన్ల విషయంలోనూ ఆధునిక అవసరాలకు అనుగుణంగా ప్రొఫెషనల్ రూపు సంతరించుకుంటోంది. ఈ క్రమంలో బీఏ స్థాయిలోనే కమ్యూనికేషన్స్ అండ్ పబ్లిక్ రిలేషన్స్, మార్కెటింగ్, అడ్వర్టయిజింగ్ వంటి స్పెషలైజేషన్లు అందుబాటులోకి వస్తున్నాయి.

**'లా' కోర్సులతో కెరీర్**

ఇంటర్మీడియెట్ హెచ్ఈసీ విద్యార్థులకు సంప్రదాయ బీఏ కోర్సుకు ప్రత్యామ్నాయంగా నేటి పోటీ ప్రపంచంలో చక్కటి కెరీర్ అవకాశాలు అందించే మార్గంగా నిలుస్తున్న కోర్సు బీఏ-ఎల్ఎల్‌బీ. ఇంటర్మీడియెట్ అర్హతతో ఐదేళ్ల లా కోర్సులో అడుగుపెట్టొచ్చు. ఈ 'లా' కోర్సులోనూ కార్పొరేట్ అవసరాలకు అనుగుణంగా కొత్త సబ్జెక్ట్‌లు (ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్, కార్పొరేట్ లా తదితర) మేజర్లుగా అందుబాటులో ఉంటున్నాయి. దీంతో లా పూర్తి చేసిన అభ్యర్థులు కేవలం న్యాయవాద వృత్తికే పరిమితం కాకుండా కార్పొరేట్ కొలువులు సొంతం చేసుకోవడానికి అవకాశం లభిస్తోంది.

**సీఈసీ.. కార్పొరేట్ కొలువులకు మార్గం**

ప్రస్తుత కార్పొరేట్ యుగంలో బహుళ జాతి సంస్థల్లో వైట్ కాలర్ ఉద్యోగాలకు మార్గం సీఈసీ. దీని అర్హతగా అటు బ్యాచిలర్స డిగ్రీతోపాటు సీఏ, సీఎస్ వంటి ప్రొఫెషనల్ కోర్సులను పూర్తిచేయొచ్చు. తద్వారా కార్పొరేట్ కొలువులు సొంతం చేసుకోవచ్చు. సీఈసీ విద్యార్థులకు అందుబాటులో ఉన్న కోర్సులు..

**బీకాం**

సాధారణంగా సీఈసీ విద్యార్థుల్లో అధిక శాతం మందికి మొదటి ఆప్షన్ బీకాం (బ్యాచిలర్ ఆఫ్ కామర్స్). ఇప్పుడు బీకాం కోర్సు సైతం ఆధునికత సంతరించుకుంది. సంప్రదాయ కామర్స్, అకౌంటింగ్ స్పెషలైజేషన్లతోపాటు పోటీ ప్రపంచానికి, పరిశ్రమ అవసరాలకు సరితూగేలా బీకాం స్థాయిలోనే ఈ-కామర్స్, టాక్స్ ప్రొసీజర్స్ అండ్ ప్రాక్టీస్, అడ్వర్టయిజింగ్ అండ్ మార్కెటింగ్ వంటి విభిన్న స్పెషలైజేషన్స్ అందుబాటులోకి వస్తున్నాయి.

**ప్రొఫెషనల్ కోర్సులు**

చార్టర్డ్ అకౌంటెన్సీ, కాస్ట్ అకౌంటెన్సీ, కంపెనీ సెక్రటరీ.. సీఈసీ విద్యార్థులకు అనుకూలించే మూడు ముఖ్యమైన ప్రొఫెషనల్ కోర్సులు. వీటి లో తమకు సరితూగే కోర్సును పూర్తిచేయడం ద్వారా ఉజ్వల కెరీర్‌కు మార్గం వేసుకోవచ్చు. ఎంబీఏలకు దీటుగా జీతభత్యాలు అందుకోవచ్చు. రెగ్యులర్‌గా డిగ్రీ చదువుతూనే ఈ ప్రొఫెషనల్ కోర్సులను పూర్తిచేసుకోవచ్చు. దీనివల్ల విద్యార్థులకు సమయం వృథా కాదు. ఏకకాలంలో అటు డిగ్రీ కోర్సు, మరోవైపు జాబ్ మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్న చక్కటి ప్రొఫెషనల్ కోర్సు సర్టిఫికెట్ చేతికందుతుంది.

**ఉద్యోగావకాశాలు ఇలా..**

సీఈసీ విద్యార్థులు అకౌంటింగ్‌లో స్వల్పకాలిక సాఫ్ట్‌వేర్ ప్యాకేజ్ కోర్సులు(ట్యాలీ, వింగ్స్, ఫోకస్ తదితర) పూర్తి చేస్తే కంపెనీల్లో అకౌంటెంట్ ఉద్యోగాలు అందుకోవచ్చు.

ఎనీ గ్రూప్.. ఉద్యోగ పరీక్షలు ఇవే..!

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ హయ్యర్ సెకండరీ లెవల్ ఎగ్జామినేషన్ : కేంద్ర ప్రభుత్వ శాఖల్లోని డేటా ఎంట్రీ ఆపరేటర్, లోయర్ డివిజన్ క్లర్క్ ఉద్యోగాల భర్తీకి స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నిర్వహించే పరీక్ష ఇది. ఇంటర్మీడియెట్ అర్హతతోపాటు డేటా ఎంట్రీ, కంప్యూటర్ టైపింగ్‌లో అనుభవం ఉంటే ఈ పరీక్షలో సులువుగా రాణించొచ్చు.

**పోస్టల్ అసిస్టెంట్స్, సార్టింగ్ అసిస్టెంట్స్**

తపాలా శాఖలో ఆయా రాష్ట్రాల స్థాయిలోనే నియామకాలు చేపట్టే ఉద్యోగాలు పోస్టల్ అసిస్టెంట్స్, సార్టింగ్ అసిస్టెంట్స్. వీటికోసం రాత పరీక్ష, కంప్యూటర్/టైపింగ్ టెస్ట్‌లో ప్రతిభ కనబర్చాల్సి ఉంటుంది.

**పోలీస్ శాఖలో కానిస్టేబుల్**

పోలీస్ శాఖలో కానిస్టేబుల్ ఉద్యోగానికి కూడా ఇంటర్మీడియెట్ కనీస అర్హత. దీంతోపాటు నిర్దేశిత శారీరక ప్రమాణాలు ఉండాలి. ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్, రాత పరీక్షలో ఉత్తీర్ణత ఆధారంగా కొలువు సొంతం చేసుకోవచ్చు.

**పారా మిలిటరీ**

జాతీయ స్థాయిలో బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్, సీఐఎస్ఎఫ్, సీఆర్‌పీఎఫ్, ఇండో-టిబెటిన్ బోర్డర్ ఫోర్స్ తదితర పారా మిలిటరీ విభాగాల్లోనూ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఇంటర్మీడియెట్ అర్హతగా దరఖాస్తు చేసుకోవచ్చు.

**గ్రూప్-4 ఉద్యోగాలు**

రాష్ట్ర స్థాయిలో ఆయా శాఖల్లో జూనియర్ అసిస్టెంట్, రికార్డ్ అసిస్టెంట్ తదితర ఉద్యోగాల భర్తీకి చేపట్టే గ్రూప్-4 నియామక పరీక్షలకు ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణతతోనే పోటీ పడొచ్చు. అదే విధంగా రెవెన్యూ శాఖ పరిధిలో వీఆర్ఓ (విలేజ్ రెవెన్యూ ఆఫీసర్) పోస్టులకు కూడా అర్హులే.


















# స్కావెంజర్లు లేక పాఠశాలలు అస్తవ్యస్తం



**నవతెలంగాణ-సూర్యాపేట**

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్లు లేకపోవడంతో ఊడ్చేవారు కరువై పాఠశాలలు అపరిశుభ్రంగా దర్శన మిస్తున్నాయి. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో పాఠశాలల్లో మౌలిక సదుపా యాల కల్పనకు కొత్త ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందుకోసం కోట్ల రూపాయలు కేటాయించింది. పాఠశాలలు పునఃప్రారంభంలోపే బడులన్నింటినీ సిద్ధం చేయాలని విద్యా శాఖ ఆధ్వర్యంలో గోడలు, గదులకు రంగులు వేసి మరమ్మతులు చేపట్టారు. అదేవిధంగా మౌలిక సౌకర్యాలు కల్పిస్తూ అందంగా తీర్చిదిద్దారు.కానీ పాఠశాలలు ప్రారంభం అనంతరం పరిశుభ్రత గురించి ప్రభుత్వం ఆలోచించింది లేదు. తరగతి గదుల శుభ్రత, మొక్కలకు నీళ్ల, ప్రాంగణాల పరిశుభ్రత, మరీ ముఖ్యంగా టాయిలెట్స్ క్లీనింగ్ పనులు స్కావెంజర్లకు బదులు గత ప్రభుత్వం మున్సిపాలిటీలు, పంచాయతీలకు అప్పగించడంతో పనులు సరిగ్గా జరగలేదు. ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్యం, శానిటేషన్ ప్రశ్నార్థకంగా మారింది. విద్యాసంవత్సరం ప్రారంభంలోపే స్కావెంజర్ల వ్యవస్థ పునరుద్ధరణపై ఒక నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంతరెడ్డి ఉపాధ్యాయ సంఘాల భేటీలో చెప్పిన ఆ హామీ ఇంకా అమలుకు నోచుకోలేదు.కాగా పంచాయతీలకు బాధ్యతలు అప్పగించినా.... జిల్లాలో 980 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలున్నాయి. వీటిల్లో 70 వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. అయితే ప్రభుత్వ పాఠాశాలల్లో పారిశుద్ధ్య పనుల కోసం గతంలో స్కావెంజర్లు ఉండేవారు.

### అపరిశుభ్రంగా ఆవరణలు. గదులు, టాయిలెట్లు

40 మంది లోపు విద్యార్థులు ఉన్న పాఠశాలకు ఒకరిని, 40 మందిపైగా విద్యార్థులు ఉంటే ఇద్దరును నియమించారు. వారికి నెలకు రూ.2,500 వేతనం చెల్లించేవారు. ఈ వేతనంతోనే సదరు కార్మికులు నిత్యం పాఠశాలల ప్రాంగణాలు, గదులు, టాయిలెట్లను శుభ్రం చేసేవారు. అంతేగాక హైస్కూళ్లలో వందలా మంది విద్యార్థులకు వీరి సేవలు ఎంతో కీలకంగా ఉండేవి. కానీ రెండేండ్ల క్రితం అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం స్కావెంజర్ల వ్యవస్థను రద్దుచేసింది. దీంతో జిల్లాలో వెయ్యి మందికి పైగా కార్మికులు ఉపాధిని కోల్పోయారు. దీంతో పాఠశాలల్లో పరిశుభ్రత బాధ్యత హెచ్ఎంలు, ఉపాధాయ్యులపై నెట్టేసింది. వారి నుంచి వ్యతిరేకత పెరగడంతో ఆ తర్వాత మున్సిపాలిటీలు, పంచాయతీలకు అప్పగించింది. ఇది వారికి అదనపు భారమే కావడం.. ఈ పనులకు అదనపు చెల్లింపులు లేకపోవడంతో కేవలం పాఠశా లల ప్రాంగణాలను శుభ్రం చేస్తున్నారే తప్పితే మరుగుదొడ్లను శుభ్రం చేయడం లేదు. దీంతో బడుల్లో స్వచ్ఛత ప్రశ్నార్థకంగా మారింది. పాఠశాలలు పునఃప్రారంభం అయిన నేపథ్యంలో స్కావెంజర్ల వ్యవస్థను పునరు ద్ధరించే విషయంలో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాలు, ప్రధానోపా ద్యాయులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

**ముఖ్యమంత్రి మాట నిలబెట్టుకోవాలి: తీకుళ్ళ సాయిరెడ్డి, రాష్ట్ర పూర్వ అధ్యక్షులు, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం**

కేంద్ర ప్రభుత్వం గ్రాంట్స్ ద్వారా స్కావేంజెర్స్‌ను నియమించగా, కరోనా సమయంలో నాటి రాష్ట్ర ప్రభుత్వం వారిని తొలగించడం జరిగింది. కానీ నేటి వరకు కూడా మళ్ళీ తిరిగి నియమించలేదు.వారి భాధ్యతలను గ్రామ పంచాయతీ వర్కర్స్ కు అప్పగించినప్పటికీనీ వారు ఏనాడు సరిగా పాఠశాలలు శుభ్రం చేయడానికి రావడం లేదు. వాళ్ళచుట్టూ తిరగడానికే ప్రధానోపాధ్యాయులకు సరిపోతుంది.మన ఊరు మన బడి పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి, మరుగుదొడ్లు నిర్మాణం చేసి వాటిని శుభ్రం చేసే వ్యవస్థను వ ు ం ు వ డ ం బాధాకారం. ఆ భాద్యతలు నేడు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు నిర్వహిచాల్సి రావడం కడు శోచనీయం. నేడు నూతన ప్రభుత్వం వచ్చింది. ప్రస్తుత ముఖ్యమంత్రి విద్యారంగం పట్ల సానుకూల దృక్పధంతో ఉన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో కోట్లాది రూపాయలు వేచ్చించి పాఠశాలలలో మౌలిక వసతులు కల్పిస్తున్నారు. ఇది హర్షనీయమే. కానీ అన్ని వసతులు కల్పిస్తున్నప్పటికీ, పాఠశాలలో ఊడ్చెపని, మరుగుదొడ్లు శుభ్రం చేసే పని ఉపాధ్యాయులకు తప్పడం లేదు.ఇది చాలా బాధాకరం.విద్యార్థుల తల్లిదండ్రులు కూడా మరుగుదొడ్లు శుభ్రం చేసే వ్యవస్థ లేనందున వారి పిల్లలకు అంటు రోగాలు సంక్రమించే అవకాశం ఉంది. చిన్నారి విద్యార్థుల శ్రేయస్సును కాంక్షించి వెంటనే ప్రతి పాఠశాలలో ఒక వర్కర్‌ను నియమించి ప్రభుత్వ పాఠశాలల భలోపేతం చేయాలని, ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరుతున్నాము.





పది తర్వాత

## ఏ కోర్సు తీసుకోవాలో తెలియట్లేదా?

తెలుగు రాష్ట్రాల్లో పదో తరగతి 2022 ఫలితాలు ఇప్పటికే విడుదలయ్యాయి. ఇక విద్యార్థుల్లో ఒకటే కన్‌ఫ్యూజన్.. ఏ కోర్సు తీసుకోవాలి? ఏ కోర్సు తీసుకుంటే కెరీర్‌లో దూసుకెళ్లవచ్చు? ఏ రంగంలో ఎటువంటి ఉద్యోగావకాశాలు ఉంటాయి? అసలు పదో తరగతి తర్వాత చదవదగిన కోర్సులు ఎన్ని ఉంటాయి.. వంటి ఎన్నో ప్రశ్నలు. సమాధానాలు మాత్రం కొందరి దగ్గరే ఉంటాయి. తోటి స్నేహితులు, క్లాస్ మెట్స్, పక్కింటి వాళ్లు తీసుకున్నారు కదా! అని కళ్లు మూసుకుని ఏదో ఒక కోర్సులో జాయిన్ అయినా.. ఏ మాత్రం తప్పుడు నిర్ణయం తీసుకున్నా జీవితమంతా బాధపడవల్సి ఉంటుంది. అందుకే ఇప్పుడు తీసుకునే నిర్ణయం తెలివైనదై ఉండాలి. విద్యార్థుల ఆసక్తికి అనుగుణంగా కెరీర్‌ను ఎంపిక చేసుకునేదై ఉండాలి. అందుకు ఇప్పుడు వేసే అడుగు పదిలంగా వేయాలి. టీచర్లు, ఉన్నత చదువులు చదువుకున్న పెద్దల నుంచి సరైన సలహాలు, సూచలను తీసుకొని ముందుకు వెళ్లాలి. అన్ని కోణాల్లో ఆలోచించిన తర్వాతే భవిష్యత్తు నిర్ణయం తీసుకోవాలి. కోర్సు లేదా కెరియర్ ఎంపిక సరిగా ఉంటే దాదాపు సగం విజయం ఖాయమైనట్టే. అలాకాకుండా ఎంపీసీలో చేరిన ఆరు నెలల తర్వాత అయ్యో బైపీసీ తీసుకోవాల్సిందే అనుకోవడం వల్ల విలువైన ఏడాది సమయం వృథా కావడం తప్ప మరే ప్రయోజనమూ ఉండదు. ఇలా జరగకుండా ఉండాలంటే ఇంటర్‌లో ఉండే వివిధ గ్రూపులు, పాలిటెక్నిక్, ప్రత్యేక డిప్లొమాలు, ఒకేషనల్ విద్య, ఐటీఐ.. వంటి పదో తరగతి తర్వాత ఇంటర్‌లో ఎన్నుకోదగ్గ కోర్సుల వివరాలు ఇక్కడ మీ కోసం పొందుపరిచాం.. చదివి మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోండి..

## ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రభంజనం

**ప్రైవేట్ కళాశాలకు దీటుగా ప్రభుత్వ కళాశాల**

**విద్యార్థుల మార్కులు,**
**విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్ పెరుమాళ్ళ యాదయ్య**

నవ తెలంగాణ-సూర్యాపేట





ఇంటర్ ప్రధమ,ద్వితియ ఫలితాలలో పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ పెరుమాల్ల యాదయ్య మాట్లాడుతూ ఇంటర్ ఫలితాల్లో యమ్ ఎల్ టి లో సిహెచ్ హర్షిత్ 461 మార్కులు,ఎంపీసీ విభాగంలో ఇస్మాయిల్ జాన్ 421మార్కులు, బి భార్గవి 385 మార్కులు సాధించడం తో పాటు, బైపీసీ విభాగంలో కే అఖిల 385 మార్కులు సాధించినట్లు తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎలక్ట్రికల్ టెక్నీషియన్ (ఈ.టి)ఎన్ శంకరాచారి 978 మార్కులు, ఎంపీసీలో బి జ్యోతిర్మయి 930 మార్కులు, సిహెచ్ తేజస్వి 929 మార్కులు సాధించారని పేర్కొన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అధ్యాపక బృందాన్ని ఆయన అభినందించారు.



## ఇంటర్ ఫలితాల్లో జయ విద్యార్థుల జయకేతనం

**నవ తెలంగాణ-సూర్యాపేట**

ఇంటర్ ఫలితాలో జయ విద్యార్థులు ప్రభంజనం సృష్టించినట్లు జయ కళాశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్ల పద్మలు తెలిపారు. ఇంటర్ ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో కే యామిని 467 మార్కులు, సిహెచ్ హర్షిత శ్రీ, నక్షత్ర 466 మార్కులు సాధించడం తో పాటు 450 పైగా మార్కులను 31 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. బైపీసీ విభాగంలో జి రాహుల్ 410, కే యశ్వంత్ 409 టీ తరుణ్ 404 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో జి చందన 984, టి శ్రీ లక్ష్మి 976, బి హర్షిత, సాహితీ ప్రియా 974 మార్కులతో పాటు 950 కి పైగా 31 మంది విద్యార్థులు మార్కులు సాధించారని తెలిపారు. బైపిసి విభాగంలో ఎండి సమ్మరీన్ 966, ఎస్ వరప్రసాద్ 963 ,సాయి శివాని 958, గాయత్రి 950 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను అధ్యాపక బృందాన్ని వారు అభినందించారు.

# విద్యతోనే మంచి జీవితం

- విద్యాబోధనలో గుణాత్మక మార్పులు తెస్తున్నాం
- జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్



నవతెలంగాణ -సూర్యాపేట

విద్యతోనే ప్రగతని విద్యార్థులకు గుణాత్మకమైన విద్యానందించి జిల్లాలో మంచి ఫలితాలు సాధించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్ అన్నారు. నవ తెలంగాణ ఎడ్యుకేషన్ స్పెషల్ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో పదిలో ప్రత్యేక తరగతులు చేపట్టి నాణ్యమైన విద్యానందించడం తో పాటు పది పరీక్షలు పకడ్బందీగా చేపట్టంతో మంచి ఫలితాలు వచ్చాయని తెలిపారు. ప్రభుత్వ లక్ష్యం ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత పొందాలన్నదే లక్ష్యం కాగా ఆదిశగా ముందస్తు ప్రణాళికతో విద్యాబోధనలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యంగా మండల స్థాయి కమిటీలు, జిల్లా స్థాయి ప్రత్యేక అధికారులను నియమించి అన్ని పాఠశాలల్లో విద్యాబోధన విధానాన్ని మరింత మెరుగు పరిచనున్నామని చెప్పారు. జిల్లాలో అన్ని పాఠశాలలు, వసతి గృహాల్లో మెరుగైన సదుపాయాలు కల్పించడం జరిగిందని, పది ఉత్తీర్ణత విద్యార్థులు తొలి మెట్టు గా గుర్తు పెట్టుకోవాలని అన్నారు. జిల్లాలో 354 మంది విద్యార్థులు 10 /10 జి.పి.ఏ సాధించడం అంటే సాధారణ విషయం కాదని ప్రభుత్వ పాఠశాలలో మున్ముందు ఇదే తరహాలో ఉత్తీర్ణత శాతం సాధించాలంటే ఉపాధ్యాయులు సమిష్టి కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర స్థాయిలో జిల్లా 6 వ స్థానాల్లో నిలిచిందని మున్ముందు రోజుల్లో మొదటి స్థానంలో నిలిచేలా విద్యార్థులకు గుణాత్మక విద్యానందిం చాలని సూచించారు. జిల్లాలో విద్యార్థులకు మెరుగైన విద్య కోసం 480 కేంద్రాల్లో ఇన్నెక్షన్ చేయించాలని విద్యార్థులు మొదటి, రెండో స్థానాలకు చేరుకున్నారని వివరించారు. సూర్యాపేట డివిజన్ పరిధిలో పదవ తరగతి లో మంచి మార్కులు సాధించిన 193 మంది విద్యార్థులను ఆయన అభినందించారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ లో కూడా విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చి చదువులో రాణించడం హర్షణీయమని పేర్కొన్నారు. విద్యాతోనే విద్యార్థులు తమ భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.




# సృజన విద్యార్థుల విజయ భేరి

నవతెలంగాణ-సూర్యాపేట

పదవ తరగతి పరీక్ష ఫలితాలలో సృజన పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరిచారు. తొమ్మిది మంది విద్యార్థులు 10/10 జీపీఏ సాధించారని పాఠశాల యాజమాన్యం శ్రీనివాస రావు, రవికుమార్‌లు తెలిపారు. అదేవిధంగా 10/10 సాధించిన విద్యార్థులలో సాత్విక, అశ్విత్ రెడ్డి, వెంకటాదిత్య, రోహిత్ సాయి, విశాల్, లక్ష్య శ్రీజ, యశ్విత, శ్రీహర్షలు వున్నారని వివరించారు. ఐదుగురు విద్యార్థులు మానస, గణేష్, సాదియ, నిఖిల్, ముతహారాలు 9.8 సాధించారని తెలిపారు. పది మంది విద్యార్థులు 9.7 సాధించగా, పరిక్షకు హాజరైన 66 మంది విద్యార్థులు 100శృాతం ఉత్తీర్ణత సాధించారని ప్రశంసించారు. కాగా 43 మంది విద్యార్థులు 9 జిపిఎకు పైగా సాధించారని వారు తెలిపారు. ఇంతటి అద్భుతమైన ఫలితాలను సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అధ్యాపకులకు యాజమాన్యం శ్రీనివాస రావు, రవికుమార్ లు అభినందనలు తెలిపారు.



# ఉచితంగా , తక్కువ ఖర్చుతో ఉన్నత విద్యను అందిస్తున్న దేశం..!

విదేశీ విద్య అంటే ఖర్చుతో కూడుకున్నది. అయితే.. చాలా మందికి విదేశాల్లో చదువుకోవాలని ఉంటుంది. కానీ.. ఆర్థిక పరిస్థితి సహకరించదు. విదేశాల్లో చదువుకోవాలనుకునే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. అయితే.. విదేశాల్లో చదువుకోవాలనుకుంటున్న వారు తక్కువ ఖర్చు ఏ దేశంలో ఉంటుందో వెతుకుతుంటారు. అలాంటి వారి కోసం ఉచిత విద్యను అందించే దేశాల వివరాలు..

ప్రపంచ దృక్పథాన్ని అందించేక్రమంలో విదేశాల్లో చదువుకోవడం వర్క్/జాబ్ అవకాశాలను కూడా పెంచుతుంది. చాలా మంది విద్యార్థులు ఎదుర్కొంటున్న ప్రధాన ప్రతికూలత ఏమిటంటే.. విదేశాల్లో చదవాలంటే అయ్యే అధిక ఖర్చు. కానీ మీరు మీ డిగ్రీని ఒక ప్రధాన ప్రపంచ విశ్వవిద్యాలయం నుంచి తక్కువ లేదా ఖర్చు లేకుండా పొందగలిగితే అంతకు మించిన విజయం మరోటి ఉండదు. ప్రస్తుతం అనేక దేశాలు అంతర్జాతీయ విద్యార్థులకు ఉచిత లేదా తక్కువ ఖర్చుతో కూడిన విద్యను అందిస్తున్నాయి.

**అర్జెంటీనా :** అర్జెంటీనాలో 39 ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు జాతీయ, అంతర్జాతీయ అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు (యూనివర్శిటీ ఆఫ్ బ్యూనస్ ఎయిర్స్ ,నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ లా ప్లాటాతో సహా) ట్యూషన్ ఫీజు లేకుండా విద్యను అందిస్తున్నాయి. అయితే.. ఇక్కడ చాలా క్లాసులు స్పానిష్‌లో అందించ బడుతున్నాయని గుర్తుంచుకోండి. ఈ విద్యాలయాల్లో ప్రవేశం పొందాలంటే మీరు తప్పనిసరిగా స్పానిష్ భాషా సామర్థ్యాన్ని ప్రదర్శించాలి.

## నీట్‌లో ర్యాంకు రాకపోయినా..

# ఈ మెడికల్ కోర్సులు చేయొచ్చు..

నవతెలంగాణ-సూర్యాపేట

వైద్య రంగంలో కెరీర్ కోసం ప్రతి సంవత్సరం లక్షల మంది విద్యార్థులు నీట్ పరీక్షను నిర్వహిస్తారు. నీట్ లేకుండా కూడా వైద్యరంగంలో కెరీర్ చేయవచ్చని మీకు తెలుసా. ఇక్కడ అలాంటి కొన్ని కోర్సుల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

Medical Courses without NEET: వైద్య కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి 17 జూలై 2022న నీట్ పరీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ పరీక్షకు 18 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (NTA) త్వరలో NEET ఫలితాలను విడుదల చేసింది. నీట్ స్కోర్ ఆధారంగా, దేశంలోని టాప్ మెడికల్ కాలేజీలలో ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సులలో ప్రవేశాలు ఉంటాయి. అయితే వైద్య రంగంలో కెరీర్ ప్రారభించాలంటే నేషనల్ ఎలిజిబిలిటీ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్)లో ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుందని అనుకుంటారు. కానీ కొన్ని వైద్య సంబంధిత కోర్సును అభ్యసించాలనుకునే వారికి నీట్ అవసరం లేదని మీకు తెలుసా. నీట్ పరీక్షలో అర్హత సాధించకపోయినా వైద్య రంగంలో మంచి కెరీర్‌ను ప్రారంభించవచ్చు. మరి ఆ కోర్సులెంటో ఇప్పుడు చూద్దాం..

ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ లేదా మ్యాథ్స్ (PCB/PCM) సబ్జెక్టులతో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన వారు.. %చీజుజు% పరీక్ష లేకుండానే అనేక వైద్య కోర్సులలో కెరీర్‌ను మ్నెదలు పెట్టవచ్చు.



1. **బీఎస్సీ నర్సింగ్**

బీఎస్సీ నర్సింగ్ అనేది నాలుగు సంవత్సరాల గ్రాడ్యుయేషన్ స్థాయి కోర్సు, దీని తర్వాత అభ్యర్థులు స్టాఫ్ నర్స్, రిజిస్టర్డ్ నర్స్ (RN), నర్స్ టీచర్, మెడికల్ కోడర్ వంటి పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. నర్సింగ్‌కు నీట్ తప్పనిసరి కానప్పటికీ, ఇప్పుడు చాలా రాష్ట్రాల్లో, బీఎస్సీ నర్సింగ్ ప్రవేశాలు నీట్ స్కోర్‌ల ద్వారా జరుగుతున్నాయి. ఈ కోర్సు తర్వాత, అభ్యర్థులు సంవత్సరానికి రూ. 3 లక్షల నుండి రూ. 8 లక్షల వరకు జీతం పొందవచ్చు.




2. **బీఎస్సీ న్యూట్రిషన్ అండ్ డైటీషియన్ / హ్యూమన్ న్యూట్రిషన్ / ఫుడ్ టెక్నాలజీ**

ఈ కోర్సులు మూడు నుండి నాలుగు సంవత్సరాల వ్యవధిలో ఉంటాయి. దీన్ని పూర్తి చేసిన తర్వాత న్యూట్రినిస్ట్, ఫుడ్ టెక్నాలజిస్ట్, రీసెర్చ్ పోస్టుల్లో ఉద్యోగాలు పొందవచ్చు. మీరు సంవత్సరానికి రూ. 5 లక్షల వరకు ప్యాకేజీని పొందవచ్చు.

3. **బీఎస్సీ బయోటెక్నాలజీ**

ఇంటర్ తర్వాత, మీరు నీట్ అర్హత లేకుండా వైద్య రంగంలో కెరీర్ చేయాలనుకుంటే, బీఎస్సీ బయోటెక్నాలజీ మంచి ఎంపిక. ఈ కోర్సు చేయడానికి, మీరు వార్షిక రుసుము కింద రూ. 35,000 నుండి 100,000 వరకు డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. ఈ కోర్సు మూడు, నాలుగేళ్లలో పూర్తవుతుంది. ఈ కోర్సు చేసిన తర్వాత, బయోటెక్నాలజిస్ట్ పోస్ట్‌లో ఉద్యోగం పొందవచ్చు, రూ. 5 లక్షల నుండి రూ. 9 లక్షల వరకు వార్షిక ప్యాకేజీని అందుకోవచ్చు.

4. **బీఎస్సీ అగ్రికల్చర్ సైన్స్**

బీఎస్సీ అగ్రికల్చర్ అనేది 4 సంవత్సరాల అండర్ గ్రాడ్యుయేట్ బ్యాచిలర్ డిగ్రీ కోర్సు. ఈ కోర్సులో ప్రవేశానికి అనేక కళాశాలలు ప్రవేశ పరీక్షలను కూడా నిర్వహిస్తాయి. మీరు ఏదైనా ప్రభుత్వ కళాశాల, విశ్వవిద్యాలయం నుండి బీఎస్సీ అగ్రికల్చర్ చేయాలనుకుంటే, వార్షిక రుసుము కింద 7 వేల నుండి 15 వేల రూపాయల వరకు డిపాజిట్ చేయాలి. ఫీజు సంవత్సరానికి 20 వేల రూపాయల నుండి 80 వేల రూపాయల వరకు ఉంటుంది. ఈ కోర్సు తర్వాత, మీరు అగ్రోనమిస్ట్, అగ్రికల్చర్ సైంటిస్ట్, అగ్రిబిజినెస్ వంటి స్థానాల్లో పని చేయవచ్చు. ఈ కోర్సు తర్వాత ప్రతి సంవత్సరం రూ.5 లక్షల నుంచి రూ.9 లక్షల వరకు సంపాదించవచ్చు.







# పదిలో హైదరాబాద్ కాకతీయ హైస్కూల్ విద్యార్థుల విజయకేతనం

నవతెలంగాణ-సూర్యాపేట

10వ తరగతి ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని కుడకుడా రోడ్‌లో గల బాలాజీ నగర్‌లో ఉన్న హైదరాబాద్ కాకతీయ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు విజయ కేతనం సృష్టించారు. పాఠశాలకు చెందిన ఏ దీదీపియ, డి లోకేష్ చంద్రలు 10/10 జిపిఏ సాధించినట్లు పాఠశాల నిర్వాహకులు తెలిపారు. అంతే కాకుండా పాఠశాలకు చెందిన పది మంది విద్యార్థులు 9.8, 9.7, 9.5, 9.3, 9.2, 9.0 జిపిఏ సాధించగా తొమ్మిది మంది విద్యార్థులు 8.8 జిపిఏ, ఏడుగురు విద్యార్థులు 7 జిపిఏ పైన సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సహకరించిన ఉపాధ్యాయులను వారు అభినందించారు.









## డాక్టరేట్‌కు దరఖాస్తుల ఆహ్వానం

**నవతెలంగాణ-మిర్యాలగూడ**

వివిధ రంగాల్లో అనేక సంవత్సరాలుగా సేవలందిస్తున్న వ్యక్తులు డాక్టరేట్ కు ధరఖాస్తు చేసుకోవాలని గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ సెలక్షన్ కమిటీ డైరెక్టర్ డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమాజంలో వివిధ రంగాలైన విద్య,వైద్యం,సామాజిక సేవా, పత్రిక రంగం, కరాటే, మార్షల్ ఆర్ట్స్, ఇన్నోవేషన్, సైన్స్ , టెక్నాలజీ, న్యాయశాస్త్రం, యోగ, గేమ్స్ , స్పోర్ట్స్, మ్యూజిక్, నృత్యం, కలలు, చిత్రలేఖనం, సైకాలజీ, సోషియోలాజీ, వివిధ రంగాల్లో నిష్ణాతులు అందరూ దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు అని తెలిపారు. కనీసం వారి వారి రంగాల్లో 5-10 సంవత్సరాలకు పైబడి సేవలందిస్తూ ఉన్న వారు తమ ప్రొఫైల్, బయోడేటాను ఈ నెల జూన్ 25వ తేది వరకు సెల్: 81420 54111 వాట్సప్ నెంబర్‌కు వివరాలు పంపించాలని కోరారు. త్వరలో న్యూఢిల్లీలో జరిగే యూనివర్సిటీ స్నాతకోత్సవం కార్యక్రమంలో ప్రముఖుల చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాలు ప్రధాన చేయనున్నట్లు తెలిపారు .

## నేడు చివరి మండల సర్వసభ్య సమావేశం

**నవతెలంగాణ-పెద్దవూర**

నల్గొండ జిల్లా పెద్దవూర మండలం చివరి సర్వసభ్య సమావేశం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి అధ్యక్షతన చివరి మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు నూతన ఎంపీడీఓ ఉపేందర్ రెడ్డి శుక్రవారం తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు సమావేశం ప్రారంభం అవుతుందని ఈ కార్యక్రమానికి మండలంలో మండల ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు, మండలం స్థాయి అధికారులు హాజరు కావాలని అదేవిధంగా వివిధ శాఖల మండల అధికారులు తప్పనిసరిగా తమ పూర్తి నివేదికలతో మండల సర్వసభ్య సమావేశానికి హాజరు కావాలని తెలిపారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈ సమావేశం జరిగేవని ఈసారి ఇదే చివరి సమావేశం కావడంతో ఎంపీటీసీలు హాజరు కావాలని పేర్కొన్నారు.

### ప్రభుత్వ జీతం పొందే ..

## ప్రతి ఉద్యోగీ ప్రజల కోసమే పనిచేయాలి

- డాక్టర్లు, సిబ్బంది ప్రజల కోసం పనిచేయాలి
- వారంలో మార్పు కనిపించాలి
- పనిచేయని వారు స్వచ్ఛందంగా వెళ్లిపోవాలి
- కలెక్టర్ సి.నారాయణరెడ్డి

**నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్**



ప్రభుత్వ జీతం పొందుతూ పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి ప్రజల కోసమే పనిచేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి వైద్యులు,అధికారులు, హెచ్‌ఓడీలు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, కళాశాల ప్రిన్సిపాల్ లతో సమావేశమయ్యారు. తాను జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని సందర్శించడం జరిగిందని, ఆసుపత్రి ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి లో అనేక మార్పులు రావాల్సి ఉందని అన్నారు. వారం రోజుల్లో ఆసుపత్రిలోని ఆయా డిపార్ట్మెంట్ల వారిగా సమీక్ష నిర్వహిస్తానని, ఇందుకు హెచ్‌ఓడీలు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని చెప్పారు. అధికారులు, సిబ్బంది, డాక్టర్లు సమయపాలన పాటించాలని, శానిటేషన్ ను మెరుగుపరచాలని సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిరోజు రెండు గంటలు, తాను ప్రతివారం జిల్లా ఆస్పత్రి పై సమీక్షిస్తామని తెలిపారు. ప్రతిరోజు ఒక జిల్లా అధికారి జిల్లా ఆస్పత్రికి వచ్చే ఏర్పాటు చేసి అందరి హాజరును పర్యవేక్షిస్తామన్నారు. తక్షణ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామన్నారు.. ముఖ్యంగా తాగునీరు, విద్యుత్ వంటి సదుపాయాలకు ఎక్కడైనా కొరత ఉన్నట్లయితే వెంటనే ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచాలని, కిందిస్థాయి సిబ్బంది ప్రవర్తనలో మార్పు రావాలని అన్నారు. రోగులు, వారి సహాయకుల నుండి ఎవరైనా డబ్బులు అడిగితే జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. డ్యూటీ డాక్టర్లు డ్యూటీ టైం లో ఆసుపత్రిలోనే ఉండాలన్నారు. హెచ్ ఓ డి ల నియంత్రణలోనే అందరూ పని చేయాలన్నారు. జిల్లా ఆసుపత్రి అన్ని విభాగాలు, హెచ్‌ఓడీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు.. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసే కంట్రోల్ రూమ్ ద్వారా ప్రతిరోజు నిరంతర పరిరక్షణ ఉంటుందని తెలిపారు.

**అత్యవసర మందులను ఏర్పాటు చేస్తాం**

ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవాలని, వారంలో అన్ని వార్డుల్లో మరమ్మతులు పూర్తి కావాలని ఆదేశించారు. మున్సిపల్ ద్వారా ప్రతిరోజు ఆసుపత్రిలో చెత్తను తీసివేసే ఏర్పాటు చేయడమే కాకుండా ప్రతిరోజు తాగునీరు ఆసుపత్రికి వచ్చేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యుత్ శాఖ ద్వారా సక్రమంగా విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, శానిటేషన్, భోజనం కాంట్రాక్టర్లు తప్పు చేస్తే జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. వచ్చే బుధవారం సమీక్ష నాటికి ఆస్పత్రిలో పూర్తిస్థాయిలో మార్పు కనిపించాలన్నారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర మాట్లాడారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ నిత్యానంద్, డీసీహెచ్‌ఎస్ మాత్యు, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ రాజకుమారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కళ్యాణ్ చక్రవర్తి, టిఎస్ ఎంఐడీసీ, విద్యుత్తు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఆయా హెచ్‌ఓడీలు, స్టాఫ్ నర్స్, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రింగ్ రోడ్డు పేరిట దగా రోడ్డు

- అనుచరులకు దోచి పెట్టే అందుకే ప్లాన్ 3
- ఉప సమహరించుకోకుంటే యుద్ధమే
- నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి
- ప్రజాభిప్రాయ సేకరణ ఏది?
- చట్టంలోని నిబంధనలు కనిపించడం లేదా?
- సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎండి. సలీం సూటి ప్రశ్న

**నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్**



నల్లగొండ రింగ్‌రోడ్డు భూబాధితులకు న్యాయం చేసే వరకు విశ్రమించేది లేదని నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నల్లగొండ రింగ్ రోడ్ బాధిత కుటుంబాల వారు కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ నారాయణ రెడ్డి కలుసుకొని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ తాము స్వయంగా స్థల పరిశీలన జరిపి ప్రభుత్వం తోనూ ఇండ్లు, ప్లాట్లు కోల్పోతున్న బాధితులతోను మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కంచర్ల భూపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇది రింగ్ రోడ్డు కాదు దొంగ రోడ్డు అని తమ అనుచరులకు దోచి పెట్టడానికి మంత్రి నాటకం ఆడుతున్నారని ఆరోపించారు. దాదాపు 3000 కుటుంబాలను తాము కష్టపడి చమటోడ్చి సంపాదించుకున్న ప్లాట్లు, ఇండ్లు, నష్టపోతున్నా పట్టించు కోకుండా అధికారం ఉందనే అహంకారంతో మొండివైఖరి ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. బాధితుల గోడు పట్టించుకోవట్లేదని, అందరికి ఆమోద యోగ్యమైన ప్లాన్ 1,2, వదిలేసి తమ అనుచరుల లబ్ది కోసం ప్లాన్ 3 ఎంచుకున్నారని ఆరోపించారు. తక్షణం ప్లాన్ 3 ఉప సంహరించుకోవాలని, లేకుంటే బాధితుల తరుపున తాము పోరాడుతామని హెచ్చరించారు. ప్లాన్ మార్చుకునేందుకు పక్షం రోజుల సమయం ఇస్తున్నామని, ఈలోగా ప్లాన్ 3 ఉత్తర్వులను ఉపసంహరించు కోకుంటే ఎంతమంది బాధితులున్నారో వారందరి తో కలిసి పాదయాత్ర చేస్తామని, ఆ తర్వాత ఉత్తర్వులు రద్దు చేసేవరకు దశల వారీ గా ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

**ప్రజాభిప్రాయ సేకరణ ఏది?**
**చట్టంలోని నిబంధనలు కనిపించడం లేదా?**
**సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎండి. సలీం సూటి ప్రశ్న**

ఏదైనా రోడ్డు, ప్రాజెక్టు, ఇతర నిర్మాణాలు ఏవైనా చేపట్టేటప్పుడు భూ సేకరణ చట్టం 2013 ప్రకారం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలి... లబ్ధిదారులకు నోటీసులు ఇవ్వాలి... ఇవి జరిపి పునరావాసం కల్పించిన తర్వాతే ప్రభుత్వం భూమిని తీసుకోవాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎండి. సలీం అన్నారు. కానీ అలా కాకుండానే, చట్టంలోని నిబంధనలు గాలికి వదిలేసి కబ్జాదారులు భూమిని కబ్జా చేసినట్లు రాత్రికి రాత్రే ప్లాట్లలో రాళ్లను పాతరని ఆరోపించారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. బాధితులకు అండగా ఉంటామని, వారికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఆప్షన్1 ఎంచుకోవాలని డిమాండ్ చేశారు. ఆప్షన్ 3 ద్వారా 27 80 ప్లాట్లు, సుమారు 200 మంది ఇండ్లు కోల్పోతున్నారని ఆవేదన చెందారు. ప్రజలకు నష్టం చేకూర్చే పని తలపెట్ట వద్దన్నారు. ఇప్పటికైనా పాలకవర్గం, జిల్లా కలెక్టర్ అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలని లాభనష్టాలను బేరీజు వేసుకొని ముందుకు వెళ్లాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రెగట్టే మల్లిఖార్జున రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, కాంచనపల్లి రవీందర్ రావు, జమాల్ ఖాద్రి, కౌన్సిలర్ మారగోని గణేష్, మెరుగు గోపి, షంశుద్దీన్, గంజి రాజేందర్, వజ్జే శ్రీనివాస్, దొడ్డి రమేష్, సైదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో నకిరేకల్‌లో ఉద్దీపన పాఠశాల ప్రారంభం

- ఎమ్మెల్యే వేముల వీరేశం



**నవతెలంగాణ-నకిరేకల్**

2024 - 25 విద్యా సంవత్సరం నుండి నకిరేకల్ పట్టణంలో ఉద్దీపన పాఠశాలను ప్రారంభించనున్నట్లు స్థానిక ఎమ్మెల్యే, ఉద్దీపన ఫౌండేషన్ చైర్మన్ వేముల వీరేశం పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక వాసవి కళాశాల ఆవరణలో ఉద్దీపన బ్రోచర్‌ను రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ ఫ్యాకల్టీ డాక్టర్ ఆర్ మంగారెడ్డి తో కలిసి బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీ నుండి 5వ తరగతి వరకు ఆంగ్ల మాధ్యమంలో ఉచితంగా బోధన అందిస్తామన్నారు. తరగతికి 25 విద్యార్థుల చొప్పున అడ్మిషన్లు తీసుకుంటామని తెలిపారు. ఉద్దీపన ఆధ్వర్యంలో గుణాత్మక విద్యను అందిస్తామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉద్దీపన ఫౌండేషన్ ద్వారా గత పది సంవత్సరాల నుండి ప్రజాసేవ కార్యక్రమాలు చేస్తూ ప్రభుత్వ పాఠశాలలకు చేయూతనందిస్తున్నామన్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్యను అందించడమే తన లక్ష్యమని ఎవరు కూడా ఇబ్బంది పడవద్దు అన్న సంకల్పంతో ఉద్దీపనను స్థాపించామని ఆయన పేర్కొన్నారు. ఈ పాఠశాల ప్రముఖ విద్యావేత్త లింగ్విస్ట్ డాక్టర్ కేఎస్ ఆనంద్ ఆధ్వర్యంలో నడుస్తుందని ఆయన తెలిపారు.

### నెంబర్ ప్లేట్లు లేకుండా ..

## వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

- నెంబర్ ప్లేట్‌లు లేని 551 వాహనాలపై కేసులు నమోదు
- ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నవతెలంగాణ-నల్లగొండ**



జిల్లాలో వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకుండా నడపవద్దని, ప్రతి రోజూ జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తూ ట్రాఫిక్ నిబంధనల విరుద్ధంగా వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేయబడుతాయని ఎస్పీ శరత్ చంద్ర పవార్ శుక్రవారం తెలిపారు. జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 551 వాహనాలను పట్టుబడి చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో చాలా మంది వాహనదారులు తమ వాహనాలకు నెంబర్ ప్లేట్స్ లేకుండా వాహనాలపై ప్రయాణిస్తున్నారని ఇకనైనా తమ వాహనాలకు నెంబర్ ప్లేట్స్ ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఉండాలన్నారు. కొంత మంది నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాల నడుపుతూ అనేక నేరాలకు, దొంగతనాలకు పాల్పడుతున్నారని అన్నారు. అలాగే ప్రతి వాహనానికి నంబర్ స్పష్టంగా కనిపించే విధంగా నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేసుకోవాలని లేని యెడల U/S 80 (A) 177 ఎంవీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలి



**నవతెలంగాణ-మిర్యాలగూడ**

రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని దామరచర్ల సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మాలోతు వినోద్ నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం దామరచర్ల మండలకేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి నేటికీ 200 రోజులు పూర్తి కావస్తున్న 2023 24 విద్యా సంవత్సరానికి స్కూల్స్ ఓపెన్ చేసి నెల రోజులు గడుస్తున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం చాలా బాధాకరమన్నారు. రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల పేద ప్రజల పిల్లల భవిష్యత్తును అభివృద్ధి చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వసతులను కల్పించడంలో పాఠ్య పుస్తకాలు దుస్తులు నోట్ బుక్స్ ఇప్పటివరకు ఎక్కడ పూర్తిస్థాయిలో అందజేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అదేవిధంగా రాష్ట్రంలో ప్రయివేటు స్కూల్లో యాజమాన్యం లక్షల ఫీజులు రూపాయలు పిల్లల తల్లిదండ్రుల నుంచి వసూలు చేస్తున్నారు. కానీ అధికారులు మాత్రం ఇవన్నీ తెలిసిన పట్టించుకోవడం లేదు అదే విధంగా ప్రయివేటు స్కూళ్లలో కార్పొరేట్ స్కూల్లో నోట్ బుక్స్ యూనిఫామ్స్ అమ్ముతున్న అధికారులు చోద్యం చూస్తున్నారు. పై సమస్యలను పరిష్కరింపబడాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని నియమించి పై సమస్యలను వెంటనే పరిష్కారం చేసి, ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాపా నాయక్, దయానంద్, కోటిరెడ్డి,బాల సైదులు, శ్రీను, గోపి, వెంకటరెడ్డి, సుభాని తదితరులు పాల్గొన్నారు.

## అద్దె భవనంలో గ్రామపంచాయతీ కార్యాలయం

**నవతెలంగాణ-కేతపల్లి**

మండలంలోని గుడివాడ గ్రామపంచాయతీ కార్యాలయంను నేటి నుంచి ప్రైవేట్ అద్దె భవనంలో నిర్వహించనున్నామని కేతపల్లి మండల అభివృద్ధి అధికారి బి శ్రీనివాసరావు చెప్పారు. గుడివాడ గ్రామ పంచాయతీ కార్యాలయం పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో ఆ భవనంలో కార్యక్రమాలు నిర్వహణకు అనుకూలంగా లేకపోవడంతో ప్రైవేట్ అద్దె భవనంలోకి మార్చబడిందని చెప్పారు. నేటి నుంచి గ్రామపంచాయతీ కార్యాలయం నిర్వహణ ప్రైవేట్ అద్దె భవనంలోనే కొనసాగుతుందని చెప్పారు.

## తెలంగాణ సమాజాన్ని చైతన్యపరిచిన ఘనత ఆచార్య జయశంకర్ ది

- రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి

**నవతెలంగాణ-నార్కట్‌పల్లి**

తెలంగాణ సమాజాన్ని చైతన్యపరిచిన ఘనత ఆచార్య జయశంకర్ ది. అని మహాత్మా గాంధీ యూనివర్సి టి రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి పేర్కొన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ వర్ధంతి సందర్భంగా. శుక్రవారం ఎంజి యూనివర్సిటీలో ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు ఆయనకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణ సాధనలో జయశంకర్ సార్ చొరవ , దర్శినికతను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ మద్దిలేటి , ఓ ఎస్ డి ఆచార్య కొప్పుల అంజిరెడ్డి ప్రిన్సిపాల్ డా ప్రేమ్సాగర్ డా మారం వెంకటరమణారెడ్డి, స్పోర్ట్స్ బోర్డ్ డైరెక్టర్ డా హరీష్ కుమార్ ,యోగ గురువు శంకరయ్య, డా నీలకంఠం శేఖర్ తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్య ప్రయోజనాలు

- డీఎంహెచ్‌ఓ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి

**నవతెలంగాణ-చండూరు**

యోగా తోనే శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోనాలు సాధ్యం అని నల్గొండ డీఎంహెచ్‌ఓ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. శుక్రవారం పదో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా స్థానిక జెడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాల లో నల్గొండ డీఎం హెచ్ ఓ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి తో కలిసి చండూరు మండల పీహెచ్‌సీ అధికారులు మండల ఆరోగ్యశాఖ స్టాఫ్ నర్సులు వారి ఆధ్వర్యంలో యోగాడ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శారీరక వ్యాయామం చేయాలన్నారు. మాదగోని నాగార్జున యోగాసనాలు చేయించారు. ఈ కార్యక్రమంలో సోమ నరసింహ గుప్తా, కాసాల జనార్దన్ రెడ్డి, ముదిగొండ ఆంజనేయులు, పందుల సత్యం గౌడ్ , హై స్కూల్ వాకర్స్ ,ఆరోగ్యాభిలాషులు, ఆశా కార్యకర్తలు,కరాటే మాస్టర్ కారింగ్ రవి, టైక్వాండో మాస్టర్ నాగిళ్ల రమేష్, విద్యార్థులు విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తులకు మళ్లీ అవకాశం కల్పించాలి

**నవతెలంగాణ-చిట్యాలటౌన్**

అభయ హస్తం ప్రజా పాలనలో మహాలక్ష్మి , రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకముల కోసం దరఖాస్తులు స్వీకరించినప్పటికీ ఇంకా అనేకమంది పేదలు దరఖాస్తులు చేసుకోలేదని, మళ్లీ అవకాశం కల్పించాలని బీజేపీ జిల్లా నాయకులు చికిలంమెట్ల అశోక్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. . రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి పేదలకు అభయహస్తం ప్రజాపాలన దరఖాస్తులు మళ్లీ తీసుకునే అవకాశం కల్పించాలని పేర్కొన్నారు.



## రైస్ మిల్లులను తనిఖీ చేసిన పర్యావరణశాఖ అధికారులు

**నవతెలంగాణ-మిర్యాలగూడ**

మిర్యాలగూడ మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలోని పలు రైస్ మిల్లులను పర్యావరణ శాఖ అధికారులు శుక్రవారం తనిఖీ చేశారు. ఇటీవల గ్రామానికి చెందిన గువ్వల సైదులు అనే వ్యక్తి తమ గ్రామ పరిధిలో ఏర్పాటు చేసిన 28 రైస్ మిల్లుల కారణంగా గాలి, నీటి కాలుష్యం ఏర్పడుతుండడంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఎస్‌హెచ్‌ఆర్‌సీకి ఫిర్యాదు చేయడంతో కమీషన్ ఆదేశాల మేరకు పర్యావరణ శాస్త్రవేత్తలు పురుషోత్తంరెడ్డి, రామకృష్ణ, ఇంజనీర్లు శంకర్, సజీనాబేగంలు గ్రామంలోని పలు రైస్ మిల్లుల్లో తనిఖీ చేపట్టి వివరాలు సేకరించారు. తనిఖీలో చేపట్టిన వివరాలను ఎస్‌హెచ్‌ఆర్‌సీకి నివేదిక అందించనున్నట్లు అధికారులు తెలిపారు.

## అనుమతుల్లేని పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

- ఎస్‌ఎఫ్‌ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మూడవత్ జగన్ కుర్ర సైదా నాయక్

**నవతెలంగాణ-మిర్యాలగూడ**




అనుమతులేని పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ అధ్యక్ష మూడవ జగన్, కుర్ర సైదా నాయక్‌లు డిమాండ్ చేశారు. డివిజన్ కమిటీ ఎస్‌ఎఫ్‌ఐ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ఇష్టానుసారంగా కనీసం అనుమతులు లేకుండా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో విచ్చలవిడిగా పుట్టగొడుగుల పుట్టుక వస్తున్నాయని ఆరోపించారు. సీబీఎస్ఈ కరికులం, ఇంటర్నేషనల్ పేరుతో కనీసం అనుమతులు లేకుండా హోల్డింగ్స్ పెడుతూ ప్రచారాలు చేస్తు, అడ్మిషన్లు చేస్తున్నా విద్యాశాఖ అధికారి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. తల్లిదండ్రులను మోసం చేస్తూ అడ్మిషన్లు చేస్తున్న పరిస్థితి నెలకొందన్నారు. కనీసం పాఠశాలలో ఫైర్ సేఫ్టీ లేకుండా పాఠశాలలు నడుపుతున్నారని ఆరోపించారు. అనుమతి లేకుండా ప్రారంభించిన పాఠశాలపై చర్యలు తీసుకొని, పాఠశాల యాజమాన్యాలపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రవేట్ పాఠశాలలో విద్యా హక్కు చట్టం ప్రకారం పేద విద్యార్థులకు 25% ఉచిత విద్య అందించాలని అన్నారు లేనియెడల భవిష్యత్తులో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న తరుణ్ సిపాయి శివ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

**నవతెలంగాణ-నాంపల్లి**



మండలంలోని కేతపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన పెరికేటి బ్రదర్స్ పెరికేటి రమేష్, పెరికేటి సురేష్, పెరికేటి జగన్, పెరికేటి మహేష్ తమ సొంత ఖర్చులతో ఒకటో తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీచేశారు. భవిష్యత్తులో విద్యార్థులకు చదువుకు సంబంధించి ఎలాంటి అవసరాలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని టీచర్లను కోరారు. విద్యార్థులు ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో కూడా విద్య ఉందని, ఆంగ్ల భాష పై పట్టు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని టీచర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మహిత, టీచర్ విజయలక్ష్మి, మరియు గ్రామ ప్రజలు రాజబోయిన యాదయ్య, ఎడ్ల గిరి కృష్ణ, వడ్లకొండ ప్రవీణ్ యాదవ్, పగిళ్ల కృష్ణయ్య, పల్లెటి అంజనేయులు, వంపు స్వామి దాసు, దండిగ లింగయ్య, చేపూరి శ్రీను పాల్గొన్నారు.

## ఉపాధిహామీ కూలీలతో యోగా

**నవతెలంగాణ-చిట్యాలటౌన్**

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని అమృత్ సరోవర్ ట్యాంక్ వద్ద శుక్రవారం ఉపాధి హామీ కూలీలతో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి టి నాగిరెడ్డి , జెడ్పి డిప్యూటీ సీఈఓ శ్రీనివాస రావు, నల్లగొండ క్లస్టర్ ఏపీడి లక్ష్మి నరసింహ రావు, చిట్యాల ఎంపీడీవో జయలక్ష్మి, ఏపీవో లు, టిఏలు, ఎఫ్ఏలు యోగా చేయించారు. దైనందిన జీవితంలో యోగా ప్రాధాన్యత, అవశ్యకతను వివరించారు.

## కోర్టు సముదాయంలో యోగా దినోత్సవం

**నవతెలంగాణ-మిర్యాలగూడ**

మిర్యాలగూడ కోర్టు సముదాయంలో అంతర్జాతీయ యోగ దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. యోగ గురువులు నాగేందర్, గురునాథరెడ్డి న్యాయమూర్తులు, న్యాయవాదులు, సిబ్బందిచే యోగాసనాలు చేయించారు. కార్యక్రమంలో ఐదో అదనపు జిల్లా జడ్జి జి.వేణు, ఎ. సుజయ్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వర్ణలత, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి అపూర్వ రవళి, బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.రామకృష్ణారెడ్డి, వి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్

**నవతెలంగాణ-చండూరు**

కొందరు పేకాట ఆడుతున్న క్రమంలో పోలీసులకు పట్టుబడిన సంఘటన శుక్రవారం మండలములోని బంగారుగడ్డ గ్రామంలోఓ రైతు వ్యవసాయ భూమి వద్ద చోటుచేసుకుంది. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ మండలంలోని బంగారుగడ్డ గ్రామంలో రైతు భూమి వ్యవసాయం వద్ద పేకాట ఆడుతున్న క్రమంలో సమాచారం తెలుసుకున్న తమ పోలీస్ సిబ్బంది వారిని అరెస్ట్ చేసి వారి నుండి 52 పేక ముక్కలు, రూ.2980 నగదు, 06 సెల్ ఫోన్లు 8 బైకులు, సీజ్ చేసుకొని 8 మంది వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ఆదర్శ ఉన్నత పాఠశాలలో డీఈఓ తనిఖీ



**నవతెలంగాణ-నాగారం**

మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలోని ఆదర్శ ఉన్నత పాఠశాలను శుక్రవారం డీఈఓ అశోక్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరగతి గదులను, మధ్యాహ్న భోజన నాణ్యతలను పరిశీలించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య దొరుకుతుందని పిల్లలను ప్రతి ఒక్క తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని కోరారు. పిల్లలకు కావలసిన తగు మౌలిక వసతులను ఏర్పాటు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కుంట రమేష్ ఉపాధ్యాయులు యాకమల్లు రాజేందర్ శ్రీనివాస్ వనిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి

**నవతెలంగాణ-చిలుకూరు**



రైతులు తమ పంట పొలాలలో మట్టిని సేకరించి భూసార పరీక్షలను చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్రీధర్ అన్నారు. శుక్రవారం మండలంలోని నారాయణపురం గ్రామంలో రైతుల పంట పొలాల మట్టి నమూనాలను సేకరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ పంట పొలాలలో మట్టి నమూనాలను ఇచ్చి భూసార పరీక్షలను చేయించుకొని తమ పొలాలలో ఎలాంటి ఎరువులను ఎంత మోతాదులో వాడాలో తెలుసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఏవో చంద్రశేఖర్ రైతులు నాగిరెడ్డి సత్యనారాయణ రమేష్ రవి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో అధ్వానంగా మరుగుదొడ్లు



- చెత్తకుప్పల్లో మునిగిపోయిన వైనం
- తాగునీటికి తీవ్ర ఇబ్బందులు
- నిరుపయోగంగా వాటర్ ట్యాంక్, మరుగుదొడ్లు

**నవతెలంగాణ-చివ్వెంల**

మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు తిష్ట వేశాయి. కనీస సౌకర్యాలు కొరవడి మరుగుదొడ్లు అధ్వానంగా మారాయి. తాగునీటి సౌకర్యం ఉన్నప్పటికీ పైపులు నీటి సంపుల నిర్వహణ సరిగా లేకపోవడంతో నీరంతా వృధాగా పోతుంది. దాంతో విద్యార్థులు మంచినీటి కోసం ఇంటికి వెళ్లాల్సి వస్తోంది.

**నిరుపయోగంగా మరుగుదొడ్లు**

ప్రభుత్వ పాఠశాలల్లో లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన మరుగుదొడ్లు వినియోగంలో లేకపోవడంతో పాఠశాలలకు వచ్చిన విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాల కాంప్లెక్స్ పరిసరాల్లో పారిశుధ్య నిర్వహణ అధ్వానంగా తయారయింది. నెలల తరబడి చెత్త తరలించకపోవడంతో దుర్వాసన వెలువడుతోందని పలువురు విద్యార్థులు వాపోతున్నారు. చీకటిపడితే అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతోందని చెబుతున్నారు. పాఠశాలల అభివృద్ధికి స్థానిక ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవడంలేదని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

**వసతులలేమితో ఇబ్బందులు**

ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సదుపాయాలు కరువయ్యాయి. పలుచోట్ల తాగునీటి సమస్య వేధిస్తుండగా, మరికొన్ని చోట్ల మరుగుదొడ్ల కొరతతో విద్యార్థులు సతమతమవుతున్నారు. ఉదయం పాఠశాలకు వస్తే.. తిరిగి సాయంత్రం ఇంటికి వెళ్లిన తర్వాతనే మల, మూత్ర విసర్జన చేయాల్సిన దుస్థితి నెలకొంది. కొన్ని ప్రాంతాల్లో టాయిలెట్ల నిర్వహణ బాగానే ఉన్నప్పటికీ మరికొన్ని చోట్ల నిర్వహణ సరిగ్గా లేక మరుగుదొడ్లు నిరుపయోగంగా మారాయి. దీంతో మల, మూత్ర విసర్జనకు అబ్బాయిలు దూర ప్రాంతాలకు వెళ్తుండగా, అమ్మాయిలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత సంవత్సరం తమ పాఠశాలలో 200 మంది విద్యార్థులకు ఒకే టాయిలెట్ ఉందంటూ చందుపట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు.

**చందుపట్ల ప్రభుత్వ పాఠశాలల్లో..**

చందుపట్ల ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో పరిస్థితి దారుణంగా ఉంది. పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థులు ఇంటర్వెల్, మధ్యాహ్న భోజన విరామ సమయంలో మూత్ర విసర్జన చేసేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరుగుదొడ్లు మొత్తం పెచ్చులు ఊడిపోయి లోపలికి వెళ్లకుండా ఉండడంతో విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాటిల్లోనుంచి పాములు, తేళ్లు ఇతర కీటకాలు వస్తున్నాయని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**మురికికూపంగా మంచినీటి ట్యాంక్**

చందుపట్లలో ఉన్నత, ప్రాథమిక పాఠశాల ఒకే దగ్గర ఉండడంతో రెండింటికి కలిపి ట్యాంక్ ఉండడంతో విద్యార్థులు నీళ్లు తాగడానికి మధ్యాహ్నం ప్లేట్లు కడుక్కోవడానికి ఇబ్బందిగా ఉంది. మరి ముఖ్యంగా ట్యాంక్ లీకవడంతో గుంతగా ఏర్పడి చెత్త చెదారంతో నిండి దుర్వాసన వస్తోంది. గ్రామ పంచాయతీ అధికారులు పట్టించుకోకుండా వదిలేశారు.

**మధ్యాహ్న భోజనం బాగుండట్లేదు: విద్యార్థి తండ్రి సైదులు**



పాఠశాలలో మరుగుదొడ్ల నిర్వహణ సరిగా లేదు. మూత్రం, మరుగుదొడ్డి వస్తే విద్యార్థులు ఇంటికి వెళ్లాల్సి వస్తుంది. మంచినీటికి తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. మధ్యాహ్నం భోజనం మంచిగా ఉండడం లేదు. అన్నం మొత్తం ముక్కిపోయిన వాసన వస్తోంది. నాణ్యమైన బియ్యం వండి పిల్లలకు పెట్టాలి. వంట కార్మికులను ప్రశ్నిస్తే పాత బియ్యం ఇచ్చారు. అవే వండుతున్నామని చెబుతున్నారు.

**మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్నాం: బచ్చలకూరి రామ్ చరణ్(విద్యార్థి)**

చందుపట్ల గ్రామ పాఠశాలలో మరుగుదొడ్లు లేక చాలా ఇబ్బంది పడుతున్నాము. బాత్‌రూమ్‌లకు తలుపులు లేవు. మొత్తం పెచ్చులు ఊడిపోయాయి. వాటిని మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలి.

**మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకొస్తాము: ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్**

స్కావెంజర్ లేక మరుగుదొడ్ల నిర్వహణ ఇబ్బంది అవుతోంది. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ వారు పనులు చేస్తున్నారు. వారితో చర్చించి పనులు పూర్తి చేయిస్తాము. మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకొస్తాము.

## యోగాతో మానసిక ప్రశాంతత

- నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీదేవి

**నవతెలంగాణ-సూర్యాపేట**



యోగాతో మానసిక ప్రశాంతత శారీరక దారుఢ్యం పెరుగుతుందని నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీదేవి అన్నారు. జూన్ 21 ప్రపంచ యోగాదినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. నేటి యాంత్రిక జీవనంలో ఒత్తిడిని జయించడానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో యోగ శిక్షకులు గూడూరి నాగేశ్వరరావు, డిప్యూటీ డీఎంహెచ్ఓ చంద్రశేఖర్, పాఠశాల ప్రిన్సిపల్ పుండరీకా చారి,డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ కోఆర్డినేటర్ డాక్టర్ బి రామకృష్ణ, జిల్లా యోగా ఇన్చార్జి శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ వై శ్రీనివాస్, యోగఇంచార్జ్ వెంకటేశ్వర్‌రెడ్డి ,హెూమియో మెడికల్ అధికారి విజయ సారధి, ఫార్మసిస్టులు నాగభూషణం, షేక్‌శ్రీ, షాజహాన్, శ్రీనివాస్, శోభ పాల్గొన్నారు.

**కోదాడరూరల్:** యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్యాంసుందర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి భవ్యలు అన్నారు. శుక్రవారం ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా కోదాడ పట్టణంలోని కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ నాయకులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కోర్టు పోలీసులతో కలిసి యోగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి. సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ఆర్ కే. మూర్తి, ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, న్యాయవాదులు ఉయ్యాల. నరసయ్యమంద. వెంకటేశ్వర్లు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్ :** యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం పట్నంలోని సీనియర్ సివిల్ జడ్జ్ జట్ట శ్యాం కుమార్ జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ న్యాయస్థానం ప్రాంగణంలో ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా యోగా చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తాటి విజయభాస్కర్ రెడ్డి సైదా నాయక్ జబ్బర్ రవికుమార్ మాధవి సరస్వతి రమాదేవి రవి నాయక్ ఎమ్మెస్ రాఘవరావు చక్రాలవెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఎల్ఐసీ చెక్కు అందజేసిన మల్లులక్ష్మి

**నవతెలంగాణ-సూర్యాపేట రూరల్**

సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు రాయని గూడెం గ్రామానికి చెందిన ఓబల్లోజు రామాంజనేయ చారి గత కొంతకాలంగా సూర్యాపేట మున్సిపాలిటీ ఎలక్ట్రిక్ కాంట్రాక్ట్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. గత ఐదు నెలల కిందట కందగట్ల గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా మార్గమధ్యలో తను నడుపుతున్న వెహికల్ రోడ్డు ప్రక్కన ఉన్న లోయలో పడడంతో రామాంజనేయ చారి అక్కడికక్కడే మృతి చెందాడు. వారి కుటుంబానికి ఇన్సూరెన్స్ నుండి మంజూరైన 2,02,957 రూపాయల చెక్కును సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్, సైదమ్మ శాఖ కార్యదర్శి నారాయణ వీరారెడ్డి, నంద్యాల కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన మాజీ మంత్రి

**నవతెలంగాణ-పెన్‌పహాడ్**

మండల కేంద్రంలోని శ్రీసత్య గార్డెన్స్‌లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్ బాబు మనవడు, మనవరాలి నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవానికి హాజరై చిన్నారులను మాజీ మంత్రివర్యులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి తూముల భుజంగ రావు, మండల పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు, ప్రధాన కార్యదర్శి ఆర్తి కేశవులు, మాజీ జెడ్పిటిసి పిన్నని కోటేశ్వరరావు, వై వెంకటేశ్వర్లు, ధరావత్ రవీందర్, మాజీ ఎంపీటీసీ రమేష్, వెంకటరెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## వీధి కుక్క దాడిలో బాలునికి గాయాలు

**నవతెలంగాణ-కోదాడరూరల్**

పట్టణంలోని ఆరో వార్డు గోపిరెడ్డినగర్‌లో బాడిశ జస్వంత్ అనే బాలుడిపై వీధి కుక్క దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటన గురువారం రాత్రి చోటు చేసుకుంది. బాధిత విద్యార్థి తండ్రి రాంబాబు తెలిపిన వివరాల ప్రకారం తన కుమారుడు ఓ ప్రయివేట్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడని స్టడీ అవర్ అనంతరం ఇంటికి వస్తుండగా వీధి కుక్క దాడి చేసి తీవ్రంగా గాయపరిచిందని ఆవేదన వ్యక్తం చేశాడు. వీధి కుక్కలతో గోపిరెడ్డి నగర్ వాసులు భయాందోళనకు గురవుతున్నారని వాపోయారు. మునిసిపల్ అధికారులు కుక్కల బెడద నుండి ప్రజలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

## రేపు తొట్ల మల్సూర్ జీవిత చరిత్ర పుస్తకావిష్కరణ

**నవతెలంగాణ-తుంగతుర్తి**

రేపు (జూన్ 23న) నూతనకల్ మండల కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్‌హాల్‌లో ప్రజల మనిషి, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, కల్లుగీత కార్మిక సంఘం నేత తొట్ల మల్సూర్ జీవిత చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమం ఉంటుందని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని కరివిరాల కొత్తగూడెం గ్రామంలో కల్లుగీత కార్మికులను కలిసి ప్రచారం నిర్వహించారు. మల్సూర్ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి జిల్లా ప్రజలు కల్లుగీత కార్మికులు శ్రేయోభిలాషులు మేధావులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం సీనియర్ నాయకులు పులుసు సత్యం, అబ్బగాని బిక్షం, ఆకుల రమేష్, వర్దెల్లి లింగయ్య వర్దెల్లి బిక్షం, వెంకన్న, రాములు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ విద్యార్థినికి స్కాలర్‌షిప్

- జటాధర ఎడ్యుకేషనల్ టెక్నాలజీ ఆధ్వర్యంలో అందజేత

**నవతెలంగాణ-తిరుమలగిరి**

జటాధరా ఎడ్యుకేషనల్ టెక్నాలజీ వారు రాష్ట్రంలోని ఎస్ఎస్‌సి పాసయిన విద్యార్థులకు నిర్వహించిన సూపర్ 20 స్కాలర్షిప్ పరీక్షలో తెలంగాణ మోడల్ స్కూల్ అనంతారం విద్యార్థిని పులిగిళ్ళ ప్రవల్లిక ఉత్తమ ప్రతిభ చాటి స్కాలర్షిప్ దక్కించుకుంది. ఈ మేరకు జటధరా ఎడ్యుకేషనల్ టెక్నాలజీ సంస్థ బృందం తెలంగాణ మోడల్ స్కూల్ అనంతారంలో ప్రవల్లికకు స్కాలర్షిప్ కిట్‌ను మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ వేముల బాలరాజు ద్వారా అందజేశారు. ఈ స్కాలర్షిప్ ద్వారా ప్రవల్లికకు రెండేండ్లు ఐఐటి, జేఈఈలకు ఆన్లైన్ కోచింగ్ ఉచితంగా ఇవ్వబడుతుందని ఈ స్కాలర్షిప్ దక్కినందుకు ప్రవల్లికను ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేసారు. జటాధరా సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్, అరుణ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నిరుపేద మెరిట్ విద్యార్థులకు సహాయం చేయటమే సంస్థ ఉద్దేశమని తెలిపారు.

# ఎస్ఎస్‌జీల బలోపేతానికి ప్రాధాన్యత ఇవ్వాలి

- శాఖల వారీగా పనులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్**



జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా జిల్లాలో చేపట్టే పనులు, పథకాలు ప్రజల భాగస్వామ్యంతో జరగాలని అలాగే స్వయం సహాయక సంఘాల(ఎస్ఎస్‌జీ) ఆర్థిక బలోపేతానికి ప్రాధాన్యత ఇస్తూ అధికారులు, సిబ్బంది నిరంతరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. శుక్రవారం గ్రామీణాభివృద్ధి శాఖ, వ్యవసాయ శాఖ, జిల్లా పంచాయతీశాఖ ద్వారా చేపట్టిన పనులు, పథకాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డీఆర్‌డిఏఓ కార్యాలయ పరిధిలో పనిచేయుచున్న మండల, గ్రామ స్థాయి సిబ్బంది పనులపై నిబద్ధతతో పనిచేయాలని అన్నారు.

ఈజీఎస్ విభాగానికి సంబంధించి అర్హత గల ప్రతి ఒక్కరికీ జాబ్ కార్డు అందించి 100 శాతం పనిదినాలు కల్పించి జిల్లాను ప్రగతి నివేదికను పెంచాలని సూచించారు. మహిళా శక్తిలో ఉన్న అన్ని అంశాలకు సంబంధించి యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని డీఆర్డిఓను ఆదేశించారు. ఫామ్ విభాగంలో ప్రతి గ్రామ పంచాయితీ పరిధిలో 5 యూనిట్ల చొప్పున గుర్తించాలని, పనుల నివేదికలను ఎప్పటికప్పుడు అందించాలన్నారు. ప్లాంటేషన్ సబంధించి మండల, గ్రామ స్థాయిలో పూర్తి స్థాయి నివేదికను, హైద్రాబాద్ మరియు విజవాడ హైవేలలో రోడ్డు మధ్యలో పెంచుకున్న మొక్కల స్థితిపై చర్చించారు. సెర్ప్ విభాగంలోని నాన్ ఫామ్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రెండు జతలలో ఒక్క జత దుస్తులను కుటించి పంపిణీ చేయడం జరిగినదని అలాగే కుట్టు మిషన్స్ మరియు కటింగ్ మిషన్ తెప్పించడం జరిగినదని తెలిపారు. స్త్రీనిధికి సంబంధించి లోన్ మంజూరీ చేసే క్రమంలో డాక్యుమెటేషన్ ఖచ్చితం చేయాని అలాగే అట్టి డాక్యుమెంటేషన్‌లో యూనిట్ సంబంధించి ఖచ్చితంగా వుండాలని పేర్కొన్నారు.

**జీపీల్లో నిరంతరం తనిఖీలు.. పారిశుధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి**

జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టే పనులు, కార్యక్రమాలు పారదర్శకంగా ప్రజలకు ఉపయోగపడే విదంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో గల 475 జీపీలను ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, ఎంపీఓలు పర్యవేక్షణలో పాటు తనిఖీలు చేపట్టాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల తీసుకుంటున్న జాగ్రత్తల పై అధికారులతో సమీక్షించారు. నిధుల కేటాయింపులు అలాగే తీర్మాణాలు, కమిటీల వివరాలు చేపట్టిన పనుల వివరాలు అందచేయాలని ఆదేశించారు. నూతన జీపీ భవనాలు, మరుగుదొడ్ల ఏర్పాట్లు, జీపీలలో సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. అన్ని పంచాయతీలలోని వాటర్ ట్యాంకులను జులై1, 11, 21 తేదీలలో ట్యాంకులను శుభ్రపరచాలని పేర్కొన్నారు. చేపట్టిన పనులకు సంబంధించి రికార్డ్స్ అందుబాటులో ఉండాలని పనుల చెల్లిపులకు సంబంధించి ఎంబి బుక్స్ తప్పక రాయాలని సూచించారు. ముఖ్యంగా జిపిలో నర్సరీల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

**జిల్లాలో ఎరువులు, విత్తనాలకు కొరతలేదు**

వాన కాలంలో సాగుచేయదగిన వరి, పత్తి, కంది, పెసర మొదలైన పంటలు సరిపడా విత్తనాల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఇప్పటివరకు డీలర్ల వద్ద పత్తి విత్తనాలు 35,090 ప్యాకెట్స్ అలాగే 17,312 క్వింటాల వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని శ్రీధర్ రెడ్డి కలెక్టర్ వివరించారు. రైతులు లైసెన్స్ పొందిన ఆధికృత డీలర్ల వద్ద మాత్రమే ఎరువులు విత్తనాలు పురుగుమందులు కొనాలని, వారికి సంబంధించిన బిల్లులు, ప్యాకెట్ సంచులు, జాగ్రత్తగా ఉంచుకోవాలని తెలిపారు. జిల్లాలో ఎరువుల కొరతలేదని యూరియా 35,357 ఎంటిఎస్, డిఏపి 2,328 ఎంటిఎస్, కాంప్లెక్స్ ఎరువు 15,209 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయని రైతులెవరూ ఆందోళన చెందవద్దని తెలిపారు. జిల్లాలో పత్తి 89,145 ఎకరాలలో వరి 4,21,202 ఎకరాలలో సాగు అంచనా వేయడం జరిగిందని వ్యవసాయ అధికారి తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా నిర్వహిస్తున్న రైతు భరోసా రైతు బీమా రైతు వేదికలు అమలుతీరును పురోగతిని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మధుసూదన్ రాజు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి కే సురేష్ కుమార్ ఆయా శాఖలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాల వదిలేసి పత్తా లేకుండా పోయిన పంతుళ్లు..!

**నవతెలంగాణ-కోదాడరూరల్**



అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో ప్రభుత్వబడులు అద్వానంగా మారాయి. బడి పంతుళ్లు పాఠశాలను వదిలేసి పత్తా లేకుండా పోయిన ఘటన పట్టణ పరిధిలోని తమ్మరబండ పాలెం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం చోటుచేసుకుంది. పట్టణ పరిధిలోని తమ్మరబండపాలెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో నలుగురు విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారు. శుక్రవారం విద్యార్థులను అంగన్వాడీ పాఠశాలలో ఉంచి పైఅధికారులకు కనీసం సమాచారం ఇవ్వకుండా పత్తా లేకుండా పోయారు. ప్రధానోపాధ్యాయులు తన బంధువులు ఎవరో చనిపోయారని వెళ్లారని. మరొక ఉపాధ్యాయులు తనకు ఆరోగ్యం బాగోలేదు ఆస్పత్రికి వెళ్లినట్లు తెలుపుతున్నారు. తమ్మర బండపాలెం గ్రామం లోపలికి ఉంటుంది. అక్కడకు అధికారులు పర్యవేక్షణ ఉండదు. దీంతో ఆ ఉపాధ్యాయులు ఆడింది ఆట పాడింది పాటగా సాగుతోంది. ఆ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను చూస్తే అర్థమవుతుంది ఆ పాఠశాల దుస్థితి ఈ విషయం స్థానిక కౌన్సిలర్ సామినేని నరేష్ వద్దకు వెళ్ళింది. కౌన్సిలర్ స్పందించి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుతో ఎందుకు ఆడుకుంటారు. కనీసం పై అధికారులకైనా చెప్పి వెళ్లాలి కదా ఎందుకు చెప్పలేదు అని ప్రశ్నించారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వ పాఠశాలలను ఎప్పటికప్పుడు తనిఖీలు చేసి విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.



## పాఠశాలల్లో ఫీజుల దందాను అరికట్టాలి

**నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్**

ప్రయివేట్ పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మీసాల వీరబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానికంగా గల పలు ప్రయివేటు పాఠశాలలను సందర్శించి యాజమాన్యాలతో మాట్లాడారు. ప్రయివేట్ పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఇష్టారాజ్యంగా ఫీజుల వసూళ్లతో పాటు పుస్తకాల వ్యాపారం నిర్వహిస్తున్నారన్నారు. పాఠశాలల్లో అరకర మౌలిక వసతుల నడుమ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నప్పటికీ వేలాది రూపాయల ఫీజులు ముక్కు పిండి వసూలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు వెంటనే ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు తుమ్మ సతీష్, గొబ్బి అబ్రహం, ఆది నారాయణ, డివైఎఫ్ఐ టౌన్ కమిటీ సభ్యులు నరేష్, ప్రేమ్, రాజు, చారి తదితరులు పాల్గొన్నారు.

## 'నీట్' లీకేజీపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ చేపట్టాలి

**ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, విద్యార్థి జనసమితి, పీవైఎల్ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దహనం**

**నవతెలంగాణ-సూర్యాపేట**




విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటం ఆడటం సరైనది కాదని, నీట్ పరీక్ష పత్రం లీకేజీ పై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరపాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, విద్యార్థి జనసమితి జిల్లా అధ్యక్షుడు బొమ్మగాని వినయ్‌గౌడ్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక 60 ఫీట్ల రోడ్డులో నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేసిన అనంతరం వారు మాట్లాడారు. 24 లక్షల విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో నెట్టబడిన, వారి తల్లిదండ్రులు ఆందోళనలో ఉన్న బీజేపీ పాలిత రాష్ట్రాలు బీహార్, హర్యానా, గుజరాత్ రాష్ట్రాల్లో పేపర్లు లీకైన మోడీ నోరు మెదపకపోవడం సిగ్గుచేటన్నారు. ముమ్మాటికి పేపర్ లీకేజీల వ్యవహారం వెనకాల బీజేపీ హస్తం ఉందన్నారు. వైద్య వృత్తిపై ఎంతో ఆశతో లక్షల రూపాయలు వెచ్చించి కోచింగ్ తీసుకొని చదువుకున్న విద్యార్థులకు నిరాశ మిగిలిందన్నారు. పేపర్ లీకేజీపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని, బాధిత విద్యార్థులకు సరైన న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు, కేంద్రం నిర్వహించే ప్రతి పరీక్ష అవకతవకలు, లీకేజీలు జరుగుతున్నాయని రాష్ట్రాల వారీగా గతంలో మాదిరిగా పరీక్షలు నిర్వహించాలని వారు కోరారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నల్లగొండ నాగయ్య, దరావత్ రవి, ముస్లిం మైనారిటీ జిల్లా నాయకులు షేక్ జహంగీర్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్ల వినయ్, పిడిఎస్యు డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్, సాయి, దీపక్, అభినయ, తేజ, వరుణ్, లోకేష్, శివ, బన్నీ, ఉపేందర్, సంతోష్, నవీన్, జగదీష్, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## డీఏఓ, హెచ్‌డబ్ల్యూఓ పరీక్షలు సజావుగా నిర్వహించాలి

**అదనపు కలెక్టర్ బీఎస్ లత**



**నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్**

జిల్లాలోని సూర్యాపేట, కోదాడలో డీఏఓ, హాస్టల్ వెల్ఫేర్ అధికారి (హెచ్‌డబ్ల్యూఓ) పరీక్షలు సజావుగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ బిఎస్ లత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో టీఎస్పీఎస్సీ ద్వారా నిర్వహించే ఈ పరీక్షల నిర్వహణపై డిపార్టుమెంటల్ అధికారులు, చీఫ్ సూపరింటిడెంట్లు, రూట్ అధికారులు, బయో మెట్రిక్ ఇన్విజిలేటర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఐడెంటిఫికేషన్ అధికారులలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆదనవు ఎస్‌పి నాగేశ్వర రావుతో కలసి పాల్గొని మాట్లాడారు. జూన్ 24 నుండి 29 తేదీ వరకు పరీక్ష నిర్వహణ ఉంటుందని తెలిపారు. డీఏఓ పరీక్ష జూన్30 నుండి జులై 4వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. హాస్టల్ వెల్ఫేర్ అధికారి పరీక్ష నిర్వహణకు కోదాడలో నాలుగు కేంద్రాలు అలాగే సూర్యాపేటలో ఒక కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. అదేవిదంగా డిఈఓ పరీక్ష నిర్వహణకు కోదాడలో 3 కేంద్రాలు అలాగే సూర్యాపేటలో ఒక కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని ముఖ్యంగా నిరంతర విద్యుత్ , త్రాగునీరు, టాయిలెట్స్ ఉండాలని సూచించారు. అలాగే ముక్యంగా మహిళలు ఆభరణాలు అలాగే మెహంది వలన పరీక్ష హాల్‌లో బయో మెట్రిక్ క్యాప్చర్ చేయడం ఇబ్బందిగా ఉంటుందని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో శిక్షణ తీసుకున్న అంశాలపై దృష్టి సారించాలని టిజిపిఎస్‌సి నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరీక్షల విభాగం పర్యవేక్షకులు పద్మ రావు, ఏ.ఓ సుదర్శన్ రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఆచార్య జయశంకర్ వర్ధంతి

**నవతెలంగాణ-చౌటుప్పల్**

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆచార్యజయశంకర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ కోసం జయశంకర్ సార్ జీవితం మొత్తం త్యాగం చేశారని కొనియాడారు.ఈ



కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తాడూరి పరమేశ్, లేడి రిప్రజెంటేటివ్ అల్లి స్వాతి, కార్యవర్గ సభ్యులు జంపాల శ్రీశైలం, న్యాయవాదులు బాల్యం వెంకటాచలం, రాధాకిషన్‌రావు, భిక్ష మయ్య, జక్కర్తిశేఖర్, ఖయ్యుమ్‌పాషా, బడుగు శ్రీకాంత్, మేడి సత్యనారాయణ, చామట్ల జంగయ్య, దేశగానిశ్రీశైలం పాల్గొన్నారు.

## శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం

**నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్**

భువనగిరి మండలపరిధిలోని శ్రీసాయి ప్రశాంతి విద్యానికేతన్‌లో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ఆ పాఠశాల ప్రిన్సిపాల్ తోటకూరి యాదయ్య విద్యార్థులకు యోగాప్రాముఖ్యతను వివరించారు.ప్రతిరోజూ యోగా సాధన చేయడం వల్ల శారీరకదృఢత్వంతో పాటు మానసిక స్థైర్యం అలవడుతుందన్నారు.శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉన్నవారు జీవితంలో ఏదైనా సాధించగలుగు తార న్నారు.యోగాతో ఆరోగ్యంతో పాటు ఆయుస్సు పెరుగుతుందన్నారు.ఈ సందర్భంగా వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ సాయిప్రశాంతి విద్యానికేతన్ హైస్కూల్ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## తుమ్మలగూడెం చెరువులో మృతదేహం లభ్యం

**నవతెలంగాణ-రామన్నపేట**

రామన్నపేట మండలంలోని తుమ్మలగూడెం గ్రామ చెరువులో మృతదేహం లభ్యమైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు, తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన కొందరు చేపలు పట్టడం కోసం చెరువుకు వెళ్ళగా మృతదేహం ఉన్నట్లు గుర్తించి గ్రామ కార్యదర్శికి ఫోన్‌లో సమాచారం అందించారు. వెంటనే పంచాయతీ కార్యదర్శి చెరువు దగ్గరకు వెళ్లి శవాన్ని గమనించి రామన్నపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు.పోలీసులు మృతదేహాన్ని చెరువు నుండి బయటికి తీసి రామన్నపేట ప్రభుత్వాస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.సుమారు 54 సంవత్సరాల వయస్సు ఉండి నీలంరంగు షర్టు, బ్లాక్‌కలర్ పాయింట్ ధరించిన మృతదేహం మెడలోని గుర్తింపు కార్డులో ఉచ్చిత పాశ్వాన్ తం. రామ్లావన్ పాశ్వాన్ అని ఉందని తెలిపారు.

## భారీర్యాలీలో భువనగిరి ఎంపీ

**నవతెలంగాణ-భువనగిరి**



నీట్ అక్రమాలపై ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు కాంగ్రెస్ గాంధీభవన్ నుండి ట్యాంక్ బండ్ వరకు నిర్వహించిన భారీ ర్యాలీలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం ఆటలాడుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహనా సదస్సు

**నవతెలంగాణ-భువనగిరి**

భువనగిరి మున్సిపాలిటీ శివారులో గల రాయగిరి ప్రాంతంలో ఉన్న యూనిటీ ఫార్మసీ కళాశాలలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహనాసదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన భువనగిరి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ మాదకద్రవ్యాలు వాడితే కుటుంబంపై, తనపై,సమాజంపై పడే ప్రభావం,చట్టపరమైన చర్యల గురించి తెలియజేశారు. ఈకార్యక్రమంలో భువనగిరిరూరల్ పోలీస‌సబ్‌ఇన్‌స్పెక్టర్ సంతోష్‌కుమార్ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో యూనిటీ కళాశాలల డైరెక్టర్ పి.గోవర్ధన్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, యూనిటీ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.సరిత , ఏఓ సునీత,బోధన, బోధనేతరసిబ్బంది పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**నవతెలంగాణ-భువనగిరిఅర్బన్**

జిల్లాలో విచ్చలవిడిగా పర్మిషన్ లేకుండా స్కూలు నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటలాడుతున్న విద్యాసంస్థల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదిరాందేవ్ కోరారు.శుక్రవారం భువనగిరి పట్టణ కేంద్రంలో ఉన్న శ్రీ చైతన్య ఈ టెక్నో పాఠశాల పర్మిషన్ లేకుండా నడిపిస్తుండడంతో మండల విద్యాశాఖ అధికారికి సమాచారం ఇవ్వగా పరిమిషన్ లేదని నిర్ధారణ చేసి పాఠశాలను సీజ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్మిషన్ లేకుండా క్లాసులు నడిపించడం అంటే విద్యార్థులను మోసం చేసినట్టేనన్నారు.జిల్లాలో ప్రయివేట్ విద్యాసంస్థలు నిబంధనలను పాటించకుండా ఇష్టారాజ్యాంగ వ్యవహరిస్తున్నాయని తెలిపారు.అధిక ఫీజులు జిల్లాలో విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్నాయని ఆరోపించారు.జిల్లాలో గుర్తింపు లేని పాఠశాలల యాజమాన్యంపై చర్యలు తీసుకుని వాటి గుర్తింపు రద్దు చేయాలని కోరారు.ఫీజులనియంత్రణ చట్టాన్ని రాష్ట్రంలో అమలుచేయాలని డిమాండ్ చేశారు.జిల్లాలో జరుగుతున్న విద్యా వ్యాపారాన్ని అరికట్టేందుకు విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు గుండెబోయిన సురేష్, బీసీ విద్యార్థి సంఘం మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు కొండే కోటేశ్వరి, బీసీ విద్యార్థిసంఘం జిల్లా అధ్యక్షుడు శంకర్‌యాదవ్ పాల్గొన్నారు.

## రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

**నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం**

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ నాయకులు పర్సగోని నర్సింహ కోరారు.శుక్రవారం అయిన మండలకేంద్రంలో విలేకర్లతో మాట్లాడారు.మునుగోడు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలన్నారు.ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జిగా ఉన్న రాజగోపాల్‌రెడ్డి ఎంపీగా చామల కిరణ్‌కుమార్ రెడ్డిని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తామనే హామీని అమలు చేయాలన్నారు.రాజగోపాల్‌రెడ్డి మునుగోడు నియోజకవర్గం ప్రజలకు అనేక సేవలు అందిస్తున్నారని తెలిపారు.ఐదేండ్లు ఎంపీగా, మరో నాలుగేండ్లు ఎమ్మెల్సీ,ఎమ్మెల్యేగా బాధ్యతలో ఉండి నియోజకవర్గ ప్రజలకు ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులే కాకుండా సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారన్నారు.ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి కాంగ్రెస్ అధిష్టానం ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు.

## మోడీ దిష్టిబొమ్మ దహనం

**నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం**

నీట్ అవకతవకలను నిరసిస్తూ శుక్రవారం మండలకేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు ఏపూరి సతీష్,మందుగల బాలకృష్ణ మాట్లాడారు. జాతీయస్థాయిలో వైద్య విద్య కోర్సులలో ప్రవేశానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వారు నిర్వహించిన నీట్ పరీక్షలలో భారీగా అవకతవకలకు పాల్పడి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిన ఎన్టీఏను రద్దు చేయాలన్నారు.కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏపూరి సతీష్, డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ మాట్లాడుతూ సెంట్రల్ యూనివార్సిటీలా ప్రవేశ పరీక్ష, CUET పొరపాట్లు, ఇటీవల నీట్ పేపర్ లీకేజీలతో యూసీజీ సెట్ రద్దు అయ్యిందన్నారు.కేంద్ర విద్య శాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాలనీ డిమాండ్ చేశారు.నీట్‌పేపర్ లీకేజీ అంశంపై ఎన్టీఏపై సుప్రీంకోర్టు సిట్టింగ్‌జడ్జిచే విచారణ జరిపించాలన్నారు.పరీక్ష రాసి నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు.ఈకార్యక్రంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాసమళ్ళ యాదయ్య, ఎండి నయీం,కురిమిద్దె గోపాల్, కరెంటోతూ రమేష్, గడ్డం శంకరయ్య, ఏపూరి గోపాల్,రాసమళ్ళ వీర స్వామి, మందుగుల లక్ష్మయ్య,గంగయ్య, బద్దుల యాదగిరి, చిలివేరు కృష్ణ,శ్రీను, శంకర్, దేవా, యాదయ్య, రవి,యాదయ్య,నిజాం,జామ్లా, అంజయ్య, రాములు,మల్లయ్య,లోకానదాం, రాములు, తదితరులు పాల్గొన్నారు.

**చౌటుప్పల్:** ఏఐసీసీ,టీపీసీసీ పిలుపుమేరకు శుక్రవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని జాతీయ రహదారిపై కాంగ్రెస్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో వైద్య ప్రవేశానికి నిర్వహించే నీట్‌లో జరిగిన అక్రమాలు, పేపర్ లీకేజీకి నిరసనగా కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల చేస్తున్న మొండి వైఖరిని నిరసిస్తూ మోడికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, మండల, మున్సిపల్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహగౌడ్, సింగిల్‌విండో వైస్‌ఛైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, నాయకులు ఎమ్ఎ.ఖయ్యుమ్, బొడిగె బాలకృష్ణ, దేప రాజు, ఊదరి నర్సింహ, రాచకొండ భార్గవ్, మాదగోని శేఖర్‌గౌడ్, చెరుకు లింగస్వామిగౌడ్, ఊదరి శ్రీనివాస్, ఢిల్లీ శేఖర్‌రెడ్డి, బోయ నవీన్ పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి

**నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్**



బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం నందు భువనగిరి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్ హాజరై మాట్లా డారు.తెలంగాణ భావజాల వ్యాప్తికి తన జీవితాన్ని అంకితం చేసిన స్ఫూర్తి ప్రధాత జయశంకర్ సార్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ అధ్యక్షులు ఏవీ కిరణ్, మండలఅధ్యక్షులు జనగాం పాండు, కొలుపుల అమరేందర్, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, మున్సిపల్ మాజీవైస్‌ఛైర్మెన్ చింతల కిష్టయ్య, సుభాష్, నాగులు పాల్గొన్నారు.

## టీజేయూ జిల్లా కార్యవర్గ సభ్యులుగా రాజు ఎన్నిక

**నవతెలంగాణ-గుండాల**

తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ (టీజేయూ) యాదాద్రి జిల్లా కార్యవర్గ సభ్యులుగా గుండాల మండలానికి చెందిన బొమ్మగాని రాజును నియమించినట్లు ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు షానూర్‌బాబా తెలిపారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ప్రభుత్వానికి,ప్రజలకు వారధిగా ఉంటూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానన్నారు.తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్‌రావు,జిల్లా అధ్యక్షులు షానూర్ బాబాలకు కృతజ్ఞతలు తెలిపారు.

## లక్ష లక్ష్మీ గణపతిహోమం ప్రారంభం

**నవతెలంగాణ-రాజపేట**

లక్ష్మీ గణపతి ఉపాసకులు బ్రహ్మశ్రీ త్రిగుళ్ళ శ్రీనివాసశర్మచే రాజపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శుక్రవారం పాంచాహ్నిక దీక్షతో లక్ష లక్ష్మీ గణపతి హవనం సంప్రదాయబద్ధంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమంలో బెజుగం లింగమూర్తి లావణ్య, పబ్బోజు శ్రీనివాసచారి లలిత, బిర్రు శ్రీనివాసులు స్వరూప, ఎక్కల దేవి సోమరాజు పార్వతి, ఉప్పల రమేష్ స్వప్న దంపతులు పూజల్లో పాల్గొనగా బల్ల దామోదర్, బిర్రు శ్రీనివాసులు భాగ్య, నంగునూరి రాజు, బుడమ సత్యనారాయణ, పద్మ, బెజగం నాగభూషణం, నాల్ల పద్మ, పెద్ది సంతోష్ సంతోషిని పుల్లూరు శ్రీనివాసులు పాల్గొన్నారు.

# వేముల మహేందర్ స్ఫూర్తితో పోరాటాలు కొనసాగిద్దాం

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు

**నవతెలంగాణ-భువనగిరిఅర్బన్**



సంపద సృష్టిస్తున్న వ్యవసాయ కూలీలకు కనీసవేతనాల చట్టం అమలు కోసం, సమగ్ర చట్టం కోసం అమరజీవి వేముల మహేందర్ మూడవ వర్ధంతి స్ఫూర్తితో విస్తృతమైన పోరాటాలను కొనసాగిద్దామని తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆర్. వెంకట్రాములు పిలుపునిచ్చారు.శుక్రవారం స్థానిక సుందరయ్యభవన్, భువనగిరిలో వ్యవసాయ కార్మిక సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు వేముల మహేందర్ మూడవ వర్ధంతి సందర్భంగా 'వ్యవసాయ కార్మికులు-కనీస వేతనాల చట్టం అమలు'పై జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన సదస్సు నిర్వహించారు.వేముల మహేందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెరుగుతున్న ధరలకనుగుణంగా కనీస వేతనాలను ప్రతి సంవత్సరం రివైజ్ చేసి, సవరణ చేసి అమలుచేయాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. కానీ సంవత్సరాల గడుస్తున్నా కనీస వేతనాలను అమలు చేయడం లేదని విమర్శించారు. లేబర్ డిపార్ట్మెంట్ ద్వారా కనీస వేతనాలు చట్టాన్ని సవరణ చేయించి గ్రామాలలో సభలు, సమావేశాలు నిర్వహించి ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఇప్పటికే వ్యవసాయ కార్మికులకు సరైన పనిగంటలు లేక సరైన వేతనం లేక అర్ధాకలితో జీవిస్తున్న పరిస్థితి ఉన్నదని ఆవేదన వెలిబుచ్చారు. ప్రభుత్వం ఇప్పటికైనా సమగ్ర చట్టం రూపొందించి అందులో వ్యవసాయ కూలీలకు 6 గంటల పని, రోజు కూలి 600 రూపాయలు, బీమా సౌకర్యం, విద్యా, వైద్యమం, అభివృద్ధి, సంక్షేమం లాంటివి చేర్చి చట్టం చేయాలని డిమాండ్ చేశారు.కేంద్రంలోని బీజేపీ వ్యవసాయరంగాన్ని చిన్న చూపుచూస్తున్నదని, పోరాడి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టానికి బడ్జెట్‌లో నిధులు తగ్గిస్తూ చట్టాన్ని ఎత్తివేయాలని కుట్రను చేస్తున్నదన్నారు.దీనికి వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు అనేక ఉద్యమాలకు జీవితాంతంనాయకత్వం వహించి పోరాడిన మహా పోరాటయోధులు, వ్యవసాయకార్మికుల ఉద్యమ నాయకులు అమరజీవి వేముల మహేందర్ స్ఫూర్తితో యాదాద్రి భువనగిరి జిల్లాలో ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.మున్సిపల్ మాజీ ఛైర్మెన్ బర్రె జహంగీర్, బీఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు మాట్లాడారు.వేముల మహేందర్ పేద కుటుంబంలో పుట్టి ఎర్రజెండా నాయకత్వంలో అనేక కూలీ, భూమి, సామాజిక ఉద్యమాలు నిర్వహించి పేదలకు అండగా నిలిచారన్నారు.ఆయన స్ఫూర్తితో వ్యవసాయ కూలీలు, పేదలు, అన్ని వర్గాల ప్రజలు ఉద్యమాలలో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్లెల్ల పెంటయ్య, గంగదేవి సైదులు, రాచకొండ రాములమ్మ, జిల్లా సహాయ కార్యదర్శులు సిర్పంగి స్వామి, గుంటోజి శ్రీనివాస్‌చారి, ఉపాధ్యక్షులు పల్లెర్ల ఆంజనేయులు, తెలంగాణవర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొలుపుల వివేకానంద, జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ,కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అన్నంపట్ల కృష్ణ, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వీర్లపెల్లి ముత్యాలు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, జిల్లా కమిటీ సభ్యులు సిలువేరు ఎల్లయ్య చింతకాయల నర్సింహ, ఎర్ర ఊషయ్య, బోయ యాదయ్య, పిట్టల శ్రీను, మానే సాలయ్య, రాపోతు పద్మ , ముత్యాలు, బాలరాజు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**నవతెలంగాణ-రామన్నపేట**

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆ సంఘం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐటీయూ రామన్నపేట డివిజన్ మాజీ కన్వీనర్ వేముల మహేందర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం మల్లేశం మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై ఈనెల 26న నిర్వహించే చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి గ్రామ పంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.జీపీకార్మికులకు పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి పనిభారం తగ్గించాలని చేపట్టే ఆందోళనలో కార్మికులందరూ భాగస్వామ్యం కావాలన్నారు.మేనిఫెస్టోలో గ్రామ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు.సమ్మె కాలం వేతనం పూర్తి స్థాయిలో చెల్లించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ గొరిగె సోములు, గ్రామ పంచాయతీ వర్కర్ల జిల్లా అధ్యక్షులు బందెల భిక్షం, జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం, జీపీ వర్కర్ల మండల అధ్యక్షులు నకిరేకంటి రాము, నాయకులు వంగాల మారయ్య, గంటెపాక శివ, నర్సింహ, కుమార్, మంగమ్మ ఎల్లమ్మ లక్ష్మమ్మ, సాలయ్య ప్రమీళ, యాదమ్మ, గోరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శక్తి కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలి

- కలెక్టర్ హనుమంతు కే.జెండగే

**నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్**



మహిళా శక్తి కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని కలెక్టర్ హనుమంతు కే.జెండగే అధికారులకు సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో సెర్ప్, స్త్రీనిధి సిబ్బందికి మహిళా శక్తి కార్యక్రమం అమలుపై జరిగిన అవగాహనా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.డబిడ్డలను ఆర్థికంగా శక్తిమంతులను చేసి వారిని కోటీశ్వరులను చేయడమే మహిళా శక్తి పథకం ముఖ్య ఉద్దేశమని, ఈ పథకాన్ని జిల్లాలో దిగ్విజయంగా నెరవేర్చాలని సూచించారు. స్వయం సహాయ సంఘాల ద్వారా పలు రకాల సూక్ష్మ పరిశ్రమలు, వ్యాపారాలను ప్రోత్సహించి సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళల ఆర్థిక స్వావలంబనకు సహకరించడం, మహిళల సామాజిక భద్రత కోణంలో సంఘాలను బలోపేతం చేయడం మహిళాశక్తి పథకం ప్రధాన ఉద్దేశాలన్నారు. సూక్ష్మ తరహా పరిశ్రమలను గుర్తించి, అందులో సంఘాలను ప్రోత్సహించడం, ఆయా సంఘాలలో మహిళలు తమ నైపుణ్యాలకు తగ్గ ఉత్పత్తులను ఎంచుకుని, ఆ ఉత్పత్తులకు అవసరమైన నైపుణ్యాన్ని అందించడం, ఉత్పత్తికి అవసరమైన ఆర్థిక సహకారం కోసం బ్యాంక్ లింకేజీల సదుపాయం కల్పించడం, ఉత్పత్తి అయిన సరుకులు మార్కెటింగ్‌కు అవసరమైన ప్రణాళికలు, సహకారం అందివ్వడం మహిళాశక్తి పథకంలో భాగమని తెలిపారు. మహిళా శక్తి పథకంలో జిల్లాలో 2024- 25 సంవత్సరానికి 16 వేల మంది మహిళా సంఘాల సభ్యులకు 87 కోట్ల రూపాయల విలువ గల కార్యాచరణ ప్రణాళికను చేపట్టడం జరుగుతుందని, మైక్రో ఎంటర్‌ప్రైజెస్, పర్మనెంట్ స్టిచింగ్ సెంటర్లు, పాడి గేదెల పెంపకం, మొబైల్ ఫిష్ అవుట్ లెట్, పౌలడెయిరీల ప్రోత్సాహం, మీసేవ కేంద్రాలు, మహిళా శక్తి క్యాంటీన్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, వ్యవసాయ అనుబంధ పరికరాలు, ఈవెంట్ మేనేజ్మెంట్ లు తదితర 16 రకాల జీవనోపాదులు ఇందులో భాగమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎంఏ కృష్ణన్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి, అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాస్, డీపీఎంలు, ఏపీఎంలు, సెర్ప్, స్త్రీనిధి సిబ్బంది పాల్గొన్నారు.

## గంధమల్ల చెరువు కట్ట మరమ్మతు పనులు ప్రారంభం

**నవతెలంగాణ-తుర్కపల్లి**



తుర్కపల్లి మండలంలోని గంధమల్లలో చెరువు కట్ట మరమ్మతుల పనులను శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో కట్ట మరమ్మత్తులు, ప్యాచ్ వర్క్ పనులు ప్రారంభించినట్లు, అందుకోసం రూ.3.5లక్షల నిధులు మంజూరయ్యాయన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన ఆరుగ్యారెంటీలు అతి త్వరలో అమలు అవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈ రాంపతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవికాంత్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు బొత్త రాములు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస, గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్, బోళ్ల నర్సింహులు, ఓబీసెల్ గ్రామ శాఖ అధ్యక్షులు జూపల్లి తిరుపతి, కుంభం సత్తయ్య, సాప మహేష్, బొత్త దయానంద్, ఆవుల కృష్ణ, ఉప్పరి బాలయ్య, సాగర్ల కిష్టయ్య ,సిరిగిరి నరసయ్య జక్కుల బాలయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**నవతెలంగాణ-రామన్నపేట**

ఈనెల 22న స్థానిక మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మండల పరిషత్ సమావేశ మందిరంలో మధ్యాహ్నం 12:30 గంటలకు ఎంపీపీ పూస బాలమణి బాలనర్సింహ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో భూక్యానాయక్ శుక్రవారం ప్రకటనలోపేర్కొన్నారు.ఈ సమావేశానికి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరుకానున్నారని తెలిపారు. మండల స్థాయి అధికారులు తమ ఆధీనంలోని శాఖ సమగ్ర నివేదికలతో సకాలంలో హాజరుకావాలని సూచించారు.

## గోదాం పనులను పరిశీలిస్తున్న సింగిల్ విండో ఛైర్మెన్

**నవతెలంగాణ-మోత్కూరు**



మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో సింగిల్ విండో ఆధ్వర్యంలో సుమారు రూ.60 లక్షలతో నిర్మిస్తున్న గోదాం పనులను శుక్రవారం సింగిల్ విండో ఛైర్మెన్ పేలపూడి వెంకటేశ్వర్లు, పరిశీలించారు.అనంతరం ఇప్పటివరకు గోదాంకు నిర్మాణానికి అయిన ఖర్చులు అడిగి తెలుసుకున్నారు. జరగాల్సిన పనులు వీలైనంత త్వరలో పూర్తి చేయాలని బిల్డింగ్ మేస్త్రీని సంఘం కార్యదర్శిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి వరలక్ష్మి, మేస్త్రీ అంకమ్మరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులను ఉత్తమపౌరులుగా తీర్చిదిద్దాలి

**నవతెలంగాణ-భువనగిరిఅర్బన్**

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని మున్సిపల్ ఛైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,కౌన్సిలర్ పంగ రెక్క స్వామి అన్నారు.శుక్రవారం భువనగిరి పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వం నూతన విద్యా సంవత్సరంలో ప్రతిఏటా విద్యార్థులకు పంపిణీ చేసే పాఠ్య పుస్తకాలను పట్టణంలోని రాంనగర్ ప్రైమరీ పాఠశాలలో పాఠ్యపుస్తకాల పంపిణీ చేశామన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ బడులలో చదివే విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్ ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉత్తమ బోధనను అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాఠశాలల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని వినతి

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

ఆలేరు మండలంలోని ప్రయివేట్ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్, యూనిఫామ్స్ ఫౌండేషన్ ఫీజుల పేరుతో విద్యార్థి తల్లిదండ్రులు నుండి అక్రమంగా అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో పట్టణ అధ్యక్షులు కుండె శివ, మండల అధ్యక్షులు అలకుంట్ల దుర్గప్రసాద్, వినయ్, దిలీప్, చింటూ, సన్నిప్రసాద్ ఉన్నారు.

## వృథాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

- పట్టించుకోని వాటర్‌మెన్,పంచాయతీ సిబ్బంది
- నీటివృథాపై గ్రామస్తుల అగ్రహం

**నవతెలంగాణ-బొమ్మలరామారం**



ఒకపక్క ఎండలు రోజుకింత ముదురుతూ ఉంటే కొన్ని గ్రామాల్లో నీటిఎద్దడినెలకొనగా మరికొన్ని చోట్ల పంచాయతీ సిబ్బంది, వాటర్ మెన్ నిర్లక్ష్యంతో తాగునీరు వృథాగా పోతోంది. నీటివృథాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. వివరాల్లోకి వెళ్తే.. బొమ్మలరామారం మండల ంలోని మైసిరెడ్డిపల్లి గ్రామంలో మిషన్ భగీరథ వాటర్‌ట్యాంక్ నుంచి తాగునీరు వృథాగా పోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. అధికారుల తీరుపై గ్రామస్తులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ట్యాంక్ నిండిన తర్వాత మోటర్ స్విచ్ బంద్ చేస్తే నీరు వృథా కాదని, ఇతర గ్రామాలకూ నీరు అందు తుందన్నారు.గ్రామాలకు తాగునీటి ఇబ్బందులు ఉండవంటున్నారు.ఇలాగే ట్యాంకులు నిండి వాటర్ వృథాగా పోతుందని గ్రామస్తులు తెలిపారు.ఇప్పటికైనా స్పందించి నీటివృథాను అరికట్టాలని కోరారు.

## యోగాతో ఆరోగ్య రక్షణ

**నవతెలంగాణ-భువనగిరి**



చౌటుప్పల్‌లో..

యోగాతో మానసిక ప్రశాంతత, ఆరోగ్యం చేకూరు తుందని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పాపా రావు అన్నారు.శుక్రవారం ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని పలు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు డా.శిల్పిని, డా.యశోద, జిల్లా అయుష్ అధికారి డా. పృథ్వీరాజ్, డెమో మధుసూదన్‌రెడ్డి, డా.స్వాతి, డా.లలిత, డా.రామకోటేశ్వరరావు, డా.శ్రీవాణి, యోగా శిక్షకులు డా.గీత, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

అదేవిధంగా భువనగిరి కోర్టు ఆవరణలో యోగా కార్యక్రమం ఉ.7.30 గం.లకు ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజు స్వయంగా శీర్షాసనం వేసి కార్యక్రమాన్ని ప్రారంభం చేశారు.భువనగిరి ఆర్ట్‌ఆఫ్ లివింగ్ యోగా బోధకులు ఉప్పల రవి, చింత అనిల్ కార్యక్రమంలో పాల్గొన్న న్యాయమూర్తులు, న్యాయవాదులు, ఉద్యోగులతో యోగాసనాలు వేయించారు. శ్రీ రామచంద్ర మిషన్ హార్ట్‌ఫుల్ మెడిటేషన్ ధ్యాన బోధకులు చేపూరి నర్సింహచారి, నామోజు నరేష్ ధ్యానం చేయించారు.బీబీనగర్ ఎస్ఎల్ఎన్. ఎస్ నేచర్ క్యూర్ వైద్యశాల డా.కార్తీక్‌రెడ్డి ప్రకృతి మహా వైద్యశాలను, ప్రకృతిధర్మాలను ఆచరించి ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి వి.మాధవిలత, ప్రధానజూనియర్ సివిల్‌జడ్జి డి.నాగేశ్వర్‌రావు, అదనపు జూనియర్ సివిల్‌జడ్జి జి.కవిత, భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు బి.హరినాథ్, కార్యదర్శి కె.కృష్ణ,జీపీ నాగారం అంజయ్య, న్యాయవాదులు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాది ఎస్.జైపాల్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి.శంకర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

**రామన్నపేట:** రామన్నపేట మండలకేంద్రంతో పాటు మండలవ్యాప్తంగా 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. స్థానిక ఏరియా హాస్పిటల్‌లో జిల్లా యువజన, క్రీడల కార్యాలయం, తెలంగాణ రాష్ట్ర యోగాస్పోర్ట్స్ అసోసియేషన్, ఏరియా హాస్పిటల్ డాక్టర్ల బృందం, ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో ఆస్పత్రి ఆవరణలో యోగా డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి కే.ధనుంజయులు, యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్ర హోమియోపతి డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చినుకాని శివప్రసాద్ పాల్గొన్నారు.

**చౌటుప్పల్:** చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెంలోని దివీస్ లాబోరేటరీస్ లిమిటెడ్‌లో ఆవరణలో యోగా గురువు పాలకుర్ల పాండు దివీస్ యాజమాన్యం, ఉద్యోగులు, సిబ్బందితో యోగా చేయించారు. ఈ కార్యక్రమంలో దివీస్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.రామకృష్ణ, జి.హేమంత్‌కుమార్, పెంట్యాల శ్రీనివాస్‌రావు, జి.బాలకిశోర్, పెంట్యాల సుధాకర్ పాల్గొన్నారు. అనంతరం యోగా గురువు పాండును శాలువాలతో ఘనంగా సన్మానించారు.

**భూదాన్‌పోచంపల్లి :** యోగాతో మానసికప్రశాంతత,ఆరోగ్యం చేకూరుతుందని డీఎంహెచ్ఓ పాపారావు అన్నారు.పోచంపల్లి మండలం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో యోగా దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ అధికార డాక్టర్స్ శిల్పాని ,యశోధ,పృథ్వీరాజ్, స్వాతి, లలిత,శివాని, డాక్టర్ గీత పాల్గొన్నారు.

## పెండింగ్ పనులను వేగవంతం చేయాలి: ఎంపీడీఓ

నవతెలంగాణ-తుంగతుర్తి

అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా చేపట్టాల్సిన మరమ్మతు పనులను వెంటనే పూర్తి చేయాలని మండల అభివృద్ధి అధికారి శేషు కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో అమ్మ ఆదర్శ పాఠశాలల అత్యవసర పనులపై సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ మేరకు వివిధ పాఠశాలల్లో పనులు ఏ స్థాయిలో ఉన్నాయో సమీక్ష చేసి అందరు కూడా పనులను వేగవంతంగా వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బోయిని లింగయ్య, ఏపిఎం నరసయ్య, సిసి గడ్డం గిరి వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-మఠంపల్లి



గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సయ్యద్ రన్మియా అన్నారు. శుక్రవారం కార్మికుల సమావేశంలో మాట్లాడుతూ కార్మికులకు యూనిఫాంలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఇంటి రవి, మండల కమిటీ సభ్యులు భూక్య పాండు, భూక్య సైదా, రామవత్ లక్ష్మి, బానోతు నాగలక్ష్మి, సీతా, మాలోతు కోట మాలోతు, సోమల తదితరులు పాల్గొన్నారు.

# కాళ్లు పట్టుకున్నా కనికరం లేకపాయే..!

- వివాదాస్పదంగా 565 బైపాస్ రోడ్ నిర్మాణం
- అలైన్‌మెంట్ పై అభ్యంతరాలు
- భారీగా నష్టపోతామని బాధితుల ఆవేదన
- పోరుబాట పట్టిన నిర్వాసితులు
- అధికార పార్టీకి తలనొప్పిగా మారిన వైనం



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇప్పటికే రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ పట్టణాన్ని నందనవనంగా మారుస్తానని హామీ ఇచ్చారు. అయితే పట్టణ అభివృద్ధిలో భాగంగా నల్లగొండ పట్టణం చుట్టూ నూతనంగా వేయనున్న 565 జాతీయ రహదారి బైపాస్ రోడ్ నిర్మాణం ప్రస్తుతం వివాదాస్ప దమవుతుంది. పాలకవర్గం, జిల్లా అధికారులు తీసుకున్న నిర్ణయమే ఇందుకు ప్రధాన కారణం. వారు తీసుకున్న నిర్ణయంతో నల్లగొండ బైపాస్ రోడ్డు పట్టణం మధ్య గుండా పోతుండడంతో నల్లగొండ పట్టణ రెండు ముక్కలుగా అయ్యే అవకాశం ఉంది. దీంతో ప్లాట్లను, ఇళ్ల స్థలాలను కోల్పోతున్న ప్రజలు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. పోరు బాట పట్టారు. ఇటీవలే రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కనగల్ మండలంలోని ధర్వేశిపురం రేణుక ఎల్లమ్మ కళ్యాణానికి వెళ్తుండగా భూ నిర్వాసితులు మంత్రి కాళ్లపై పడి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. అయితే మంత్రి మాత్రం కాళ్లు పట్టుకున్న తమ ఆవేదనను పట్టించుకోలేదని నిర్వాసితులు ఆరోపిస్తున్నారు. రోడ్డు నిర్మాణంలో అలాన్మెంట్ మార్పు చేయడం వల్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. ఇప్పుడు ఈ విషయం నల్లగొండ జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమై అధికార పార్టీకి తలనొప్పిగా మారింది.

**ఆప్షన్లు ఏం చెబుతున్నాయంటే..**

రింగ్ రోడ్డు నిర్మాణం కోసం నేషనల్ హైవే (ఎన్ హెచ్) అధికారులు మూడు రకాల ప్రతిపాదనలను సూచించారు.ఆప్షన్ 1అంటే ఉదయ సముద్రం గేట్స్ లెఫ్ట్ సైడ్ నుండి అద్దంకి హైవే వయా కేశరాజు పల్లి నుండి ముషంపల్లి రోడ్డు లో ఉన్న గుట్ట కింది అన్నారం ఊరు బయట నుంచి ఎస్ఎల్‌బిసి సాగర్ రోడ్డు, కేబి తండ వరకు.ఆప్షన్ 2లో చర్లపల్లి, మునుగోడు రోడ్ రాజీవ్ గృహకల్ప, మామిళ్లగూడెం, కొత్తపల్లి మీదుగా కేబి తండ సాగర్ రోడ్డు వరకు.

3వ ఆప్షన్ సిటీ మధ్యగుండా అంటే అద్దంకి హైవే మర్రిగూడ సర్కిల్ (వెల్కమ్ టు నల్లగొండ) సర్కిల్ నుంచి మరిగూడ, గిరికబావిగూడెం, మునుగోడురోడ్, గుండ్లపల్లిరోడ్డు సర్కిల్ మీదుగా దేవరకొండ రోడ్డు లో ఉన్న వినాయక హౌసింగ్ బోర్డు కాలనీ, శివాంజనేయ ఫంక్షన్ హాల్ మీదుగా సాగర్ రోడ్డు దగ్గరలో ఉన్న గ్రీన్ సిటీ, దగ్గరలో ఉన్న పోప్ పాల్ కాలేజీ, మెడికల్ కాలేజీ మీదుగా సాగర్ రోడ్డు ఎస్ఎల్‌బిసి మీదుగా వెళుతుంది.

**మూడో ఆప్షన్ ఆమోదంలో అంతర్యం ఏంటి?**


నేషనల్ హైవే అధికారులు ప్రజలకు తక్కువగా నష్టం కలిగించి పట్టణ అభివృద్ధికి దోహదం చేసే ఆప్షన్ 1, 2 ను కాదని 3వ ఆప్షన్ ఎంచుకోవడంలో అంతర్యం ఏంటో ఎవరికి అర్థం కాని ప్రశ్న. పట్టణ ప్రజల మాత్రం అధికార పార్టీ ప్రజా ప్రతినిధుల అండదండలతోనే ఇదంతా జరుగుతుందని ఆరోపిస్తున్నారు. వాస్తవానికి ఆప్షన్ 1లో 11 కిలోమీటర్లు మాత్రమే రోడ్డు వేయాల్సి వస్తుంది. ఆప్షన్ 2లో 20 కిలోమీటర్ల మేర రోడ్డును వేయాలి. ఆప్షన్ 1, 2 లో వ్యవసాయ భూములు మీదిగానే రోడ్డు వెళుతుంది. ఇక ఆప్షన్ 3 లో 15 కిలోమీటర్ల దూరం రోడ్డు నిర్మాణం చేయాలి. ఇందులో వ్యవసాయ భూములతో పాటు రోజు కాయకష్టం చేసుకునే పేద ప్రజలు ప్లాట్లు, ఇళ్ల స్థలాలను కోల్పోవాల్సి వస్తుంది. ఎఫ్ సి ఐ గోదాములో పనిచేసే రైల్వే కూలీలు, అధికంగా దేవరకొండ రోడ్డు లో ఉన్న వ్యవసాయ చేసుకునే పేద ప్రజలకు సంబంధించి సుమారుగా 2,950 ప్లాట్లు, 200 ఇండ్లను నష్టపోతున్నారు.

**ఆప్షన్ 1 వల్లే పట్టణ అభివృద్ధి...**

బైపాస్ అనేది పట్టణం బయట నుంచి రావడం వల్ల అభివృద్ధి చెందే అవకాశం ఎక్కువగా ఉంది. పట్టణం లోపల కొత్త వెంచర్లు, పాఠశాలలు, కళాశాలలు, అపార్ట్మెంట్లు, షాపింగ్ కాంప్లెక్స్ లు, ఇతర వ్యాపారాలు అభివృద్ధి చెందే అవకాశం ఉంది. దీంతో మున్సిపాలిటీకి టాక్సీలు విరివిగా వస్తాయి. దీంతో నల్గొండ మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతుంది. నల్గొండ చుట్టూ పక్కల గ్రామాల ప్రజలకు, పట్టణ ప్రజలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. అంతేకాకుండా బైపాస్ చుట్టూ హోటల్స్, బార్ అండ్ రెస్టారెంట్స్, గోదాములు, షోరూమ్ లు, మెకానిక్ షెడ్స్, ఏర్పడి భూముల ధరలు పెరిగే అవకాశం ఉంటుంది. రీయల్ ఎస్టేట్ వ్యాపారం కూడా జరిగే అవకాశం ఉంది.

**న్యాయం చేయాలని బాధితుల ఆందోళన..**

ప్రజలకు తక్కువ నష్టాన్ని కలిగించి, పట్టణాభివృద్ధికి ఎక్కువగా దోహదపడే ఆప్షన్ 1ని ఎంచుకొని బైపాస్ రోడ్డు నిర్మించాలని, 3వ ప్రతిపాదనను రద్దు చేయాలని భూ నిర్వాసితులు డిమాండ్ చేస్తున్నారు. మొదట గత సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లగా గత కొద్దిరోజుల క్రితం మంత్రిని నేరుగా కలిసి తమ ఆవేదనను వెల్లడించారు. కాగా శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, సిపిఐ (ఎం) పట్టణ కార్యదర్శి ఎండి. సలీం ఆధ్వర్యంలో బాధితులు మరోసారి విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాత్రం ఎవరికి అన్యాయం జరగనీయమని హామీ ఇచ్చిన బాధితులు ఆందోళన తగ్గడం లేదు.ఎన్నో ఏళ్ల క్రితం వేల రూపాయలను వెచ్చించి కొనుగోలు చేసిన ప్లాట్ల విలువ ప్రస్తుతం లక్షలకు చేరుకుంది.అయితే ప్రభుత్వం ఇచ్చే నష్ట పరిహారం తక్కువగానే ఉంటుంది. బహిరంగ మార్కెట్ ధర ఇవ్వదు.అధికారికంగా నిర్ణయించిన ధరనే నిర్వాసితులకు ఇవ్వనున్నారు. దీంతో తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని బాధితులు ఆందోళన చెందుతున్నారు. 3వ ఆప్షన్ రద్దు చేసే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేస్తున్నారు.బైపాస్ రోడ్డు నిర్మాణానికి తాము వ్యతిరేకం కాదని, ఆప్షన్ 3 గా తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామని పేర్కొంటున్నారు. ప్రజలకు తీవ్రంగా నష్టాన్ని చేకూర్చే ఆప్షన్ 3 ను రద్దుచేసి 1వ ఆప్షన్ ఎంచుకొని రోడ్డు నిర్మాణం చేపట్టాలనికోరుతున్నారు. గతంలో హైదరాబాద్ ను అభివృద్ధి చేయాలనే దూరదృష్టితో ఆలోచించిన ఉమ్మడి రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజలకు ఎలాంటి నష్టం కలగకుండా ఔటర్ రింగ్ రోడ్డును నిర్మించి కోట్లాది ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. అదే విధంగా నల్గొండ బైపాస్ రోడ్డును ను సిటీ బయట నుంచి తీసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని పట్టణ ప్రజలకు కోరుతున్నారు. మరి పట్టణ ప్రజల కోరిక ఏ మేరకు నెరవేరుతుందో వేచి చూడాలి.






**బయట నుండి బైపాస్ రోడ్డు నిర్మాణం చేయాలి...**
**దండంపల్లి సత్తయ్య (సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు)**

ఎక్కడైనా జాతీయ రహదారులకు బైపాస్ రోడ్లు వేసే చోట పట్టణాల గుండా కాకుండా మున్సిపల్ పరిధి బయట నుండి చేపడతారు.పట్టణం వెలుపల నుండి రోడ్డు నిర్మాణం గ్రామీణ ప్రాంతాల నుండి రావడం ద్వారా ఆ ప్రాంతాలకు భూమి విలువ పెరిగి చిన్న పరిశ్రమలు, షోరూం లు, హోటల్స్ మెకానిక్ షెడ్లు ఏర్పాటు అవుతాయి. కొంతమందికి ఉపాధి దొరుకుతుంది. 3వ ఆప్షన్ వెంటనే రద్దు చేసి, 1 లేదా 2 ఆప్షనులను అమలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. బీజేపీ కేంద్ర ప్రభుత్వం బాధితుల పక్షాన ధర్నాలు చేయడం కాకుండా వెంటనే కేంద్ర మంత్రిని కలిసి ఆప్షన్ మూడు రద్దు చేయించే విధంగా తీసుకోవాలని బీజేపీ నాయకులను డిమాండ్ చేస్తున్నాం. కాంగ్రెస్, బీజేపీలు పేద మధ్యతరగతి ప్రజలు కష్టపడి పైసా పైసా కూడా పెట్టి కొనుక్కున్న ప్లాట్లు, ఇండ్లు పోకుండా బాధితుల బాధలు అర్థం చేసుకోని ఆప్షన్ 3ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

**ఇప్పటికే ముగ్గురికి గుండెపోటు వచ్చింది...**
**కుక్కల వెంకటరెడ్డి (దేవరకొండ రోడ్డు నల్గొండ )**



కష్టపడి పైసా పైసా కూడా పెట్టుకుని కొనుక్కున్న ప్లాటు బైపాస్ రోడ్ లో పోతుంది. ప్లాట్లో రాయి పాతడంతో తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నాము. ఇప్పటికే ముగ్గురు గుండెపోటు వచ్చింది. వారికి స్టన్స్ వేశారు. ఆప్షన్ మూడు రద్దుచేసి మా ప్లాట్లు పోకుండా చూడాలని కోరుకుంటున్నాం.

## రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ భృతిని వెంటనే ఇవ్వాలి

- జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి

నవతెలంగాణ-రామన్నపేట



తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగులకు ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన నిరుద్యోగ భృతి హామీని నిలబెట్టుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ ప్రభుత్వాన్ని కోరారు.శుక్రవారం మండలంలోని కక్కిరేణి గ్రామంలో యువజన సర్వే నిర్వహించి మాట్లాడారు.180 రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు నిరుద్యోగంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నోరువిప్పక పోవడం బాధాకరమన్నారు. గ్రామాలలో ఉపాధి, ఉపాధి అవకాశాలు లేక పట్టణ ప్రాంతాలకు వలసెళ్తూ నిరుద్యోగులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా నిరుద్యోగులకు రూ.3వేల నిరుద్యోగభృతి వెంటనే ఇవ్వాలని కోరారు.అదేవిధంగా జిల్లాకేంద్రంలో, మండలకేంద్రాలలో ఉపాధినిచ్చే అవకాశాలు లేక గ్రామాల్లోనే కూలి పనికి వ్యవసాయ పనికి వెళు న్నారన్నారు.ప్రభుత్వాలు మారుతున్నా నిరుద్యోగుల జీవన స్థితిగతులు మాత్రం మారడం లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు నిరుద్యోగ భృతిని ఇచ్చి, గ్రామీణస్థాయిలో ఉపాధికల్పించే ఉపాధికేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు గంటేపాక శివ, వ్యవసాయ కార్మికసంఘం మండల నాయకులు వేముల భిక్షం, యువజనులు నవ్య, ప్రశాంతి, సరస్వతి, నరేష్, నర్మద తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష పేపర్ లీకేజీ కుంభకోణంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

- బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే పేపర్ లీకేజీ
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-మోతే



నీట్ పరీక్ష కుంభకోణంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు. శుక్రవారం మోతే మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నీట్ పరీక్ష పేపర్ లీకేజీ మూలంగా 24 లక్షల కుటుంబాలు తీవ్ర ఆవేదనలో ఉన్నారన్నారు. వారి పిల్లల భవిష్యత్తు ఏమిటని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ పరీక్ష పత్రాలు బీహార్, గుజరాత్, హర్యానా రాష్ట్రాలలో లీక్ అయినాయని ఆరోపణలు వస్తున్నా యన్నారు. ముఖ్యంగా బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో పేపర్ లీకేజీ జరిగిందన్నారు. పేపర్ లీకేజీలో బీజేపీ నాయకుల పాత్ర ఉందని ఆరోపణలు రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు. బీహార్ పోలీసులు పరీక్ష పత్రాల లీకేజీకి సంబంధించి 13 మందిని అరెస్టు చేశారని అన్నారు. పేపర్ లీకేజీలో అవకతవకలు జరగనప్పుడు అరెస్టు ఎందుకు చేశారో సమాధానం చెప్పాలన్నారు. పేపర్ లీకేజీ అవకతవకలపై కేంద్ర విద్యాశాఖ మంత్రి కానీ, దేశ ప్రధాని నరేందర్ మోడీ కానీ నేటికీ నోరు మెదపలేదని విమర్శించారు. ఇటీవల జరిగిన నెట్ పరీక్ష లలో సైతం అవకతవకలు జరిగాయని వాటిని వెంటనే కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. ఏ రాష్ట్రం ఆ రాష్ట్రంలో పరీక్షలు నిర్వహిస్తుందని కానీ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాల హక్కులను కాలు రాసే విధంగా వ్యవహరిస్తూ కేంద్రమే పరీక్షలు నిర్వహించడంసరైంది కాదని ఆరోపించారు. 300సీట్లు సాధిస్తామని గొప్పగా చెప్పిన నరేంద్ర మోడీ ప్రభుత్వం చావు తప్పి కన్ను లొట్టపోయినట్టుగా 240 సీట్లకే పరిమితం అయిందన్నారు. దేవుడు పేరుతో రాజకీయాలు చేసిన అయోధ్య తో పాటు అనేక ప్రాంతాలలో బిజెపి ఓడిపోయిందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హామీలన్నింటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ పై స్పష్టమైన ప్రకటన చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు గుంటగాని ఏసు, కిన్నెరపోతయ్య, కక్కిరేణి సత్యనారాయణ, చర్లపల్లి మల్లయ్య, ఇంఢ్ల వెంకన్న, దోసపాటి శ్రీను పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు

నవతెలంగాణ-కోదాడరూరల్

పాఠశాలలు కళాశాలల బస్సులకు సంబంధించి రవాణాశాఖ, ప్రభుత్వం నియమ నిబంధనలను పాటించనట్లయితే సదరు విద్యాసంస్థల యాజమా న్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎంవిఐ వెంకటయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నల్లబండగూడెం వద్ద గల రవాణా శాఖ సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద పాఠశాలల కళాశాలల బస్సులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి తనిఖీలు నిర్వహించి మాట్లాడారు. విద్యాసంస్థల వాహనాలు ప్రభుత్వ నిబంధనల మేరకు ఫిట్నెస్ లను అన్ని ధ్రువపత్రాలను ప్రతి సంవత్సరం తప్పనిసరిగా తనిఖీ చేయించు కోవడంతో పాటు సరియైన ధ్రువపత్రాలను పొందాలన్నారు. వాహనాలకు సంబంధించిన ధ్రువ పత్రాలతో పాటు విద్యార్థులకు అవసరమైన అన్ని భద్రతా ఏర్పాట్లను బస్సులలో కల్పించవలసిన బాధ్యత యాజమాన్యాలపైనే ఉంటుందన్నారు. ఈ మూడు రోజులలో ఐదు బస్సులను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు ఈ తనిఖీలలో ఏఎంవిఐలు దీప్తి ఆదిత్య సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని మంత్రి కి వినతి

నవతెలంగాణ-మునగాల



మండలంలోని ప్రధాన సమస్యల ను త్వరితగతిన పరిష్కరించే వి ధంగా చర్యలు తీసుకోవాలని మండల కేంద్రానికి చెందిన సామా జిక కార్యకర్త గంధం సైదులు కో రారు.ఈ మేరకు శుక్రవారం మం త్రివర్యులు ఉత్తమ్ కుమార్‌రెడ్డిని హైదరాబాదులో కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండ ల కేంద్రంలో మశీదుకు ఎదురుగా నేషనల్ హైవే వెంట అసంపూర్తిగా వదిలేసిన సర్వీస్ రోడ్డును నిర్మా ణం చేయాలని కోరారు. మండల కేంద్రంలోని ప్రాదమిక ఆరోగ్య కేంద్రం లో24 గంటల వైద్య సహా యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్యశాల లో పో స్టుమార్టం సౌకర్యం కల్పించాలని సూచించారు.మండలంలో అర్థాం తరంగా రద్దు చేసిన 108 వాహ నాన్ని తిరిగి మునగాల లోనే ఏ ర్పాటు చేయించాలని ఆయన కో రారు.స్పందించిన మంత్రి తొందర లోనే సమస్యలకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. వినతి పత్రం అందిం చిన వారిలో కోదాడ ఎమ్మెస్ విద్యాసంస్థల చైర్మన్ పందిరి నాగి రెడ్డి,ముకుందాపురం మాజీ ఉప సర్పంచ్ పనస నాగేశ్వరరావు, తాళ్లపాక సైదులు,టి.శ్రీనివాస్ లు న్నారు.అంతకు ముందు మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## సీసీరోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం వడ్డెరబస్తిలో గత ప్రభుత్వహయాంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, (డిస్టిక్ మినరల్ ఫండ్) నిధుల నుండి మంజూరు చేయించిన సీసీరోడ్డు నిర్మాణాన్ని రూ.4లక్షల నిధులతో ఆలేరు మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ మొరిగాడిమాధవి వెంకటేష్, కౌన్సిలర్ రాయపురం నరసింహులు ,ఆలేరు బీఆర్ఎస్ పట్టణఅధ్యక్షులు పుట్ట మల్లేష్‌గౌడ్, 3వ వార్డు కౌన్సిలర్ బేతిరాములు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎంఏఏజాస్, మాజీ జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఆడపు బాలస్వామి,ఏ ఎంసీ డైరెక్టర్ పాశికంటి శ్రీనివాస్, ఆరో వార్డు రైతుసంఘం కోఆర్డినేటర్ కూల వెంకటేష్,కాంగ్రెస్ నాయకులు శ్రీను రెడ్డి, ఉప్పలయ్య, అంగడి ఆంజనేయులు, సిద్ధంకి భాస్కర్, పోరెళ్ల సతీష్, మల్లెల శ్రీకాంత్, యాదగిరి కాలనీవాసులు పాల్గొన్నారు.

## 'మహేందర్ ఆశయాలను సాధిస్తాం'

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

వేముల మహేందర్ ఆశయాలను సాధిమస్తామని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, నాయకులు గూడూరు అంజిరెడ్డి అన్నారు. వేముల మహేందర్ మూడవ వర్ధంతి శుక్రవారం కోదండరాంరెడ్డి పెద్దన్న భవనంలో నిర్వహించారు.వేముల మహేందర్ చిత్రపటానికి వారు పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహేందర్ తన జీవితాన్ని ప్రజా సమస్యలపై పోరాటానికి అంకితం చేసిన వ్యక్తిఅన్నారు.నిరంతరం ప్రజా సమస్యలే తన సమస్యలుగా భావించి అనేక ఉద్యమాలు చేశారన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, ప్రసాదం విష్ణు, మంచాల మధు, సభ్యులు నేలకంటి జంగయ్య, నోముల కృష్ణారెడ్డి, పత్తి భిక్షపతి, పట్టణ కమిటీ సభ్యులు గూడూరు కృష్ణారెడ్డి, యాదగిరి, కృష్ణ, వెంకట్‌రెడ్డి,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పదేండ్ల పాలనలో ఒక్క ఇల్లు కట్టించినవా?

- అసత్య ఆరోపణలు మానుకో
- స్థానిక ఎంపీపీ పూస బాలమణి బాలనర్సింహ

నవతెలంగాణ-రామన్నపేట



మీ బీఆర్ఎస్ ప్రభుత్వ పదేండ్లపాలనలో ఇళ్లు లేని వారిలో ఏ ఒక్కరికైనా కట్టించినవా అని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను ఎంపీపీ పూస బాలమణి బాలనర్సింహ ప్రశ్నించారు.శు క్రవారం మండలకేంద్రంలో ఆమె విలేకర్లతో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చెప్పే అసత్య ఆరోపణలు నకిరేకల్ నియోజకవర్గ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.అయినప్పటికీ కూడా ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఐదేండ్లు ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గ ప్రజలకు ఏం చేశావో చెప్పాలని ప్రశ్నించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని మూడెకరాల భూమి, నిరుద్యోగ భృతి, డబల్ బెడ్ రూములు, ఉద్యోగాలు ఇవ్వలేదని ఆరోపించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఆరు నెలలకే ఏం చేసినవ్ అని ప్రశ్నించేటోళ్లు పదేళ్లలో మీరేం చేశారో ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు.అధికారం, పోలీసులను అడ్డంపెట్టుకుని మా కార్యకర్తలపై అనేక అక్రమ కేసులు పెట్టి చిత్రహింసలకు గురిచేసినది నీవు కాదా అని ప్రశ్నించారు.బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టు, పిలాయిపల్లి కాల్వను ఎందుకు పూర్తి కాలేదన్నారు. ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వందకు 100 శాతం అమలు చేస్తుందనే ప్రజలు ఓట్లేసి గెలిపించి అధికారంలోకి తెచ్చారన్నారు.నీకు రాజకీయ భిక్ష పెట్టింది కాంగ్రెస్, కోమటిరెడ్డి బ్రదర్స్ అని గుర్తుచేసుకో వాలన్నారు.ఈ సమావేశంలో సీనియర్ నాయకులు మందడి గోపాల్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గార్దస్ సురేష్, పబ్బు రమేష్, నాయకులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యతోనే ఉత్తమ ఫలితాలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

నాణ్యమైన విద్యా బోధన ద్వారానే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అని జిల్లా ఇంటర్ విద్యాధికారి కళాశాల ప్రిన్సిపల్ జానపాటి కృష్ణయ్య అన్నారు. శు క్రవారం జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రయివేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలో విద్యాబోధన జరుగుతుందన్నారు. విద్యార్థుల జీవితంలో ఇంటర్ విద్య అనేది కీలకమైన దశ అన్నారు. ఇంటర్ మీడియట్ బోర్డ్ ఉచితంగా ఇచ్చిన పుస్తకాలను విద్యార్థులకు ఆయన పంపిణీ చేశారు. అదేవిధంగా నూతనంగా కళాశాలలో చేరిన విద్యార్థులను గత ఐపిఈ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు ఈ కళాశాలలో ఆర్ట్స్ సైన్స్ ఒకేషనల్ గ్రూపులు ఉన్నాయన్నారు. అంతే కాకుండా చక్కని ల్యాబ్ సౌకర్యం గ్రంథాలయం ఆట స్థలం ఉందన్నారు ప్రిన్సిపల్ విడిఎస్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలలో సౌకర్యాలను ఉపయోగించుకొని తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

## వీరవెల్లిలో ట్రై సైకిళ్ల పంపిణీ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని వీరవెల్లి గ్రామంలో ట్రై సైకిళ్లను భువనగిరి ఎంపీపీ నరాల నిర్మలవెంకటస్వామి యాదవ్ పంపిణీ చేశారు. వీరవల్లి బస్వాపురం గ్రామాలలో వికలాంగుల కొరకు ఆర్టిఫిషల్ లింబ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఇండియా వారి సౌజన్యంతో భువనగిరి ఎంపీపీ సహకారంతో వికలాంగులకు ఆటోమేటిక్ వెహికల్స్, ట్రైసైకిల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వీరవల్లి మాజీ సర్పంచ్ తంగళ్ళపల్లి కల్పన శ్రీనివాస్ , ఎంపీటీసీ కంచి లలిత మల్లయ్య,కాంగ్రెస్ గ్రామశాఖఅధ్యక్షులు రేగు శ్రీశైలం, ఉపాధ్యక్షులు సర్దార్ శీను, చిన్నం శివ, గ్రామ పంచాయతీ సెక్రెటరీ సంతోష్, ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్ మానస, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటం

- నిందితులను కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నీట్ పేపర్ లీకేజీ లో బీజేపీ నాయకుల హస్తం ఉందని, ఈ కుంభకోణంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు చింతపల్లి బయన్న కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నార్కట్ పల్లి మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నీట్ పరీక్ష పేపర్ లీకేజీ మూలంగా 24 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతుందని అన్నారు తమ పిల్లల మీద ఎంతోమంది తల్లిదండ్రులు మా పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని ఉత్సాహంతో ఉన్నారు ఆ తల్లిదండ్రులకు మాత్రం చివరికి కన్నీళ్లే మిగిలాయ న్నారు. లక్షల రూపాయలు ఖర్చు పెట్టుకుని కోచింగ్ తీసుకొని పరీక్షలు రాస్తే చివరి కుంభకోణాలు జరిగి విద్యార్థుల భవిష్యత్తు అంధకరమైందని ఆందోళన వ్యక్తం చేశారు. నీట్ పరీక్ష పత్రాలు బీహార్, గుజరాత్,హర్యానా, రాష్ట్రాల్లో లీక్ అయ్యాయని ఆరోపణలు వస్తున్నాయన్నారు. ముఖ్యంగా బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాలలోనే పేపర్ లీకేజీ జరిగిందన్నారు ఏ రాష్ట్రం పరీక్షలు ఆ రాష్ట్రము నిర్వహించేదని, మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాల హక్కులను కాలరాసే విధంగా వ్యవహరిస్తూ కేంద్రమే పరీక్షలు నిర్వహించడం సరైనది కాదని అన్నారు. ఈ వ్యవహారంపై ప్రధాని మోడీ పూర్తి బాధ్యత వ్యవహరించి సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇంత జరిగినా ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర విద్యా శాఖ మంత్రి నోరు తెరవకపోవడం కారణమేందో చెప్పాలని అన్నారు తిరిగి ఎగ్జామ్ నిర్వహించి విద్యార్థులను ప్రభుత్వమే ఆదుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కొప్పు శ్రవణ్ దండు రవి పల్లె అశోక్ తదితరులు పాల్గొన్నారు.

13
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శనివారం జూన్ 22, 2024 www.navatelangana.com

## యోగాలో.. ఎమ్మెల్యే వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను శుక్రవారం నకిరేకల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై మాట్లాడారు. యోగ అనేది ఒక వ్యాయామం కాదని, తనువును మనస్సును ఆత్మను ఏకం చేసే సాధనమని, ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే యోగా కచ్చితంగా చేయాలని పేర్కొన్నారు.



జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో : ప్రపంచ యోగ దినోత్సవ వేడుకలను పట్టణంలోని జూనియర్స్ విలేజ్ కోర్టులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి షేక్ ఆరిఫ్ మాట్లాడుతూ యోగ వల్ల కలిగే లాభాలను వివరించారు. కార్యక్రమంలో యోగా ట్రైనర్ శంకర్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్

నవతెలంగాణ-రాజపేట

అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా మల్లగూడెం, ప్రాథమిక పాఠశాల, పారుపల్లి ఉన్నత పాఠశాలలో చేసిన పనులను శుక్రవారం కలెక్టర్ హనుమంతుకె.జెండగే తనిఖీ చేశారు.ఇంకా చేయాల్సిన బాలన్స్ పనులను ,త్వరగా చేయాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.తాగునీటి వసతి టాయిలెట్ల రిపేర్లు ఎలక్ట్రిసిటీ పనులు మైనర్ రిపేర్లను పరిశీలించారు .పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.పాముకుంట గ్రామం నర్సరీలో మొక్కల పెంపకం పరిశీలించి రాబోయే రోజుల్లో మొక్కలు నాటే కార్యక్రమానికి, గృహ అవసరాలకు సంబంధించిన మొక్కలను సిద్ధం చేయాలని ఆదేశించారు.తరగతి గదులలో విద్యార్థులతో మాట్లాడారు పాఠశాలల ఆవరణలను పరిశీలించారు మధ్యాహ్న భోజన పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నాగవేణి , క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు మహేందర్‌రెడ్డి, ఎంపీఓ దినకర్, పంచాయతీ కార్యదర్శులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల...అవస్థలు..?

- మూడేండ్లుగా ఇవ్వని రిజిస్టర్లు, కూరగాయల బిల్లులు
- ఎనిమిదేండ్లుగా రాని టీఏ, డీఏ లు
- రెండేండ్లుగా ఇవ్వని గ్యాస్ బిల్లులు
- రెండు నెల్లుగా రాని వేతనాలు

నవతెలంగాణ-పెద్దవూర

ఓడెక్కె దాకా ఓడ మల్లన్న. ఓడ దిగినంక బోడి మల్లన్న' అన్నట్టుగా ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వ తీరు. శాసనసభ ఎన్నికలకు ముందు ఇష్టారాజ్యంగా హామీలు గుప్పించిన ఆ పార్టీ, ఇప్పుడు అమలులో మాత్రం చోద్యం చూస్తున్నది. తాము అధికారంలోకి వస్తే అంగన్వాడీ లకు వేతనాలు పెంచడంతోపాటు ప్రభుత్వ ఉద్యోగులతో కలిపి ఏ నెలకు ఆ నెల జీతాలు విడుదల చేస్తామంటూ హామీ ఇచ్చినా అవి అమలుకు నోచుకోలేదు. అనుముల ప్రాజెక్ట్ పరిధిలో 10 అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించిన నవతెలంగాణ వారు పడుతున్న ఇబ్బందులపై ప్రత్యేక కథనం..

**అనుముల ప్రాజెక్టు పరిధిలో**

నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం అనుముల ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో పెద్దవూర,తిరుమలగిరి సాగర్, అనుముల, నిడమనూరు మండలాలలో మొత్తం 255 అంగన్వాడీ కేంద్రాల్లో 510 మంది అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ఉన్నారు. 12,279 మంది లబ్ధిదారులకు అంగన్వాడీ టీచర్ల పౌష్టికారం అందిస్తున్నారు. వీరందరికి 2015నుంచి ఇప్పటివరకు ఎనిమిదేండ్లుగా టీఏ, డీఏ బిల్లులు రాలేదు. మూడేండ్లుగా కూరగాయల బిల్లులు, రెండేండ్లు గ్యాస్ బిల్లులు, మూడేండ్లుగా రిజిస్టర్లు ఇవ్వక గత ప్రభుత్వం ఇబ్బందులకు గురించేసింది. అంగన్వాడీ టీచర్లే సొంత డబ్బులతో జిరాక్స్ సెంటర్ల లో ఒక్కో రిజిస్టర్ కు 300నుంచి 400లు చెల్లించి రికార్డులు తయారు చేయించుకొని రాస్తున్నారు. వచ్చే సేలరీతో జీవనం సాగించే అంగన్వాడీ కుటుంబాల పరిస్థితి అగమ్య గోచరంగామారింది.



కొంత మంది ఆదివారం, సెలవుల సెలవురోజుల్లో కూలీ పనులకు వెళ్లి కేంద్రాలకు గ్యాస్ కుండ కొంటున్నారు.కొంతమంది తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. అయినా ప్రభుత్వం, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అదనపు శ్రమదోపిడీ...**

ఓటరు నమోదు, సర్వేలు, బీఎల్ ఓ డ్యూటీలు, ఇంటింటికి సర్వేలు ప్రభుత్వ పథకాలపై ప్రచారం ఇలా అన్ని పనులు చేస్తున్నారు.వేసవిలో కూడా

మండే ఎండలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు వరకు పని చేశామని ప్రభుత్వం శ్రమదోపిడీకి పాల్పడుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పని గంటలు పెంచినా వేతనాలు పెంచడం లేదని,ఇచ్చే వేతనములో గ్యాస్ కు,రికార్డులకు,సెక్టార్, మీటింగులకు,పోషణ అభియాన్,వంటి చాలా కార్యక్రమాలకు అంగన్వాడీ టిచర్లే సొంత ఖర్చులు బరిస్తున్నారు.అయినా ఏళ్ళు గడుస్తున్న టిఏ, డిఏ, గ్యాస్, కూరగాయలు, బిల్లులు, రిజిస్టర్లు వంటివి ఇవ్వకుండా వారిని గత ప్రభుత్వం తీవ్రంగా ఇబ్బందికి గురించేసింది.

ఇప్పటికైనా ప్రభుత్వం,ఐసిడిఎస్ అధికారులు వారికి రావాల్సిన టీఏ, డీఏ,గ్యాస్, బిల్లులు, కూరగాయల బిల్లులు అలాగె మూడేళ్ళుగా రికార్డులకు అయిన ఖర్చులు ఇవ్వాలని ఇకపై ప్రతి నెల వేతనాలు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ఇవ్వాలని కోరుతున్నారు.

**అంగన్వాడీ కేంద్రాలలో ఇంగ్లీష్ బోధన**

అంగన్వాడీ టీచర్లు చాలా మంది పదవతరగతి చదివిన వారే దాదాపు 25-30 ఏండ్ల నుంచి పనిచేస్తున్నారు. వారంతా ఇంగ్లీష్ బోధించ గలుగు తారా..ఇప్పటికే 14 రకాల ఆన్ లైన్ చేయడం తెల్వక నెలకు 2000 లు 3000 లు ఇచ్చి ఆన్ లైన్ చేయించు కుంటున్నారు. వచ్చే వేతనం లో గ్యాస్, రికార్డులు, వివిధ కార్యక్రమాలు, వీటన్నింటికి అంగన్వాడీలే వేతనాలు సకాలం లో వేసిన, వేయకున్నా, ఒకొక్క సారి రెండు, మూడు నెలలు వేతనాలు వేయక పోయిన అప్పో సప్పో తెచ్చి సెంటర్లు నడుపు తున్నారు.ఇదంతా పొమ్మన లేక పోగ పెట్టిన సామెత చందంలా ఉంది.కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరు అని అంగన్వాడీ టీచర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**- కూలీ పనికి వెళ్లి గ్యాస్ కుండా తెచ్చుకుంటున్నాను**

**నారాయణమ్మ.. అంగన్వాడీ టీచర్.. నాయిన వానికుంట తండా..**

హామీలు నెరవేర్చుతామని చెప్పిన కొత్త ప్రభుత్వంనెరవేర్చలేదు.నెలలో నాలుగు ఆదివారాలు సెలవు రోజులు.కూలీ పనులకు వెళ్లి అంగన్వాడీ సెంటర్ లోకి గ్యాస్ బండ తెచ్చుకున్నాను. గ్యాస్ బిల్లులు రాక దాదాపు రెండేళ్లు కావొస్తుంది.

**- అంగన్వాడీ సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారులకు తెలిపాం**

**అనుముల ప్రాజెక్ట్ సీడీపీఓ గంధం పద్మావతి**

-అంగన్వాడీ టీచర్లకు టీఏ, డిఏ లు కూరగాయల బిల్లులు, మూడేళ్లుగా రికార్డులు, గ్యాస్ బిల్లులు రావాలి.ఈ విషయం పై ఉన్నాతాధి కారులకు తెలిపాము. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా మార్చారు. త్వరలో వారి సమస్యలు పరిష్కరం అవుతాయి.ఎలాంటి ఆందోళన చెందవద్దు.

## కమ్యూనిస్టు కార్యకర్తలకు నిలువెత్తు నిదర్శనం వేముల మహేందర్

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

కమ్యూనిస్టు కార్యకర్తలకు నిలువెత్తు నిదర్శనం వేముల మహేందర్ అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్‌అన్నారు.వేముల మహేందర్ మూడో వర్ధంతి సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్యభవన్‌లో వేముల మహేందర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వేముల మహేందర్ నిరంతరం ప్రజల కోసం పోరాటం చేస్తూ ప్రజా ఉద్యమాలు



భువనగిరిలో..



వలిగొండలో..

పాల్గొంటూ, నమ్మిన కార్యకర్తగా సిద్ధాంతం కోసం పాటుపడిన వ్యక్తిగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులుగా,పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా పనిచేశారన్నారు.కుల వివక్షకు వ్యతిరేకంగా అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తిగా, ఆయన జీవితకాలం పేద ప్రజల కోసం కమ్యూనిస్టు పార్టీ కోసం, జిల్లాలో అనేక గ్రామాల్లో కూలి పోరాటాలు చేస్తూ దళితుల తరపున పోరాటం చేసిన వ్యక్తిగా, ఇళ్లు, స్థలాల కోసం పోరాటం చేశారన్నారు.ఆయన ఆశయసాధనక ఓసం ముందుకెళ్తూ ఆయన చూపిన మార్గంలోనే ప్రయాణిస్తూ ప్రజాఉద్యమాలు రూపొందిస్తామన్నారు. జూలై నెలలో గ్రామగ్రామాన ప్రజా సమస్యలను తెలుసుకుని, గ్రామాల్లో స్థానిక సమస్యలపై పోరుయాత్ర చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మాయ కృష్ణ, జిల్లా నాయకులు ర్యాకల శ్రీశైలం, ఈర్లపల్లి ముత్యాలు లావుడియా రాజు, పల్లెర్ల అంజయ్య, ఎల్లయ్య, వల్లపుదాస్ రాంబాబు, చంద్రయ్య, రావిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, జన మల్లయ్య పాల్గొన్నారు.

**వలిగొండ:** వలిగొండ మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వ్యవసాయ కార్మిక సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు వేముల మహేందర్ మూడవ వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.అనంతరం మండల కేంద్రంలోని రేణుకాదేవి, జనని, చిరంజీవి హాస్పిటల్స్ యందు చికిత్స పొందుతున్న వారికి పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడారు.అమరజీవి వేముల మహేందర్ చిన్నతనం నుండే సీపీఐ(ఎం)కు ఆకర్షితుడై విద్యార్థి,యువజన సంఘం మండల డివిజన్ స్థాయిలో వివిధహోదాల్లో పనిచేసి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు, తుర్కపల్లి సురేందర్, చీర్క శ్రీశైలంరెడ్డి, మెరుగు వెంకటేశం, కూరశ్రీనివాస్,కల్కురి రామచందర్, పట్టణ కార్యదర్శి గర్దాసు నర్సింహ, మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య, కందడి సత్తిరెడ్డి నాయకులుదొడ్డి భిక్షపతి,కొండూరు సత్తయ్య, చెరుకు జంగయ్య, వేముల నాగరాజు, గంజి శ్రీనివాస్, మంగ బాలయ్య, ఎండి షాహిద్, రుద్రవల్లి లింగయ్య, దొడ్డి స్వామి, వేముల అనిల్, ప్రశాంత్, వేముల శ్రవణ్, నరేందర్, యెసోప్ పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్యవంతమైన సమాజం

- వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజకుమారి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

శారీరక శ్రమ ప్రాధాన్యత తగ్గిన తరుణంలో ప్రతి ఒక్కరూ యోగాను రోజువారీ జీవితంలో భాగంగా చేసుకుంటే ఆరోగ్య వంతమైన సమాజం



సాధ్యమవుతుందని నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్.ఎస్. రాజకుమారి పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ పరిధి లోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నల్గొండ వైద్య కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా క్షేత్ర ప్రచార అధికారి కోటేశ్వర్ రావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్.ఎన్. రాజకుమారి , జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నిత్యానంద, జిల్లా యువజన అధికారి ప్రవీణ్ సింగ్, వైద్య కళాశాల అధ్యాపక సిబ్బంది, యోగ గురువు శంకరయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆరోగ్య సమాజం తోనే సంపూర్ణ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ఆహారం, పర్యావరణం కలుషితం అవుతున్న తరుణంలో యోగా సాధన చాలా ముఖ్యంగా మారింది అని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నిత్యానంద అన్నారు. యువజన అధికారి ప్రవీణ్ సింగ్ మాట్లాడుతూ ప్రపంచానికి యోగా లాంటి అద్భుత వ్యాయామ విద్య ను అందించిన ఘనత భారతదేశానికే దక్కుతుందని తెలిపారు. యోగా గురువు శంకరయ్య విద్యార్థులతో యోగాసనాలు, సూర్య నమస్కారాలు సాధన చేయించారు. విద్యార్థులకు యోగా ఫర్ సెల్ఫ్ అండ్ సొసైటీ అనే అంశం పై వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**యోగా, ప్రాణాయామం సాధన ద్వారా ఆరోగ్యకర జీవనం**

**భారత ఆహార సంస్థ నల్గొండ డివిజనల్ అధికారి సుశీల్ కుమార్ సింగ్**

యోగా, ప్రాణాయామం సాధన ద్వారా ఆరోగ్యకర జీవనం సాధ్యమవుతుందని భారత ఆహార సంస్థ నల్గొండ డివిజనల్ అధికారి సుశీల్ కుమార్ సింగ్ అన్నారు. అంతర్జతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం సంస్థ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన మాట్లాడుతూ, యోగా కేవలం శారీరక పరమైన స్వస్థత చేకూర్చడమే కాక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని కూడా మెరుగు పరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉద్యోగులు యోగా సాధన చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉద్యోగులు రఘుపతి, కృష్ణవేణి, సుమిత్, అజయ్, స్వాతి, యోగా శిక్షకులు సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్, సీనియర్ అసిస్టెంట్ తీరుపై కలెక్టర్ ఆగ్రహం

నవతెలంగాణ-రాజపేట

రాజపేట తహసీల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం కలెక్టర్ హనుమంతు కె.జెండగే హనుమంత ఆకస్మికంగా సందర్శించారు. ఓ దినపత్రిక ప్రచురితమైన వార్తకు ఆయన స్పందించారు. ధరణి ఫైల్స్‌ను



పరిశీలించారు. కార్యాలయ రికార్డులను తనిఖీ చేసి రిజిస్ట్రేషన్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్ సందర్శన సమయంలో తహసీల్దార్ దామోదర్ గైర్హాజరయ్యారు.తహసీల్దార్ పనితీరు, సీనియర్ అసిస్టెంట్ యాదగిరి పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు. ధరణి ఫైల్స్‌ను వెంటనే క్లియర్ చేయాలని, మండలంలో ఆక్రమణకు గురైతున్న కుంట చెరువుల స్థలాలను వెంటనే తనిఖీ చేసి నివేదికను సమర్పించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీతహసీల్దార్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఆర్ఐ సలీం, సీనియర్ అసిస్టెంట్ యాదగిరి,ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. శుక్రవారం నకిరేకల్ సబ్ డివిజన్ ఐఎన్ టీయుసి 327 యూనియన్ జెండాను ఆవిష్కరించి అనంతరం ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఐఎన్ టియుసి బలమైన యూని యన్‌గా ఉందని, సమస్యల పరిష్కారానికి నేను కూడా తోడుగా ఉంటానని చెప్పారు. అబ్బాస్ ఆధ్వర్యంలో టిఆర్ వికెఎస్ యూనియన్



నుండి ఐఎన్టియుసి 327 యూనియన్ లో సమ్మెట వెంకన్న, బుచ్చి రాములు, కొణిదల శ్రీనివాస్, బాసాని సైదులు, వెంకన్న తో పాటు 40 మంది చేరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్, కంపెనీ అధ్యక్షులు ఎం సురేష్ కుమార్, జిల్లా అధ్యక్షులు జే అమర్ కుమార్ రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రవి కుమార్, ట్రెజరర్ హరిప్రసాద్, డివిజన్ అధ్యక్షులు కోమటిరెడ్డి సమిరెడ్డి, కార్యదర్శి పాండు, వర్కింగ్ ప్రెసిడెంట్ శంకరయ్య, కోశాధికారి శ్రీనివాస్, ట్రాన్స్కో అధ్యక్షుడు శ్రీనివాస్, రామమూర్తి, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సంజీవ, వెంకట్రావు, నరేందర్, వెంకటేష్, శివ, సబ్ డివిజన్ లీడర్ వెంకటరెడ్డి వెంకన్న పాల్గొన్నారు.

## అంకితభావంతో పనిచేస్తేనే ఉపాధ్యాయులకు గుర్తింపు

- జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్

ఉపాధ్యాయ వృత్తి అత్యంత కీలకమైనదని, అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులకు సంఘంలో మంచి గుర్తింపు ఉంటుందని జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని జయశ్రీ గార్డెన్స్‌లో చౌటుప్పల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేసిన టి.సత్యవతి ఉద్యోగ విరమణ అభినందన సభ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్నె శివకుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అందరూ ఉపాధ్యాయులు విద్యార్థుల సృజనాత్మకతను పెంపొందించేందుకు కృషిచేయాలని కోరారు. విశిష్ట అతిథి, కవి, రచయిత, గాయకుడు సుద్దాల అశోక్‌తేజ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి గౌరవ ప్రదమైందని, ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి అని తన పాటలతో విద్యార్థులను ఉత్తేజపరిచారు. మున్సిపల్ చైర్మెన్



వెన్‌రెడ్డి రాజు, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి విశిష్టతను కొనియాడారు. ఈ సందర్భంగా సత్యవతి-వెంకటయ్య దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలం, పీఆర్‌టీయుటీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జలగామ రామ్ మోహన్‌రావు, వెంకటయ్య, మోటె సత్తయ్య, మాజీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నర్సింహారెడ్డి, నిరంజన్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను సాధించాలి

**జిల్లాలో జయశంకర్ వర్ధంతి కార్యక్రమాలు**

నవతెలంగాణ-కోదాదరూరల్

తెలంగాణ ఉద్యమానికి దిశా నిర్దేశం చేసి తెలంగాణ సాధన కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని ఆయన ఆశయాలు సాధించాలని విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పలువురు పేర్కొన్నారు. జయశంకర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఆయన చిత్రపటానికి నాయకులు డాక్టర్ బ్రహం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎడమ కాల్వ చైర్మెన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ కందుల కోటేశ్వరరావు, తెలంగాణ ఉద్యమం సీనియర్ నాయకుడు రాయపూడి వెంకటనారాయణ, కౌన్సిలర్స్ గుండెల సూర్యనారాయణ, ఎస్కె షఫీ, గంధం యాదగిరి, బాగ్దాద్, బషీర్, మోత్కూరు వీరభద్ర చారి, కార్పెంటర్స్ యూనియన్ అధ్యక్షులు రేవూరి సత్యనారాయణ, పంది తిరుపతయ్య, ప్రకాష్, నరసింహ చారి, గురవారెడ్డి, అంజయ్య చారి, సీతారామ చారి, దేవచారి, తిరుపతి చారి సంఘ సేవాకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**తుంగతుర్తి:** తెలంగాణ ప్రదాత ప్రొఫెసర్ జయశంకర్ అని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, గోపగాని శ్రీనివాస్, తడకమళ్ళ రవికుమార్, సంతోష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్ :** పట్టణంలోని బీసీ భవన్‌లో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆ విశ్రాంతంగా పోరాటం చేశాడు అన్నారు ఆయన ఆశయ సాధన కోసం ప్రభుత్వాలు పనిచేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ధూళిపాల శ్రీనివాస్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బొడ్డు గోవిందరావు రాయల వెంకటేశ్వర్లు మహిళా అధ్యక్షురాలు గూడెపు దీప గడ్డం అంజి చేపు నరసింహ చారి వర్మ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ పిల్లల యూనిఫామ్ తయారీకేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్కూల్ పిల్లల యూనిఫామ్ తయారీ కేంద్రాన్ని శుక్రవారం ఎంపీటీసీ బోయ ఇందిర సంజీవ పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా సంఘాల సభ్యులకు కల్పిస్తున్న సౌకర్యాలను ప్రతి ఒక్క మహిళా సంఘం సభ్యురాలు సద్వినియోగించుకుంటూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు.ప్రభుత్వం ఇచ్చే రుణాలను మహిళా సంఘ సభ్యులు వ్యక్తిగత అవసరాలకు కాకుండా చిన్న చిన్న పరిశ్రమలను స్థాపించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చింతల శ్రీకాంత్, హైస్కూల్ హెడ్మాస్టర్,మహిళా సంఘం అధ్యక్షురాలు దూడల కల్పన,బొమ్మల సంతోష్ ,విలేజ్ బుక్ కీపర్స్,మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

All the public in general are hereby informed that one **Smt. Yamadala Prabhavathi, W/o. Ramachandram, R/o. Nalgonda** is proposing to mortgage his/her owned schedule property in faovur of **Shriram Finance Ltd., NAKREKAL Branch** towards collateral security for obtaining loan. If anybody has got any objection or claim / charge over the schedule property may approach the below mentioned office within 5 Days with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

**SCHEDULE OF THE PROPERTY**

Residential house bearing door No. 4-95 (Assessment No. 959) to an extent of 121 Sq. Yards equivalent to 101.16 Sq.Meters having ACC Plinth area 1089 Sft situated at Mutyalammagudem Grampanchayat of Kattanguru Mandal, Nalgonda District and bounded by
**North:** Agri. Land of Yamadala Ramachandram
**South:** Agri. Land of Yamadala Krishnaiah
**East:** Agri. Land of Yamadala Ramachandram
**West:** Pittampally Road

**M.ESHWAR KUMAR**
*B.Com.,(Hon's.)L.L.B.*
Advocate & Notary
H.No. 3-1-72, M.R.O Office Road,
SURYAPET - 507213,
Cell No: 9848198660

**PUBLIC NOTICE**

All the public in general are hereby informed that one **Smt. Vanguri Hemalatha, W/o. Suresh, R/o. Bandapalem Village of Kethepally Mandal** is proposing to mortgage his / her owned schedule property in faovur of **Shriram Finance Ltd., NAKREKAL Branch** towards collateral security for obtaining loan. If anybody has got any objection or claim / charge over the schedule property may approach the below mentioned office within 5 Days with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

**SCHEDULE OF THE PROPERTY**

Vacant place to an extent of 96 Sq. Yards (South Part) equivalent to 80.26 Sq.Meters in Sy. No. 354 of Nakrekal Revenue Village situated at Block No.13, Nakrekal Municipality, Nakrekal Mandal, Nalgonda District and bounded by
**North:** North part vacant place of Bokku Jayamma
**South:** 15 Feet Way
**East:** Vacant place of Banda Venkat Reddy
**West:** H.No. 13-8/9 of Sarangi Ramachandraiah

**M.ESHWAR KUMAR**
*B.Com.,(Hon's.)L.L.B.*
Advocate & Notary
H.No. 3-1-72, M.R.O Office Road,
SURYAPET - 507213,
Cell No: 9848198660

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ అయినా శ్రీ బడే వేణు తండ్రి బడే నర్సింహా, వయస్సు 25 సంవత్సరాలు, నివాసం ఎల్ హెచ్ సి-3/5/3, చైతన్యపురి కాలనీ, నల్గొండ టౌన్, నల్గొండ జిల్లా గారికి నల్గొండ జిల్లా, కనగల్ మండలం, చిన్న మాదారం యందు, సర్వే నెం.380-ఆ12 లో ఎ.5-00 గుంటలు వ్యవసాయ భూమి కలదు. ఇట్టి వ్యవసాయ భూమిని బడే స్వరూప భర్త నర్సింహా గారి వద్ద నుంచి భాగ పంపిణీ ద్వారా పొంది ఉన్నారు.

నా క్లయింట్ అయిన శ్రీ బడే వేణు తండ్రి బడే నర్సింహా గారు నల్గొండ జిల్లా కేంద్ర సహకార సంగం బ్యాంకు, దేవరకొండ రోడ్ శాఖ, నల్గొండ యందు ఋణము పొందుటకు అర్జీ పెట్టిఉన్నారు. ఇట్టి విషయం పై ఎవరికైనను ఎటువంటి అభ్యంతరములు ఉన్న యెడల ఈ క్రింద తెలిపిన చిరునామా లో పది (10) రోజుల లోపల తగిన సాక్ష్యాధారాలతో తెలుపగలరు.

**ఇట్టి భూమి యొక్క హద్దులు:-**
**ఉత్తరం:** లింగంపల్లి జనార్దన్ మరియు లింగంపల్లి లింగయ్య గార్ల వ్యవసాయ భూమి.
**దక్షిణం:** బడే రాజు గారి వ్యవసాయ భూమి
**తూర్పు:** కల్లూరి యాదగిరి రెడ్డి గారి వ్యవసాయ భూమి
**పడమర:** లింగంపల్లి జనార్దన్ అంజయ్య, రామలింగయ్య గార్ల వ్యవసాయ భూమి.

ఇట్లు
**కుంభం చెన్నకేశవరెడ్డి** అడ్వకేట్,
H.No.6-1-201/1,
Near S.P.R. School, Boyawada,
Nalgonda,Cell:9959340573.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు నందు: మిర్యాలగూడ
**O.S.No.311 OF 2021**
Between:
Kuchikolla Pusupajatha @ Pushpa Reddy ....Plaintiff
AND
Thummalapally Hanumantha Reddy ....Defendant
To,
Thummalapally Hanumantha Reddy S/o.Venkat Reddy,Age: about 45 Years,Occ:Business, R/o. H.No.18-943, Santhosh Nagar, Miryalaguda Town & Mandal, Nalgonda Dist.

పై నెంబరు దావా నందు వాది మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచుండగా మీకు ఈ పత్రికా ముఖంగా తెలియజేయునది ఏమనగా! పై నెంబర్ కేసు ది.28.06.2024 నాడు వాయిదా కలదు. ఆ రోజున మీరు స్వయంగా కానీ మీ వకీలు ద్వారా కాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియజేయ గలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించునని తెలియజేయడమైనది.
(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

ఇట్లు
**P.VIJAYA SARADHI**
Advocate,Miryalaguda.
Cell: 9440480367.
Miryalaguda,
Dt.21-06-2024.

**IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT & SESSIONS JUDGE : YADADRI BHONGIR DISTRICT : AT BHONGIR**
**GWOP.No. 11 OF 2024**
Between:
Bommakanti Mutyalamma .....Petitioner
AND
To whomsoever it may concern ...Respondents

**NOTICE**

To
To whomsoever it may concern
That the petitioner has filed the above GWOP.No. 11/2024 on against defendant to declare him as guardian of the minor and to sell the petition schedule property for the education, welfare and maintenance of the minor child and the suit is posted to 08-07-2024 for appearance of interested persons/ institutions. As such, if any person/persons is interested in contesting the above case, he/they are hereby informed to appear before the above the Hon'ble Court on 08-07-2024 at 10.30 a.m., either in person or through your Advocate duly instructed by you, otherwise, the matter will be decided as per Law.
(By order of the Court)
**T. MOHAN** Advocate
5-434/3A, Hanumannagar,
Choutuppal (v) & (m),
Nalgonda District.
Cell No. 9848947872.

**IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE: AT CHOUTUPPAL.**
**O.S.NO. 120 OF 2024**
Between:
Bathula Rajyalaxmi and others. ...Plaintiffs.
And
1. The Tahsildar, Choutuppal Mandal, Yadadri Bhuvanagiri District
2. To whomsoever it may concern. ...Defendants.

To:
Defendant No. 2.
To whomsoever it may concern
Take notice that the plaintiffs filed the above O.S. to declare them as legal heirs in respect of the Death of Late. Bathula Swamy S/o. Kistaiah. The said Bathula Swamy died due to ill health on 15-10-2023 at his residence who is husband of Bathula Rajyalaxmi and father of plaintiff Nos. 2 and 3 and the said case is posted to 25-07-2024.

Therefore, if anybody has got objection, appear before the above court on the said date at 10-30 A.M., and submit in writing any representation if any. Otherwise the matter will be decided as per law.
//BY ORDER OF THE COURT//
**THADURU PARAMESH,**
Advocate,Choutuppal.
Nalgonda,
Dt.21-06-2024.



## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు సన్మానం

నవతెలంగాణ-భువనగిరి

నల్గొండ ఖమ్మం వరంగల్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రులఎమ్మెల్సీ బైఎలక్షన్‌లో ఘనవిజయం సాధించిన తీన్మార్ మల్లన్నను టీపీసీసీ డెలిగేట్ తంగేళ్లపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని తన నివాసం వద్ద శుక్రవారం కలిసి ఘనంగా శాలువాలు, గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ త్రిబుల్ ఆర్ రైతులతో ఫోన్‌లో మాట్లాడారు.త్రిబుల్ ఆర్‌తో నష్టపోయిన రైతులంతా తన నివాసానికి వస్తే సంబంధిత శాఖ మంత్రితో సహా ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తానన్నారు.త్రిబుల్ ఆర్ రైతుల గురించి నిరంతరం కష్టపడ్డ తంగేళ్లపల్లి రవికుమార్‌ను అభినందించారు.గత ప్రభుత్వం త్రిబుల్‌ఆర్ రైతులపై పెట్టిన కేసులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు మొలుగు లక్ష్మయ్య కాంగ్రెస్ మైనార్టీస్ జిల్లా నాయకులు మహ్మద్‌జలీల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుమ్మడిల్లిరమేశ్ పాల్గొన్నారు.




## అంగన్వాడీ టీచర్లకు శిక్షణా కేంద్రం శిబిరం

• జిల్లా మహిళా సంక్షేమ అధికారి కృష్ణవేణి

**నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్**

భువనగిరి అంగన్వాడీ ప్రాజెక్టు పరిధిలో ఉన్న 11 సెక్టారులో నుంచి 35 మంది అంగన్వాడి టీచర్లను బ్యాచ్‌గా డివైడ్ చేసి జూన్ 19వ తేదీ నుంచి 21వ తేదీ వరకు పూర్వ ప్రాథమిక శిక్షణా కేంద్రం శిబిరం నిర్వహించినట్లు యాదాద్రి భువనగిరి జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి తెలిపారు. ఈ శిబిరంలో భాగంగా 35 మంది టీచర్లకు ప్రియదర్శిని అంగన్వాడి టీచర్ కరదీపిక పుస్తకాలు అందించి. అందులోని అంశాలు నూతన జాతీయ విద్యా విధానం 2020లో ప్రీస్కూల్ అనుసంధానం చేయడం జరిగిందని,ఈసీసీఈ, ఈసీఈ గురించి వివరించడం, అభ్యసనమూలాలు, ఆటలు, పాటలు, కథ, మాటలు, మంచి అలవాట్లు, సృజనాత్మకత, మరియు శాస్త్రీయ పరిజ్ఞానం ప్రదర్శించడం జరిగిందనారు. మిగతా 267 టీచర్లకు బ్యాచిలుగా విభజించి శిక్షణ నిర్వహించడం జరుగుతుందనారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి , భువనగిరి ప్రాజెక్టు సీడీపీఓ స్వరాజ్యం, రేఖల, ఏసీ డిపో రమా, సెక్టార్ సూపర్వైజర్లు,అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



## యోగా దినోత్సవం

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

మెరుగైన ఆరోగ్యం కోసం యోగా తప్పనిసరి అని ఆలేరు సివిల్ జూనియర్ కోర్టు డాక్టర్ సూర సుమలత అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో సివిల్ కోర్టు ప్రాంగణంలో ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కోర్టు సూపరింటెండెంట్ అశోక్, అసోసియేషన్ అధ్యక్షులు జూకటి రవీందర్, న్యాయవాదులు రావుల రవీందర్‌రెడ్డి, హరికృష్ణ, రవికుమార్, టి.రాజు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.




## నీట్ పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం విఫలం

• టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

దేశవ్యాప్తంగా ఇటీవల నిర్వహించిన నీటి పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం, కేంద్ర విద్యా శాఖ మంత్రి ఘోరంగా వైఫల్యం చెందారని టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్రెడ్డి శుక్రవారం అన్నారు. నీట్ పరీక్షలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాదులోని ఎల్బీ స్టేడియం ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళన సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం యువకులు, విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడడం మానుకోవాలని హితూ పలికారు. లేకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

# విద్యార్థులను దోపిడీ చేస్తున్న జేఎంజే స్కూల్ యాజమాన్యం

• సమాచారం ఇచ్చినా పట్టించుకోని విద్యాధికారులు

• ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కాసుల నరేష్

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**



నిబంధనలు పాటించకుండా పాఠ్య పుస్తకాలను విక్రయం చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను జెఎంజే పాఠశాల యజమాన్యం నిలువు దోపిడీ చేస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కాసుల నరేష్ అన్నారు.ఆలేరు మండలకేంద్రంలో శుక్రవారం జేఎంజే ప్రయివేట్ పాఠశాల యాజమాన్యం నిబంధనలను పాటించకుండా పాఠశాలల్లోని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు విక్రయించడాన్ని ఎస్ఎఫ్ఐ నాయకులు తీవ్రంగా ఖండించారన్నారు.బయట మార్కెట్‌లో రూ.500 నుండి 600 రూపాయలకు విక్రయించే పాఠ్యపుస్తకాలను సదరు యాజమాన్యం వెయ్యి రూపాయలకు అమ్ముతున్నారని తెలిపారు. బీసీ కాలనీలోని మెయిన్‌రోడ్డుపై అద్దె భవనంలో పాఠ్య పుస్తకాల వ్యాపారం జోరుగా చేస్తున్నప్పటికీ, సంబంధిత విద్యాధికారులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు.ఎస్ఎఫ్ఐ బృందం జేఎంజే స్కూల్ యాజమాన్యం నిర్వహిస్తున్న పాఠ్యపుస్తకాల విక్రయ కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం నిబంధనలు అధిక్రమిస్తున్న స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారికి సమాచార ఇచ్చినప్పటికీ, స్పందించకుండా స్థానిక ఎంఈఓకి సమాచారం ఇవ్వమని సూచించడం విడ్డూరంగా ఉందన్నారు. ఆలేరు మండల విద్యాధికారి జె.కృష్ణకు ఫోన్‌లో విషయం తెలుపగా పాఠ్యపుస్తకాలు అమ్మడం మాకు తెలియదన్నారు.అవి ఏ స్కూల్‌కు సంబంధించిన పాఠ్యపుస్తకాలో మాకు తెలియడం లేదని, మేం ఏం చేయాలని చెప్పడం చూస్తుంటే అధికారుల నిర్లక్ష్యం కండ్లకు కట్టినట్లు కనబడుతుందన్నారు. విద్యాధికారి నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని, పాఠ్యపుస్తకాలు విద్యార్థుల యూనిఫామ్‌లు స్కూల్ యాజమాన్యం విక్రయించవద్దని, విద్యార్థులు తల్లిదండ్రులు తమకు తోచిన వారి దగ్గర కొనుగోలు చేసుకునే హక్కు ఉందని చట్టం చెబుతున్నప్పటికీ, విద్యాధికారుల కనుసున్నలోనే ఈ దోపిడీ జరుగుతుందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు కాముని ప్రణయ్, కందుల నాగరాజు, చింతకింది మల్లికార్జున్, కుడికాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లాలో మంత్రి కోమటిరెడ్డి పర్యటన

**నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్**

రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నేడు నల్లగొండ జిల్లాలో పర్యటించారు. మంత్రి ఉదయం 8: 30 గంటలకు హైదరాబాద్ నుండి బయలుదేరి 10:30 గంటలకు నల్లగొండ చేరుకొని జిల్లా పరిషత్ జనరల్ బాడీ సమావేశంలో పాల్గొంటారు. అనంతరం సాయంత్రం నాలుగు గంటలకు తిరిగి హైదరాబాద్ వెళతారు.




## నీట్ లీకేజీపై సుప్రీం కోర్టు జడ్జితో విచారణ జరిపించాలి

**నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్**

మే 5 న ఎంబీబీఎస్,ఇతర వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన నీట్-యూజీ 2024 ఎంట్రన్స్ లో జరిగిన పేపర్ లీకేజీ ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్రమోదీ స్పందించకపోవడం సిగ్గుచేటని, దీనికి బాధ్యత వహించి నీట్ విద్యార్థుల కు న్యాయం చేయాలని నల్లగొండలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పిడిఎస్ యు సంఘాల ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో ని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద రాస్తారోకో నిర్వహించి దేశ ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్, పిడిఎస్ యు రాష్ట్ర బాద్యులు ఇందూరు సాగర్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బరిగెల వెంకటేశ్, జిల్లా కార్యదర్శి మురళి కృష్ణ లు పాల్గొని మాట్లాడుతూ బిహార్ లో రూ.34 లక్షలకు నీట్ ప్రశ్నపత్రాలు విక్రయించారని,ఈ వ్యవహారంలో అరెస్టులు జరుగుతున్నాయని వార్తలు వస్తున్నప్పటికీ కేంద్రం నరేంద్ర మోడీ ప్రభుత్వం నిమ్మ కు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమని మోడీ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొర్రా సైదానాయక్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వల్లమల ఆంజనేయులు, జగన్‌నాయక్,వీరన్న, తరుణ్, సిపాయి, పీడీఎస్‌యూ జిల్లా నాయకులు రామకృష్ణ, సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి వారి హుండీ లెక్కింపు

**నవతెలంగాణ-వలిగొండరూరల్**

మండలపరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నర్సింహస్వామి దేవస్థానం స్వామివారి హుండీ లెక్కింపు తేదీ 26.6.2024 బుధవారం రోజున ఉదయం 10 గంటలకు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ప్రారంభిస్తామని ఆ దేవస్థానం వెంకటాపురం దేవాలయ కార్యనిర్వాహణాధికారి సల్వాద్రి మోహన్‌బాబు తెలిపారు.ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

## ప్రజావాణి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**నవతెలంగాణ-మిర్యాలగూడ**

మిర్యాలగూడ మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఈ నెల 24న విజయవంతంగా నిర్వహించాలని ఎంపీడీఓ ఎం. శేషగిరిశర్మ, నోడల్ ఆఫీసర్ డాక్టర్ జూలకంటి వెంకట్ రెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ హాలులో జరిగిన మండల స్థాయి అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శుల సమావేశంలో వారు మాట్లాడుతూ దరఖాస్తుదారులు ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు దరఖాస్తులు సమర్పించాలన్నారు. దరఖాస్తుదారుడు వారి సమస్యను పరిష్కరించుటకు కావలసిన సర్టిఫికెట్లు జతపరిచి ఇవ్వాలన్నారు.ఉదాహరణకు ప్రజాపాలనలోని గృహజ్యోతి పథకంలో ఉచిత విద్యుత్తు లబ్ధి పొందుట కొరకు గతంలో ప్రజాపాలనలో సమర్పించిన దరఖాస్తు రసీదు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, చివరి నెలలో వచ్చిన కరెంటు మీటర్ రీడింగ్ బిల్లు మొదలగునవి దరఖాస్తు జతపరిచి సమర్పించాలన్నారు. మహాలక్ష్మి పథకంలో గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పొందుట కొరకు ప్రజా పాలనలో సమర్పించిన దరఖాస్తు రసీదు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, గ్యాస్ పుస్తకము జిరాక్స్, గ్యాస్ కస్టమర్ ఐడి, నిండు సిలిండర్ కొనుగోలు చేసినప్పుడు ఇచ్చే పేమెంటు బిల్లు జిరాక్స్ ప్రతులు సమర్పించాలన్నారు. అంగవైకల్యం/దివ్యాంగుల పెన్షన్ మంజూరు కొరకు సదరం సర్టిఫికెట్, వితంతు పింఛను మంజూరీ కొరకు భర్త మరణించిన ధృవపత్రం, గీత కార్మికుడు పెన్షన్ కొరకు గీత సహకార సంఘం సభ్యత్వం ఐడి నెంబర్, కల్లు గీత స్కీమ్ లో గీత కార్మికుడి నెంబరు, చేనేత కార్మికుడు పెన్షన్ కొరకు చేనేత కార్మిక సంఘం సభ్యత్వం ఐడి నెంబరు, వృద్ధాప్య పెన్షన్ కొరకు 57 సంవత్సరాల వయస్సు నిండిన వారు వయస్సు ధ్రువీకరణ కొరకు ఓటర్ ఐడి కార్డు లేదా జనన ధ్రువీకరణ పత్రము జిరాక్స్ ప్రతులు సమర్పించాలన్నారు. అన్ని పెన్షన్ల కొరకు ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం జిరాక్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో మొదలగునవి జతపరిచి దరఖాస్తు సమర్పించాలన్నారు. ధరణి సమస్యల కొరకు ఆధార్ కార్డు, వ్యవసాయ భూమి పాసుపుస్తకం పాతది కొత్తది, పహాణీలు, అమెండ్మెంట్, ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న పత్రం మొదలగునవి దరఖాస్తుకు జతపర్చాలన్నారు. ప్రజలకు వారి సమస్యలు సత్వర పరిష్కారం కోసం సమస్యకు కావలసిన సర్టిఫికెట్లు జతపర్చాలన్నారు. సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సకాలంలో 10 గంటల వరకు సమావేశ మందిరానికి చేరుకోవాలని తెలిపారు.

